ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా రూ. పై.	పోస్టు ద్వారా రూ. పై.
3 మాసములకు	19-50	21-45
6 మాసములకు	39-00	42-90
1 సంవత్సరం	78-00	85-80

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER. DESODDHARAKA K. NAGESWARA RAO.

ఆంధ్రపత్రిక
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా రూ. పై.	పోస్టు ద్వారా రూ. పై.
1 మాసం	15-40	17-30
3 మాసములు	46-20	51-90
6 మాసములు	92-40	103-80
1 సంవత్సరం	184-80	207-60

ANDHRA PATRIKA - Regd. No. H/HD 221 — Licenced to post Without prepayment — హైదరాబాదు — గురువారం — 24-11-83 — సంపుటం: 70 — సంచిక: 230 — పుటలు: 8 — వెల: 50 పైసలు: — HYDERABAD EDITION

శాంతి, అభివృద్ధి సాధనలకు పాటుపడదాం: ప్రధాని

కామన్వెల్త్ మహాసభను ప్రారంభిస్తూ ఉద్బోధ

న్యూఢిల్లీ, నవంబర్ 23:

కామన్వెల్తు దేశాధినేతల సమావేశం బుధవారం ఇక్కడ ప్రారంభమైంది. అగ్రరాజ్యాల మధ్య సంబంధాలు క్షీణిస్తూ ఉండటం పట్ల అణ్వస్త్రాల్ని పోటీ చిన్న దేశాల భద్రతకు ఏర్పడిన ప్రమాదం పట్ల కామన్వెల్తు నాయకులు తీవ్రమైన ఆందోళనను వెలిబుచ్చారు.

అణ్వస్త్ర నిరాయుధీకరణ చర్యలలో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించడానికి అగ్రరాజ్యాలు తమ శక్త్యానుసారం కృషి చేయాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చేసిన విజ్ఞప్తికి కామన్వెల్తు నాయకులు మద్దతు ఇచ్చారు.

రహస్యంగా జరిగిన చర్చలలో శ్రీమతి గాంధి ఈ విషయమై కామన్వెల్తు అధినేతల సమావేశం అగ్రరాజ్యాలకు విజ్ఞప్తి చేయాలని ప్రతిపాదించారు.

బ్రిటిష్ ప్రధాని శ్రీమతి మార్గరేట్ థాచర్ ప్రపంచంలోని సంఘర్షణలకు తూర్పు-పశ్చిమ దేశాలమధ్య కల ఉద్రిక్తతలు మాత్రమే కారణం కాదంటూ పశ్చిమదేశాల వాదాన్ని తెలియజేసే ఒక పత్రాన్ని ప్రవేశ పెట్టారు.

మధ్యాహ్నం జరిగిన సమావేశంలో నాయకులు అంతర్జాతీయ పరిస్థితిని సమీక్షించారు. ప్రపంచ భద్రతకు, ప్రమాదం ఏర్పడిందని, అణ్వస్త్ర యుద్ధ ప్రమాదాన్ని నివారించడానికి చర్యలు తీసుకోవాలని నాయకులు, అంగీకరించారు.

గ్రెనెడాలో ఇటీవల జరిగిన సంఘటనల దృష్ట్యా కామన్వెల్తులోని చిన్న రాజ్యాల రక్షణకు కామన్వెల్తు "రక్షణ ఛత్రం" ఒకటి ఏర్పాటు కావాలని అధినేతల సమావేశంలో సూచింపబడింది.

సైనికకూటమినిఏర్పాటు చేసుకోవాలని దీని ఉద్దేశంకాదని సమావేశం ప్రతినిధి ఒకరు విలేఖరులకు తెల్పారు.

రహస్య సమావేశానికి శ్రీమతి గాంధి అధ్యక్షత వహించారు.

ప్రపంచ రాజకీయ పరిస్థితిపై చర్చ జరుగుతున్నప్పుడు శ్రీమతి గాంధి బోఫర్స్ కలిగించుకుని అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందంపట్ల భారత్‌కు తీవ్రమైన అభ్యంతరాలు ఉన్నట్లు పునరుద్ఘాటించారు. ఈ ఒప్పందం విపక్షితతో కూడుకున్నదని ధనిక నిర్ధనిక దేశాలను సమానంగా చూడటం లేదని ఆమె అన్నారు.

రాజకీయ పరిస్థితిపై చర్చ రేపుఉదయం కొనసాగుతుంది. రేపు మధ్యాహ్నం ఆర్థిక సమస్యలపై చర్చ జరుపుతారు.

వారం రోజులు పాటు ఈ సమావేశాలు జరుగుతాయి. సమావేశ మందిరం విజ్ఞానభవన్ ఎంతో రమ్యంగా అలంకరించబడింది. కామన్వెల్తులోని వర్ధమాన, సంపన్న రాజ్యాలు సమావేశంలో పాల్గొంటున్నాయి. శ్రీమతి గాంధి ఖాదీ పట్టు చీర ధరించి వచ్చారు. గత మార్చిలో పదవ విజయంత రాజ్యాల మహాసభ కూడా ఇదే చోట జరిగింది.

శాంతికి దెబ్బగా పరిణమిస్తున్న అణ్వస్త్ర పోటీ నిరిపివేయాలని రెండు అగ్రరాజ్యాలకు విజ్ఞప్తి చేయవలసిందిగా శ్రీమతి గాంధి కామన్వెల్తు అధినేతలను కోరారు. బలప్రయోగాన్ని నిరసించాలని, అన్యాయం ఎక్కడ జరిగినా లేదా స్వాతంత్ర్యానికి ముప్పు ఏర్పడినా ధైర్యంగా గొంతెత్తి మనసులోని మాట చెప్పాలని విజ్ఞప్తి చేశారు.

ప్రపంచలో రాజకీయ సంక్షోభం గ్రెనెడా, సైప్రస్ పరిణామాల మూలంగా తీవ్రతరమవడం పట్ల శ్రీమతి గాంధి వ్యక్తం చేసిన ఆందోళన పలువిధ అధినేతలు కూడా వంచుకున్నారు.

సామరస్య, సహకార ధోరణిలో వ్యవహరిస్తూ పరస్పర సంప్రతింపులు ద్వారా శాంతికి, అభివృద్ధికి పునరంకితం కావాలని ప్రపంచ నాయకులకు శ్రీమతి ఇందిరాగాంధీ విజ్ఞప్తి చేశారు కామన్వెల్తు రాజ్యాధినేతల సమావేశం ప్రారంభిస్తూ శక్తివంతమయిన రాజ్యాలు ఈ దారి నుంచి తప్పుకున్నాయని నేటి సంక్షోభం ఊహించిన దాని కంటె తీవ్రమవుతున్నదని చెప్పారు.

"శాంతికి ప్రమాదం ఏర్పడుతున్నది. అయుధ పోటీ హద్దులు దాటుతున్నది. ద్రవ్యాధారాలు వృథా అవుతున్నాయి. అత్యాధునికమయిన ఆయుధాలకై అన్వేషణ సాగుతున్నది" అన్నారు.

"ఆయుధపోటీ పేద దేశాల అభివృద్ధి కృషిని దెబ్బతీస్తున్నది. ధనిక - పేద దేశాల మధ్య వ్యత్యాసాలు మరింత పెరుగుతున్నాయి. ఈ రోటు పూడ్చడానికి కామన్వెల్తు సహాయపడగలదా? 1972 స్టాక్‌హోం మహాసభ నూచించినట్లుమానవ నిర్మితమయిన సామాజిక సంస్థలను ప్రకృతిని సమపాళంలో సమన్వయపరచగలదా?

అమెరికా-పశ్చిమ మధ్య సంప్రతింపులలో ప్రతిష్టంభన ఏర్పడిన ఈ విషమ సమయంలో ఆ ప్రతిష్టంభనతొలగించడానికి మరింత దీక్షతో కృషి చేయవలసిందిగా రెండు రాజ్యాలను కామన్వెల్తు కోరవలసి వున్నది.

సుమారు 20 ఏండ్లక్రితం ప్రపంచ రాజ్యాలు ఆయుధాల అదుపుకు నిశ్చయించింది పూర్తి నిరాయుధీకరణ జరగాలని సూచించింది. దానిపై పట్టిష్టమయిన పర్యవేక్షణ వుండాలని భావించింది. కాని ఇప్పుడు ఆ లక్ష్యం కేవలం క్రమంగా మారింది నేడు మనకు అణ్వస్త్రప్రమాదం ఎదురవుతున్నది. కేవలం అధికారవాంఛనే దీనికి కారణమా? మనకు విజ్ఞత, మానవ విలువలపట్ల మన్నన లేనందాయా?"

అన్నిరాజ్యాలు శాంతియుత సహజీవన సూత్రాలను అచ్చితంగా అంగీకరించాలి. ఇతర దేశాల వ్యవహారాలలో జోక్యం చేసుకోరాదు. బలప్రయోగానికి ఏనో సాకులు చెప్పినా మనం అమోదించలేము. తమకు అనుకూలంగా వుండే ప్రభుత్వాలను ఏర్పాటు చేయించడం, స్థిరంగా వున్నవాటిని పడగొట్టించడంవంటి పనులను హర్షించలేము.

గ్రెనడా పరిణామాలు చాలా అసంతృప్తి కలిగిస్తున్నాయి సమితి అధ్యక్షత్వంలో వెంటనే సమచితచర్యలు గైకొని అంతర్జాతీయ జోక్యం ముగిసేలా చూడాలి.

సైప్రస్ ఘటన జరుగకూడదు, కామన్వెల్తు, ఐక్యరాజ్యసమితి కల్లోలానికి గురయిన సైప్రస్ ప్రాదేశికసమగ్రతను, ఐక్యతను పరిరక్షించాలి.

సెంట్రల్ అమెరికాలో శాంతియుత మార్గాలు ఐదులు దౌర్జన్య ధోరణిదే పైచేయి అవుతున్నది. పరాయి జోక్యం సర్దుతు అవటి మార్గాలను నిరోధించలేవు. అందరి ప్రయోజనాలు పాపాదాలంటే రాజకీయసాయిలో సంప్రతింపులు సాగాలి రాజీ, సామరస్య ధోరణులు ప్రదర్శించాలి.

నమీబియాకు ఈ సమావేశం అధిక ప్రాముఖ్యం ఇస్తుందని ఆశిస్తున్నాము. జింబాబ్వే విషయంలో లుసాకా ఒప్పంద నిర్ణయాలదరి నంబియా విషయమై ఈ సమావేశం తగిన సూచనలు చేసి స్వాతంత్ర్య సిద్ధికి దోహదం చేయగలగాలి. నమీబియా స్వాతంత్ర్యానికి అంగోలాలో వరాయి సైన్యంతిష్ఠకు సాధ్యం చెప్పవాన్ని ఈ మహాసభ తిరస్కరించాలని కోరుతున్నాను.

పాలస్తీనా విషయంలో కూడా కామన్వెల్తు న్యాయాన్ని గమనించి ఆయా రాజ్యాల స్వాతంత్ర్యానికి భంగం కలుగ

(2వ పేజీ చూడుడు)

ఇవీ మనం చేయవలసినవి

న్యూఢిల్లీ, నవంబర్ 23:

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి కామన్వెల్తు రాజ్యాల అధినేతల సమావేశం పాటించదగు ఏడు అంశాలను నిర్దేశించారు.

విజ్ఞాన్ భవన్‌లో సమావేశం ప్రారంభిస్తూ, సైప్రస్ అధ్యక్షునికి మద్దతు నివ్వడం ముఖ్యమన్నారు. ప్రపంచం ఎలా మారుతున్నదో అలాగే కామన్వెల్తు కూడా మార్పులకు అనుగుణంగా వ్యవహరించాలని కోరారు. రెండు అగ్ర రాజ్యాలు నిరాయుధీకరణలో ఏర్పడిన ప్రతిష్టంభన తొలగించుకోవలసిందిగా కోరాలని సూచించారు.

జింబాబ్వే విషయమై లుసాకా సమావేశం వలనే నమీబియా స్వాతంత్ర్య సిద్ధికి ఈ సభ దోహదం చేయాలన్నారు. అన్యాయం ఎక్కడ జరిగినా ధైర్యంగా మాట్లాడాలని చెప్పుతూ పాలస్తీనియన్లకు స్వయం నిర్ణయాధికారం నిరాకరించడం వల్ల మధ్యప్రాచ్య సంక్షోభాలకు మూలమన్నారు. ధనిక పేద దేశాల మధ్య చర్చలు జరుగుతూ వుండాలని కోరారు. హిందూ మహాసముద్రం శాంతి మండలంగా వర్ధిల్లడానికి వీలుగా సమితి తీర్మానాలు అమలు కావాలని చెప్పారు.

కామన్వెల్తుకు సవాలుగా తయారైన ప్రపంచ రాజకీయ ధోరణులు

న్యూఢిల్లీ, నవంబర్ 23:

వివిధ రాజకీయ ధోరణులవల్ల కామన్ వెల్తుకు ఏర్పడిన సవాలును ప్రస్తుత సమావేశానికి హాజరవుతున్న నాయకులు సూటిగా జవాబు ఇవ్వవలసి వుంటుందని కామన్‌వెల్త్ కార్యదర్శి శ్రీ ఫ్రేడ్ రాంఫాల్ అన్నారు.

ప్రధాని శ్రీమతి గాంధి ప్రసంగం అనంతరం ప్రారంభ సమావేశంలో మాట్లాడుతూ, మెల్‌బోర్న్ సమావేశం అనంతరం గత రెండేళ్ళలో ప్రపంచ రాజకీయ పరిస్థితి వేగంగా క్షీణించిందని ఉద్రిక్తతలు పెరిగాయని, అంతర్జాతీయ భద్రతస్థితి దిగజారిందని చెప్పారు. అయుధ పోటీ పెరగడంతో శాంతియుతంగా సమస్యలు పరిష్కరించుకోవాలనే ధోరణి వెనుకంజ వేసిందని శ్రీ రాంఫాల్ అన్నారు.

నైజీరియా అధ్యక్షుడు శ్రీ షేహు షాగారి ప్రసంగిస్తూ, నమీబియా విముక్తికి, దక్షిణాఫ్రికాలో వర్ణ వివక్షత అంతం చేయడానికి ఈ కామన్‌వెల్తు సమావేశం సకల చర్యలు గైకొనాలని కోరారు. మెల్‌బోర్న్ సమావేశంలో అయిదు పాశ్చాత్యదేశాలు కలసి ఏర్పడిన బృందం 1982 కే నమీబియా స్వాతంత్ర్యం సాధింపవచ్చునని ఆశ చూపారని అది విఫలమైందని ఆయన అన్నారు. దక్షిణాఫ్రికాపై ఆంక్షలు గట్టిగా అమలు చేయడంలో ఏ కాబినెట్ ప్రాయం తుదరాలని ఆయన కోరారు. దక్షిణాఫ్రికాలో వర్ణ వివక్షతను ఎదిరించిన మహాత్మా గాంధీ స్మృతిని గౌరవించడానికి అక్కడ వర్ణ వివక్షతను అంతం చేయడంకంటే ఉత్తమ మార్గంలేదని శ్రీ షాగారి అన్నారు.

సైప్రస్ అధ్యక్షుడు శ్రీ స్పిరోస్ కిప్రియానో మహాసభకు ఒక సందేశం పంపుతూ, తమ దేశాలలో అల్పసంఖ్యాక వర్గంలో వున్న టర్కీ జాతీయులు ప్రత్యేక రాజ్యం ప్రకటించుకోవడం కామన్‌వెల్తుకు సవాలు అన్నారు. న్యూఢిల్లీ సమావేశం ఈ చర్యను ఖండించడానికాక ఏ దేశము ఈ కొత్త రాజ్యాన్ని గుర్తించకుండా చర్యలు గైకొనాలని ఆయన కోరారు.

సైప్రస్ అధ్యక్షుడు బుధవారంనాడు న్యూఢిల్లీ వస్తున్నారు.

లండన్ వంటవాళ్ళు తయారుచేసిన వంటకాలతో బ్రిటిష్ రాణి విందు

న్యూఢిల్లీ, నవంబరు 23:

కామన్వెల్తు దేశాధినేతలకు బ్రిటిష్ రాణి ఎలిజబెత్ బుధవారం రాత్రి విందు చేశారు.

రాజదంపతులు, దేశాధ్యక్షులు, ప్రధానుల దుస్తులకు తగినట్టుగా వంటకాలు తయారు చేయడానికి ప్రత్యేకంగా లండన్ నుండి వంటవాళ్ళను తెప్పించారు.

హైదరాబాద్ హౌస్‌లో విందు జరుపబడింది.

సాల్మన్ ఫిష్ పొట్టేలు మాంసంతో వండిన వంటలు, ఐస్‌క్రీమ్ మున్నగునవి, ఈ విందులో పట్టించబడ్డాయి. విందులో ఉపయోగించబడిన పోర్కులు వగైరా సామాలు ప్రత్యేకంగా ఇంగ్లాండు నుండి తెప్పించారు. వడ్డన మాత్రం గూర్ఖా పర్యటన అభివృద్ధి సంస్థవారు చేశారు.

బుధవారం సాయంత్రం కామన్వెల్తు దేశాధినేతలు గౌరవార్థం రాష్ట్రపతి భవనంలోని అశోకహాల్లో అల్పాహార విందు చేశారు.

ఉపరాష్ట్రపతి శ్రీ ఎం. హిదయతుల్లా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, ఆమె మంత్రివర్గ సహచరులు కొందరు. లోక్‌సభ సభాపతి శ్రీ బలరాంజాఖర్ హాజరయ్యారు.

మారిషస్ ప్రధాని అనిరుద్ధ జగన్నాథ్, బంగ్లాదేశ్ సైనికపాలకుడు ఎర్షాద్‌లతో సహా పలువురు దేశాధినేతలు సతీసమేతంగా వచ్చారు. కామన్వెల్తు నాయకులు విచ్ఛాపాటీ మాట్లాడుకోవడానికి ఈఅల్పాహార విందు ఏర్పాటు చేయబడింది.

కామన్వెల్తు దేశాధినేతల సమావేశంలోను అల్పాహార విందులోను తాజా దానిమ్మపళ్ళనుండి రసానికి బ్రాండీ గిరాకీ ఏర్పడింది.

అల్పాహార విందులో దానిమ్మ రసం తర్వాత అందరికీ ఎక్కువగా నచ్చిన వంటకం అసలు నిసరైన ధారలీయ పద్ధతిలో తయారుచేయబడిన దాదంబర్డీ.

కామన్వెల్తు ప్రధాన కార్యదర్శి శ్రీ ఫ్రేడ్ రాంఫల్ బుధవారం మధ్యాహ్నం ఇచ్చిన అల్పాహారవిందుకు హాజరైన దేశాధ్యక్షులు, ప్రధానులలో పలువురు దానిమ్మ రసం, బత్తాయి రసం కావాలని అడిగారు.

ప్రధాని శ్రీమతి గాంధి మాత్రం ఒక కప్పు కాఫీ త్రాగారు.

టోకియో, నవంబర్ 23:

సెంట్రల్ జపాన్‌లోని ఒక రెస్టారెంటులో సంభవించిన శక్తివంతమైన బ్రేలుకు లోనై మంగళవారంనాడు 14 మంది మరణించారు. 41 మంది గాయపడ్డారు.

గుంటూరు జిల్లాకు భాగ్యలక్ష్మి బంపర్

(ఆంధ్రపత్రిక విశేషము)

విజయవాడ నవంబర్ 23:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లాటరీ చిన్న మొత్తాల శాఖ నిర్వహించిన "భాగ్యలక్ష్మి" డి. 30 లక్షల దీపావళి బంపర్ బహుమతి టికెట్ 847861 టిక్కట్టుకి లభించింది ఈ టికెట్ గుంటూరు జిల్లాలో అమ్మడయినట్లు నిర్వహకులు తెల్లడించారు.

లాటరీల విభాగం దీపావళి "బంపర్ డ్రా"ను ఇర్కుడ కళాక్షేత్రంలో బుధవారం నాడు నిర్వహించింది.

బంపర్ బహుమతి టికెట్‌ను ప్రముఖ సినీనటి శ్రీమతి జయసుధ తీశారు.

రు. 5 లక్షల ప్రత్యేక బహుమతి బి. ఎచ్ 093037 టికెట్‌కి లభించింది. ప్రముఖనటుడు శ్రీ మురళీమోహన్ ఈ టికెట్‌ను తీశారు ఈ టికెట్ మెదక్ జిల్లాలో అమ్మడుడింది.

అయిదు సీరీలలోను లక్షల రూపాయల చొప్పున క్రింది టికెట్లకు లభించాయి.

బిఇ 770616, బిఎఫ్ 388201
బిజి 130463, బిహెచ్ 768371
బిఎ 452625. వీటిని వరుసగా శ్రీమతి జయసుధ, శ్రీ మురళీమోహన్ నేపథ్య గాయకుడు శ్రీ పి. బి. శ్రీనివాస్ సినీ నిర్మాత శ్రీ ఆర్. సాంబశివరావు, సినీ నేపథ్య రచయిత శ్రీ వేటూరి సుందరరామమూర్తి తీయగా ఇవి తూర్పు గోదావరి కృష్ణా జిల్లాలు కర్నాటక రాష్ట్రం హైదరాబాద్ కరీంనగర్ జిల్లాల్లో అమ్ముడయ్యాయి.

బంపర్ ప్రత్యేక బహుమతులు టికెట్లు రెండూ తొలి ప్రయత్నంలోనే వరించగా లభించిన రూపాయల బహుమతులుమోత్రం శ్రీమతి జయసుధ, వేటూరి రెండవవ్యక్తుల తీయవలసి వచ్చింది.

ప్రభుత్వ లాటరీల కమీషనర్ శ్రీ ఎల్. మాంకొండయ్య కొలుత స్వాగతం పలుకుతూ ప్రస్తుతి లాటరీ వల్ల వచ్చే సొమ్మును రాష్ట్రంలో వరద బాధితుల సహాయార్థం వెచ్చించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన అన్నారు.

అయిదుమేం రూపాయలిచ్చిన బహుమతులు టికెటు మాత్రం అమ్ముడయినట్లు తగిలే వరకు తీయబడ్డాయి. మధ్యాహ్నం 2.30 కి మొదలు పెట్టిన డ్రా ముగియడానికి సుమారు అయిదు గంటల సమయం పట్టింది.

రాష్ట్రంలోని జిలాలతో పాటు కర్ణాటక తమిళనాడు, గుజరాత్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో అమ్ముడు పోయిన టికెట్లకు కూడా బహుమతులు లభించాయి.

డాయండ్ కంట్రోల్ శ్రీ సుధీర్ అధ్యక్షుడుగా, సర్వశ్రీ కె. ఎస్. వ్యాసి. సుంకర సత్యనారాయణ, బి తారాసులు టి. గురవయ్య సభ్యులుగా ఈ డ్రాను నిర్వహించింది.

2.30 కి డ్రాలు తీయడం ప్రారంభమయినా నిమిషంలోపల వచ్చిన వెంటనే మాత్రం కళాక్షేత్రం అంతా కిటకిట లాడి పోయింది.

జెనీవా చర్చలు: రష్యా వాకౌట్

జెనీవా నవంబరు 23:

యూరప్‌లో మీడియం రేంజ్ అణు బాంబులాస్త్రాలను పరిమితం చేసే విషయమై ఇక్కడ అమెరికాతో జరుగుతున్న చర్చలను రష్యా విరమించుకున్నది. రష్యాసమావేశం నుండి వాకౌట్ జరిగింది. అయితే రష్యా మళ్ళీ చర్చలకు వస్తుందని తాను అనుకుంటున్నట్టు అమెరికా అధ్యక్షుడు శ్రీ రీగన్ తెల్పారు.

పశ్చిమ జర్మనీలో 20 కొత్త అమెరికన్ మిస్సైల్స్‌ను నిలపడానికి పార్లమెంటు అనుమతించింది. ఈ కొత్త ఆయుధాలతో మొదటి విడత నేడు జర్మనీకి వస్తున్నట్టు దాని ప్రతిపత్తిని ప్రకటించింది. ఆ ప్రకటన వెలువడడానికి కొద్ది ముందు రష్యా వాకౌట్ జరిగింది.

రష్యా ప్రతినిధి యూరి కివిటోసిన్‌స్కీ నేడు జెనీవా సమావేశంలో 20 నిమిషాల పాటు చర్చలు జరిగాక సమావేశం నుండి బైటికి వెళ్ళి పోయారు. ఆయన ఒక ప్రకటనచేస్తూ చర్చలు ఆగిపోయాయని, మళ్ళీ చర్చలు ప్రారంభించడానికి కొత్త తేదీ ఏదీ నిర్ణయించబడలేదు తెల్పారు.

అయితే వాషింగ్టంలో శ్రీ రీగన్ ఈ వాకౌట్ శుభశకునం అని తానుకోవడం లేదని, రష్యా మళ్ళీ ఎప్పుడు చర్చలకు సిద్ధమైతే అప్పుడు చర్చలు కొనసాగిస్తామని చెప్పారు.

ఈ వాకౌట్ సమస్యాత్మకమైనదని ఇది దురదృష్టకరమని జనీవాలోని అమెరికా మిషన్ తెల్పింది. అయితే దూరానికి వెళ్ళే మిసైల్‌పై అమెరికా రష్యా చర్చలు ముందుగా అనుకున్నట్టుగా వచ్చే బుధవారం యథావిధిగా జరుగుతాయని అమెరికా ప్రతినిధి ధృవ పరిచారు.

యుద్ధనౌకలు వద్దనండి అమెరికన్ డాలర్ నోట్లు స్వాధీనం

హైదరాబాద్, నవంబరు 23:

శుంఠపయం బూదేవ్‌దాస్ లేదా అబ్బాదాస్ అనే పేరుగల 21 సంవత్సరాల యువకుడు అబోర్షన్‌లో పేడుతూ ఉండగా పోలీసులు అనుమానంకొద్ది అతనిని అపి 20,500 డాలర్లు అమెరికా నోట్లను స్వాధీనం చేసుకున్నారు. తమ్మిత్తం దండదాల్లు 50 డాలర్ల నోట్లులో ఉన్నాయి.

దుహంకాళి పోలీస్‌స్టేషన్ డిటెక్టివ్ సబ్‌ఇన్‌స్పెక్టర్‌కి అనుమానం కలిగి విచారణ తీసుకున్నారు. దర్యాప్తు జరుగుతోంది.

జంటనగరాలలో 'శక్తి' పాల విక్రయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 23:

హైదరాబాదులోని పాలతయారీదారుల కార్మాగారం పుష్టికరమైన రుచికరమైన సుగంధభరితమైన "శక్తి" పాలను రాష్ట్రపతి పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య అధ్యక్షులు శ్రీ కె. నీలయ్యచౌదరి బుధవారం ప్రారంభోత్సవం చేశారు.

చిక్కడపల్లిలో అశ్వనీ ఎంటర్ ప్రైజెస్ తరఫున 24 వ రోజే నుండి "శక్తి" పాలను జంటనగరాలలో విక్రయిస్తారు.

గతంలో పాడి పరిశ్రమ సహకార సమాఖ్య పట్టణాలు చేస్తున్న సుగంధమైన పాలకు బదులుగా హెచ్చు పోషక పదార్థాలు, యాంటిబయాటిక్స్ సమాఖ్యలో కొత్తగా "శక్తి" పాలను అభివృద్ధి చేయడం జరిగింది.

ఈ సందర్భంగా జరిగిన సభలో శ్రీ వీరయ్యచౌదరి ప్రసంగిస్తూ రాష్ట్రపాడిపరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య ఉత్పత్తులకు భారతదేశంలో నలుమూలలా విపరీతమైన గిరాకీ ఉన్నదన్నారు.

సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎ. సంజీవరెడ్డి మాట్లాడుతూ, "శక్తి" పాలు ఉన్నే వయసువారికి బలవర్ధకమైనవనీ, అన్ని కాలాలలోను వాతావరణానికి చెడిపోకుండా ఉంటుందని చెప్పారు.

సమాఖ్య తయారుచేసే నెయ్యికి దేశవ్యాప్తంగా మంచి గిరాకీ ఉన్నదనీ, గల్ఫ్ దేశాలకు ఈ నెయ్యి ఎగుమతి చేయబడుతోందనీ, ఇంగ్లాండ్, ఇతర యూరప్ దేశాలకు గూడా దీనిని ఎగుమతి చేయాలనుగోంటున్నామని ఆయనచెప్పారు.

"శక్తి" పాలు మొదటి టీ సాను శ్రీ దామోదర్‌రెడ్డి కానుగోలు చేశారు.

అశ్వనీ ఎంటర్ ప్రైజెస్ తరఫున శ్రీ టి. ఎ. వి. కాండిల్య అతిథులకు స్వాగతం చెప్పారు. హైదరాబాదులోని పాల ఉత్పత్తుల కర్మాగారం ఇన్చార్జి మేనేజర్ శ్రీ వి. రాఘవరావు వందన సమర్పణ చేశారు.





దొంగతనాలు చేస్తే తిండికూడా సరిపోవటం లేదు—రాజకీయాల్లో జరిగితేకాస్తనుఖంగావుండొచ్చురా!

★ ఎడుకొండల్ ఏళ్లనాటి ధనియాలు

నేటి కాలపు ధనియాలను పోలి వున్న 7 కోట్ల ఏళ్లనాటి పంట అవశేషం ఒకటి మధ్యప్రదేశ్ వింధ్యా జిల్లాలోని మహాగన్‌కలన్ వద్ద బయల్పడింది.

నాగపూర్‌లోని వైజ్ఞానిక సంస్థకు చెందిన డా. వి. బి. కరంజేకర్ లక్నోలో జరిగిన అంబుదవ భారతీయ భూ భౌతిక సమ్మేళనంలో ఈ విషయం వెల్లడిస్తూ— ఆ అవశేషాలు పరిమాణంలోను, ఆకారంలోను అంతరిక నిర్మాణంలోను నేటి ధనియాలను పోలివున్నవన్నారు. ఆ ప్రదేశంలో ఇలాంటివి బయటపడడం ఇదే మొదలు. ఆ జాతి మొక్క కాండం కోసం ఆయన అన్వేషిస్తున్నారు. అదీ దొరికితే ఆ కాలంలో ఆ ప్రదేశంలో ఉన్న ఆ మొక్కల వివరం నిర్ధారించడానికి వీలవుతుంది.

★ బహిష్టు విరమణ సమస్యలకు చికిత్సా ప్రాముఖ్యం

బహిష్టు విరమణకు సంబంధించిన లక్షణాల విషయంలో చాలామంది మహిళలకు వైద్య సహాయం జరగడం లేదని ఆస్ట్రేలియాలో ఒక పరిశీలనలో కనిపించింది.

300 మంది మహిళలను గురించి పరిశీలన జరిగింది. బహిష్టు విరమణ సమయంలో మనస్సు క్రుంగి ఉండడం కనిపిస్తుంది. నడి వయస్సులో వచ్చే పరిత్యాజీవితంలో మార్పులు ముప్పుగా వాటి ప్రభావాలు అంటుకు కాలాలు కాగచ్చు. వానికి అగిన వైద్య సేవలు కన్ని మందర్భాలలో అవసరంగా కనిపిస్తుంది. హార్మోనుల కొరత ఉందని భావించి చేసే చికిత్సలు మంచి ఫలితాలను ఇవ్వక పోవడానికి ఇది కారణంగా కనిపిస్తుంది. 2 సంవత్సరాలు జరిగిన ఈ పరిశీలన ఫలితాలు సిడ్నీ విశ్వవిద్యాలయ వార్తలు అనే పత్రంలో ప్రచురింప బడ్డాయి. ఈ పరిశోధన ను ఆ విశ్వవిద్యాలయ అధ్యక్షుడు 5 వ జార్జి రాజా అన్ను పత్రి బహిష్టు విరమణ విభాగ వైద్యుడు లండన్ శ్రీ నూడాన్ బర్గిజర్ సమన్వయించారు.

★ రోగాలకు ముఖ్య కారణం జన్మసిద్ధ లోపాలు

ప్రతి ఏటా మన దేశంలో 15 లక్షల మంది శిశువులు వికలాంగులుగా జన్మిస్తున్నారు. జన్మసిద్ధంగా వచ్చిన లోపాలు శిశువుల మరణాలకు, రోగాలకు ప్రధాన కారణాలవుతున్నాయి.

న్యూఢిల్లీ అఖిల భారత వైద్య శాస్త్ర సంస్థకు చెందిన శిశువుల శస్త్ర విభాగం అధిక డాక్టర్ పి. ఉపాధ్యాయ పై వివరాలను తెలియచేశారు.

జన్మసిద్ధంగా వచ్చే లోపాలు లేదా లకాలను పుట్టుకతో ఈ లోపాలవల్ల ప్రాణానికి హాని లేకున్నా, అది ఒక జీవితకాల సమస్యగా వుంటుందని డాక్టర్ ఉపాధ్యాయ పేర్కొన్నారు.

★ ధూమపాన నిషేధ మండలాలు

రకరకాల నిషేధ మండలాలను గురించి వింటూనే ఉన్నాం. ఇప్పుడు ధూమపాన నిషేధ మండలం అనే మాట వినవస్తోంది.

కాన్‌ప్రెన్సింగ్‌లో జరిగిన ఒక బాలెట్‌లో వ్యాపార సంస్థలు ధూమపాన నిషేధ మండలాలు ఏర్పరచాలని పౌరులు కోరారు.

నగరంలోని బ్యాలెట్‌లో ఒక అంశం ఉంది. పొగ త్రాగని వారికి ఇబ్బంది లేకుండా ఈ జేదేశకు వ్యాపార సంస్థలు ప్రత్యేక కార్యస్థానాలు కేటాయించాలనే అంశం అది. పలువురు దానిని బలపరిచారు. ఆ ప్రకారం చేయని సంస్థలు రోజుకు 500 డాలర్లు జరిమానా చెల్లించాలి.

ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ

ప్రాజెక్టు డివిజన్ వరంగల్ (ఉత్తరము)

వేలము ప్రకటన

ప్లాంటేషను కూపుల నుండి తీయబడిన సుమారు 400 ఘ. మీ. టేకు మరియు మారు జాతి కలప, కాల్సొరేషను కలప, డిపో భూపాల్ వద్దలో ది. 27-11-83 మరియు (అవసరమైనచో) ది 28-11-83 ఉదయము 10 గంటలకు బహిరంగముగా వేలం చేయబడును.

కలప కాల్సొరేషను డిపో భూపాల్ వద్దలో లాట్లు చేయబడి యున్నది. కొనుగోలు చేయువారు వరుసకను తనిఖీ చేసుకోవచ్చు. వేలము వివరములకు డిపో మేనేజరు భూపాల్‌పల్లి, ప్రాజెక్టు ఆఫీసరు వరంగల్ (ఉత్తరము) నుండి గాని పొందవచ్చును

మహారాజ ప్రసాద్ మాథూర్

ప్రాజెక్టు ఆఫీసరు, వరంగల్ (ఉత్తరం)
అటవీ అభివృద్ధి సంస్థ.

DIPR No. 620/C2/Ad. 1/83.

కర్నూలు జిల్లాలో ప్రతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం: వసంత గుప్త

ఆదోని, నవంబర్ 23:

రూరల్ లేబరు ఎంప్లాయిమెంటు ప్రోగ్రాం క్రిందట సంవత్సరం దూ 2 కోట్లు వచ్చిందని, 1984-85 లో మరో రూ 3 కోట్లు వచ్చే అవకాశముందని ఈ పథకం ప్రకారం ప్రతికుటుంబంలో ఒక వ్యక్తికి ఉపాధి కల్పించే చర్యలు తీసుకోవటం జరుగుతుందని కర్నూలు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ టి. జి. వసంతగుప్త తెలిపారు.

స్వయంప్రతిపత్తి సంస్థలు కాని, నిరుద్యోగ యువకులు కాని ముందుకువస్తే ఒకపనికి రూ 7/పేలతో పరిశ్రమకాని, ఉపాధి కల్పన కాని ఏర్పాటు చేసుకోడానికి అవకాశం కల్పించబడునని ఆయన చెప్పారు

జిల్లాలో అధిక వర్షాల వల్ల సుమారు రు. 3 కోట్ల పంట నష్టమైందని ప్రభుత్వం నుంచి యస్. ఆర్. ఇ పి. క్రింద రూ 40 లక్షలు వచ్చిందని, మరో రు 60 లక్షలు రానున్నదని ఈ మొత్తంతో స్కూలుబిల్డింగులు పంచాయితీ భవనాలు, రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు.

వనస్పతి-గొద్దు క్రొవ్వును గురించి మాట్లాడుతూ స్వార్థపరులు గొద్దు క్రొవ్వును వనస్పతిలో కలిపిన మాట నిజమేకాని దానికి రాజకీయ రంగుపులిమి గొప్పగా చేయడం జరిగిందని అన్నారు. దక్షిణాదిన ఎన్నోకాంపెయిన్ పరీక్ష చేయడం జరిగింది కాని ఎక్కడ కత్తి జరుగ లేదని, మొత్తానికి వినియోగం తగ్గిందని శ్రీ వసంత గుప్త అన్నారు.

సికిందరాబాద్ జైన దేవళంలో 'అమృతవర్షిణి'

హైదరాబాదు, నవంబరు 23:

సికిందరాబాదు మహాత్మాగాంధీ రోడ్డుపై ఉన్న శ్రీ పంచనాథ్ గుజరాతీ జైన దేవళంలో రాజరాజేశ్వరి పద్మావతి ప్రతిష్ఠామహోత్సవము జరిగింది. జైన చార్య శ్రీ విక్రమ్ సూరీశ్వరజీ మహారాజ్ ముహూర్తం పెట్టగా ఆయన శిష్యులు శ్రీ వదయస్ శ్రీజీ ప్రతిష్ఠచేశారు గర్భగుడిలోని తెల్ల పాలరాయి చెక్కరింపనట్లుగా మెరిసిపోతున్నది. కనపడీ తడుబాటకుండా మనవుపుపై రింగులోకి దిగిపోయింది. రాయి లింగ ధృక్కాన్ని వారు అమృత వర్షిణి అనే పేరుతో పిలిచారు ఇక్కడ జరగడిం ఇది రెండవసారి. ఈ జైన దేవాలయాని గుజరాతీ శ్వేతాంబర జైనమూర్తి పూజాసంఘం నడుపుతోంది.

రూమ్‌నెంబర్ 16

కథ: గూళ్ళదేవరం బొమ్మలు: గుంటూరు



డిగ్రీ విద్యార్థి సమితి

మంతని, నవంబర్ 23:

మంతని డిగ్రీ విద్యార్థి సమితికి ఈ క్రిందివారు ఎన్నికయ్యారు. శ్రీయుతులు రయ్యద్ సిరాజుద్దీన్ - అధ్యక్షుడు, పల్లి శ్రీధర్ ఉపాధ్యక్షుడు, కొండేల మారుతి. ప్రధాన కార్యదర్శి, చందుపట్ల విజేందర్ రెడ్డి-సంయుక్త కార్యదర్శి, గడ్డంబాల్ రెడ్డి. అర్థిక కార్యదర్శి బుద్ధారపు మురళీ-కామర్స్ కార్యదర్శి, మాడిశెట్టి శ్యాం సుందర్- క్రీడా కార్యదర్శి కుమారి తనుమల రమాదేవి-బాలికల ప్రతినిధి.

16 వ గ్రంథాలయ జాతీయ వారోత్సవం

హిందూపురం, నవంబరు 23:

హిందూపురం గ్రంథాలయంలో 16వ జాతీయ వారోత్సవములు ఇటీవల నిర్వహింప బడ్డాయి.

శ్రీ అదిమూర్తి అధ్యక్షత వహించగా శ్రీ యస్. దశరథ ప్రధాన అతిథిగా విచ్చేశారు. శ్రీయుతులు వై. నంజుండప్ప, జి. మాధవ నాయుడు పుష్పసింధారు, గ్రంథాలయ అధికారి శ్రీ పోదరి వందన సమర్పణ చేశారు.

'ఇంత బరువు రాజీవ్‌పై వేయదలచుకోలేదు'

న్యూఢిల్లీ, నవంబరు 23:

ప్రధానమంత్రి పదవికి నా తదనంతరం నా కుమారుడు రాజీవ్ వారిసుడు కావాలని కోరుకోవడంలేదని శ్రీమతి గాంధి స్పష్టం చేశారు.

నిజం చెప్పాలంటే దీర్ఘకాలం ప్రధాన మంత్రిగా వుంటూ, నా తండ్రికూడా ఒక సమయం ప్రధానమంత్రిగా వుండి, ఇంకా ఇంతభారం నా కుమారుడిపై మోపడమా? అని బి.బి.సి. గోష్ఠిలో చెప్పారు. అసలు చేశారు. మిగతావి.. నిజంచెప్పాలంటే,.. నా కుమారుడికి ఆ కోరిక లేదు మా ఇంటివారు వారిపై వేయదలచలేదు. కుటుంబంలో ఎవరికీ అలాంటి ఆశలు అమెరికాలో అర్థం చెప్పుకునే విధంగా లేవని వివరించారు.

"నా తరువాత ఈ పదవి నిర్వహించే ఎవరు తోడ్పడ్డారు అనేదానిపై ఇది ఆధారపడి నా కుమారుడికి కీడ్రణ స్వేచ్ఛ ఎదీ వుండుంది కనుక అంతా పార్టీ లేదు. నిజానికి నా కుమారుడిద్దరూ చెప్పిన చేతులలో నే వుంటుంది."

భారతీయులు ప్రజాస్వామ్య వ్యవస్థలో విజయం సాధించినపార్టీ తమ నాయకుని ఎన్నుకుంటుంది. ఎన్నికలలో గెలవడానికి ఎవరికీ ఆ కోరిక లేదు మా ఇంటివారు వారిపై వేయదలచలేదు.

ప్రధాని విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

నివ్వకుండా చూడాలి.

హిందూమహాసముద్రం శాంతి మండలంగా రూపొందే విషయంలో సమితి తీర్మానాలను అమలు చేయడం సరిగా జరగడంలేదు. యుద్ధనౌకలు స్థావరాలతో ఆ ప్రాంతం నిండిపోతున్నది. 1985లో కామన్వెల్త్ తదుపరి సమావేశం జరుగుతుంది. ఈలోగా సమితి తీర్మానాలు అమలు కాగలవని ఆశిస్తాను.

శాంతి, అభివృద్ధి చాలా సన్నిహిత సంబంధం కలిగివున్నాయి. గత సెప్టెంబరులో నేను న్యూయార్కులో వున్నపుడు చాలా దేశాలు ఆయా సమస్యలను చర్చించాలని, వరుస క్రమ ప్రాధాన్యాలు గుర్తించాలని, దీర్ఘకాలిక పరిష్కారాలు సాధించాలని భావించాయి. అలాంటి చర్చలకు కామన్వెల్త్ చొరవ నిచ్చి వీలు కల్పించాలి.

ఆర్థిక సమస్యల విషయంలో ఏడవ పంచవర్ష రాష్ట్రాల మహాసభ చేసిన ప్రతిపాదనలను పాటించాలి. ద్రవ్య సమస్యలపై అంతర్జాతీయ మహాసభ జరగాలి.

మహాసభకు మొదటగా వచ్చిన వారు శ్రీమతి గాంధి. ఆమెకు కామన్వెల్త్ కార్యదర్శి శ్రీ రాంఫాల్ స్వాగతం పలికారు. ఆ పిదప ఇతర అధినేతలకు శ్రీమతి గాంధి, శ్రీ రాంఫాల్ స్వాగతం చెప్పారు. ముందుగా వచ్చిన వారిలో శ్రీమతి థాచర్ ఒకరు. సమావేశ మందిరంలో ప్రవేశించే ముందు కొందరు అధినేతలు తమ భార్యలతో సహా వచ్చి శ్రీమతి గాంధి, శ్రీ రాంఫాల్‌తో కలసి ఫోటో తీయించుకున్నారు. ఉదయం 9.20 ని, లకు అంతా చేరుకున్నారు.

కలెక్టర్ ఆఫ్ సెంట్రల్ ఎక్సైజు వారి కార్యాలయం, హైదరాబాద్

స్వాధీనం చేసుకోబడి, పనిచేయు స్థితిలో గల విదేశీ ఓమ్ ఐస్‌ను OMIGM 4207 OM అటో బాసిన్ 24-164 0-089250 T PO Motor C O 2D/5+ఇంజన్ ఇటలీలో తయారైనది. శేరీ జెరియా సుజెర) "ఉన్న చోటనే వున్న విధంగానే" అను పద్ధతి మీద 28-11-83 నాడు ఉ. 11 గం.లకు కలెక్టర్ ఆఫ్ సెంట్రల్ ఎక్సైజు & కస్టమ్స్ వారి కార్యాలయం, సి.ఎల్.ఎస్ బిల్డింగ్స్, నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాద్ (IV వ అంతస్తు) వద్ద వేలం వేయబడును. ఆసక్తి గల పాటదారులు పై వాహనమును ఈ కార్యాలయంలో వేలం వేయు తేదీ నాడు రెండు రోజులు ముందుగా ఏ పని రోజునైనా ఆఫీసు పనివేళలో తనిఖీ చేసికొన వచ్చును. పాటనందు పాల్గొనుటకు ఆసక్తిగల పాటదారులు యీ కార్యాలయంలోని స్వాధీన పర్చుకోబడిన వస్తువుల కస్టోడియన్ వద్దకు. 5000 లను ఏ పని రోజున నైనా డిపాజిట్ చేయవలెను.

వేలం నియమ నిబంధనలను అభ్యర్థన చేసికొన్న పక్షంలో సరఫరా చేయబడును.

davp 532 (84) 83.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఎన్. ఎస్. లెఫ్ట్ కెనాల్స్, సర్కిల్, చేకులపల్లి.

టెండరు నోటీసు నెం. 1 SE (T) / 83-84 తేదీ: 21-10-83 నకు

సవరణ

No. DB/M 39 / 1406M తేది: 16-11-83

విషయం :- టెండరు నోటీసు నెం. 1 SE (T) 83-84 తేది: 21-10-83

రిఫరెన్సు :- ఈ కార్యాలయపు ENDT No. DB/DI/M 39 / 1344 SE తేది: 21 10 83

పైన తెలియజేయబడిన టెండరు నోటీసునకు మరియు టెండరు నోటీసుయొక్క అనుబంధమునకు ఈ క్రింది సవరణ జారీ చేయడమైనది.

క్ర సం	పని పేరు	టెండరు నోటీసు నంబరు మరియు తేదీ	పని	అంచనా విలువ	డిపాజిట్	పని పూర్తి గడువు	టెండరు ఫారం వెల మరియు ఎవరి పేర్న డిపాజిట్	కాంట్రాక్టు పద్ధతి / కాంట్రాక్టు తరగతి	టెండరు షెడ్యూలు కొరకు అర్హత అనుభవం	టెండరు షెడ్యూలు జారీచేయబడు ఆఖరు తేదీ	టెండరు అందుకోబడు ఆఖరు తేదీ	టెండర్లు తెరువబడు తేదీ
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13
ఈ విధంగా ప్రచురించబడింది												
1)	నాగార్జునసాగర్ ఎడమ కాలువ సర్కిల్ చేకుల పల్లి, ఖమ్మం జిల్లా.	1. ఎస్.ఇ. (టి) 1983-84. 21-10-83	వెంకటాయపాలెం డిస్కట్ యొక్క మిగిలిన మట్టి త్రవ్వకం పని మరియు 21వ మెయిన్ బ్రాంచి కాలువ యొక్క ఎం 5/4+052మండి ఎం 6/5+330 వరకు లైనింగు ఏర్పాటు చేయుట.	76,00,000	1,14,000	6 నెలలు (1984 ముగింపు కాలంలో)	400/ఎ. పి.ఎ ఎస్ ఎస్. చేకులపల్లి	ఎల్ సి.బి./ తరగతి I కాంట్రాక్టర్లు	11-11-83	15-11-83 నుండి 16-11-83	2-12-83 నాడు మ. 3 గం.	2-12-83 నాడు మ.3-30 గం.
2)	-డిటో-	-డిటో-	వెంకటాయపాలెం డిస్కట్ యొక్క మిగిలిన మట్టి త్రవ్వకం పని & 21 వ మెయిన్ బ్రాంచికాలువ యొక్క ఎం 6/5+330 మండి ఎం 7/4+052 వరకు లైనింగ్ ఏర్పాటు చేయుట	79,17,000	1,19,000	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
పైదానికి బదులు ఈ క్రింది విధంగా చదువవలెను												
1)	నాగార్జునసాగర్ ఎడమ కాలువ సర్కిల్, చేకుల పల్లి, ఖమ్మం జిల్లా.	1 ఎస్. ఇ. (టి.) 1983-84 తే. 21-10-83	వెంకటాయపాలెం డిస్కట్ యొక్క మిగిలిన మట్టి త్రవ్వకం పని & 21 వ మెయిన్ బ్రాంచికాలువ యొక్క ఎం 5/4+052మండి ఎం. 6/5 330 వరకు లైనింగు ఏర్పాటు చేయుట.	40 10 లక్షలు	60,200	5 నెలలు (1984 ముగింపు కాలంలో)	రు 400 ఎపిఏవో ఎస్ ఎస్ సి. చేకులపల్లి	ఎల్ సి బి / తరగతి I కాంట్రాక్టర్లు	30-11-83	3-12-83 నుండి 5-12-83	20-12-83 నాడు మ. 3 గం వరకు	20-12-83 నాడు మ. 3-30 గం. వరకు
2)	-డిటో-	-డిటో-	వెంకటాయపాలెం డిస్కట్ యొక్క మిగిలిన మట్టి త్రవ్వకం పని & 21 వ మెయిన్ బ్రాంచికాలువ యొక్క ఎం 6/ + 330 నుండి ఎం 7/4+052 వరకు లైనింగ్ ఏర్పాటు చేయుట	41 80 లక్షలు	6,3000	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో

గమనిక :

1) టెండరు డాక్యుమెంట్ల నందు 3 షెడ్యూళ్ళు కలిగివుండును A కంబైన్డ్ రేట్ M5/4+052 నుండి 7/4+052 ఒక సింగిల్ రేట్‌గాను, మరియు 5/4+052 నుండి 6/5+330 వరకు మరియు M6/5+330 నుండి 7/4+052 వరకు విడి విడి రేట్‌లుగాను వుండును. టెండరు దారులు నిర్దేశించిన టెండరు షెడ్యూల్ మొత్తం రేట్‌లకు గాని, లేదా ఏదేని ఒక్క రేట్‌కు గాని లేదా రెండు రేటులకు విడిగాను రేట్లు కోటా చేయవచ్చును విడి రేట్‌లందు లేదా సింగిల్ రేట్‌నందు గల దానిని తన నిర్ణయం మేరకు అప్పగించుటకు టెండరు అంగీకరించు అధికారికి అధికారం గలదు.

2) టెండరు నోటీసునందు తెలియజేసిన దరఖాస్తులు అందుకొనబడు తేదీలు, టెండరు షెడ్యూళ్ళు జారీ చేయబడు తేదీలు, టెండరు షెడ్యూళ్ళు అందుకొనబడు తేదీలు, టెండరు షెడ్యూళ్ళు తెరువబడు తేదీలను కూడా సవరించడమైనది. యిప్పుడు అయా కాలములందు తెల్పిన తేదీలు యిప్పుడు వర్తించును.

3) ఇతర షరతులు మరియు నిబంధనలలో ఎలాంటి మార్పులు లేవు.

(సం) సి. ఎస్. రామచంద్రరావు,
I/c సూపరింటెండింగ్ ఇంజనీరు
ఎన్ ఎస్ లెఫ్ట్ సర్కిల్, చేకులపల్లి.

DIPR No. 2075/C2/Advt I/83

IV అసిస్టెంట్ జడ్జి వారి కోర్టు నందు సిటీ సివిల్ కోర్టు, హైదరాబాద్

O. P. No. 117 of 1983

హైదరాబాద్ లోని చిక్కడపల్లినివాసి, సి.పి. దట్లు ది కాంట్రాక్టరైన స్వర్గీయ కె. రాజయ్యకు చెందిన రుణములు మరియు సెక్యూరిటీలకు సంబంధించి వారసత్వపు సర్టిఫికేటు మంజూరు చేయు విషయంలో

బహిరంగ నోటీసు

Between :

(1) శ్రీమతి కె. యశోదాబాయి
స్వర్గీయ కె. రాజయ్య భార్య (వితంతువు)

(2) కె. రమేష్
స్వర్గీయ కె. రాజయ్య కుమారుడు

(3) కె. సురేష్
స్వర్గీయ కె. రాజయ్య కుమారుడు

(4) కె. నరేందర్
స్వర్గీయ కె. రాజయ్య కుమారుడు

( ) కె. జితేందర్
స్వర్గీయ కె. రాజయ్య కుమారుడు

(6) శ్రీమతి బి. రుద్రమ్మ
స్వర్గీయ కె. రాజయ్య కుమార్తె

— పిటిషనర్ దారులు

మరియు

ఇందుకు సంబంధించిన వారందరూ స్వర్గీయ కె. రాజయ్యకు కేంద్ర ప్రభుత్వపు శాఖ నుండి కాంట్రాక్టు బిల్లు మొత్తాలు మరియు కాంట్రాక్టు పనులకు సెక్యూరిటీ డిపాజిట్ల క్రింద బకాయి వున్న తొంబై రెండు వేల రూపాయల వరకుగల సొమ్మును క్లెయిము చేయుటకు పైన చెప్పిన పిటిషన్ దారులు అధికారం పొందటానికి గాను వారసత్వపు సర్టిఫికేటుమంజూరు చేయవలసిదిగా కోరుతూ పై పిటిషన్ దారులు భారతీయ వారసత్వపు చట్టంలో 372 వ సెక్షన్ క్రింద పిటిషన్‌ను పైలుచేసి వున్నారు.

పై పిటిషన్ పరిశీలన నిమిత్తం IV వ అసిస్టెంట్ జడ్జి వారి కోర్టు, సిటీ సివిల్ కోర్టు, హైదరాబాద్‌నందు 17-12-83 నాడు ఉ. 11 గం. లకు వాయిదా వేయబడివున్నది.

పై సర్టిఫికేట్‌ను మంజూరుచేయుటకు ఏ వ్యక్తి లేదా వ్యక్తులకుఏదైనా అభ్యంతరము లున్న పక్షంలో స్వయంగా గాని లేదా అడ్వకేటు ద్వారా గాని పైన చెప్పిన తేదీ నాడు పై కోర్టు సమక్షంలో ఆక్షేపణలను పైలు చేయవచ్చునని పై కోర్టు వారి ఉత్తర్వు మేరకు ఇందు మూలంగా నోటీసు జారీ చేయడమైనది. ఏ విధమైన ఆక్షేపణలు అందుకొనని పక్షంలో యోగ్యతలపై పిటిషన్ పరిష్కరించబడును.

(కోర్టు వారి ఉత్తర్వులో)
శ్రీ కె రామచంద్రన్
అడ్వొకేట్ ఫర్ పిటిషనర్
బ్లాకు నం. 49, ఫ్లాటు నం. 5
విజయనగర్ కాలనీ,
హైదరాబాద్-500457.

ఏజెంట్లు కావలెను

కార్పెట్లు మరియు బెడ్‌షీట్లకు కమీషన్ ఏజెంట్లు కావలెను. సాంపిల్స్ ఉచితం. దరఖాస్తు చేయండి.

Continental Textiles,
Bhavani-638 301.

పుస్తకములు

"పుస్తకము" — ఆయుర్వేదం

"ఆరోగ్య దర్శనము" రూ. 10/- చాలా చౌక. మందు లేక మూరేండ్లు కుంటువడని ఆరోగ్యమునకు దారి చూపుతుంది. బుక్ షాపులలో, మూవద్ద దొరకును.

వాదారి కల్యాణసుందరం—గ్రంథకర్త,
1-8-472, చిక్కడపల్లి,
హైదరాబాద్-20.

ప్రకటన

కర్నూలు జిల్లా ఉలిందకొండ గ్రామం అనుములపల్లి తిమ్మయ్య శెట్టి గారి రెండవ కుమారుడు, అనుముల నాగేశ్వరణి శెట్టి నడవడిక సరిగా లేనందువల్ల తల్లిదండ్రులు ఇతనిని గత 8 సం.ల నుండి ఇంటి బయట పెట్టివుండిరి. ఇంటి వ్యవహారములలో కూడ అతనికి సంబంధం లేకుండా వుండెననియును,

కావున నాగేశ్వరణి శెట్టిగారికి ఎవరికైనా అప్పులు ఇచ్చిన, మిగిలిన లావాదేవీలు జరిపిన తల్లిదండ్రులు లేదా ఎలాంటి సంబంధం లేదని బాబ్జి బ్యాంకు వారు, సొసైటి వారు తదితరులు కూడ వారికి ఎలాంటి అప్పులు ఇవ్వరాదని ఒక వేళ గతంలో అప్పులు చేసి వుంటే తల్లిదండ్రులకు ఎలాంటి సంబంధాలు లేవని ఇందుమూలంగా తెలియజేయడమైనదని పత్రిక మూలంగా తెలుపుచున్నారు.

ఇట్లు
ఎ. సి. తిమ్మయ్య శెట్టి
20-11-83

Gurjari

లేపాక్షి, గన్‌ఫౌండ్రీ హైదరాబాద్ వద్ద
గుజరాత్ హస్త కళల ప్రదర్శన
మరియు అమ్మకం

1983 నవంబరు 24 నుండి 30 వరకు
ఉ. 10 గం. నుండి రాత్రి 8 గం. వరకు

*జిమ్మనాగర్ బంధిని చీరెలు *కచ్ ఎంబ్రాయిడర్డ్ మరియు హేండ్ బ్లాక్ ప్రింటెడ్ వస్త్రాలు *రాజకోట పూసల వస్తువులు *డాక్టాన్ రంచనగల పెట్టెలు *దుస్తులు, కుషన్ కవర్లు, సంచులు, పర్సులు, స్టడ్ టాయిస్, వులెను కాలువలు. మా వృత్తి నిపుణులచే ప్రత్యక్ష డిమాన్‌స్ట్రేషన్ కూడ వుండును,

గుజరాత్ స్టేట్ హేండీక్రాఫ్ట్స్ డెవలెప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆశ్రమరోడ్, అహ్మదాబాద్ - 380009.

మరియు ది డెవలెప్మెంట్ కమీషనర్ (హేండీ క్రాఫ్ట్స్) వారి కార్యాలయంచే సంయుక్తంగా నిర్వహింపబడుచున్నది,

సరూర్‌నగర్ వాణిజ్య కేంద్రంలో గుత్త షాపులు మరియు ఆఫీసు వసతి

నోటీసు

12 చ. మీటర్ల నుండి 97 చ. మీటర్ల వరకు గల కార్పెట్ ఏరియాలో గల 10 షాపులు, మరియు మొదటి అంతస్తులో ఒక్కొక్కటి సుమారు 450 చ. మీటర్ల ఏరియాలో గల రెండు బ్లాకులలో ఆఫీసు వసతి 5 ఏండ్ల వరకు గుత్తకు లభించును. ఇవి షాపులకు, ఆఫీసులకు, హోటల్ వగైరాలకు అనుకూలముగా వుండును.

హుడా వారి అంగీకారమునకు లోబడి షాపులు ఉపయోగించవలసి యుండును.

షాపుల కేటాయింపునకు దరఖాస్తులు అందుకోబడు ఆఖరు తేదీ- 30-11-1983. టెండరులో గల ప్రాస్పెక్టసును రూ. 10/- లు చెల్లించి (పోస్టు ద్వారా రూ. 15/-) హుడా కార్యాలయం నుండి పని రోజులలో పొందవచ్చును.

సికిందరాబాద్,
తేది: 20-9-1983

ఎస్. కె. భండార్కర్,
పర్సన్-ఇన్-చార్జి.

హైదరాబాద్ అర్బన్ డెవలెప్‌మెంట్ అథారిటీ
పైగా ప్యాలెస్, రసూల్‌పురా.
సికిందరాబాదు - 500 003.

DIPR No. 526/Ad1/C3/83

చనిపోయిన వ్యక్తికి ఋణం ఒట్టాడా!

ఆదోని, నవంబర్ 23:

ఆదోని తాలూకా మాతనూరు, తుంది మరు, పేది హరిజనులకు కర్నూలు షెడ్యూల్డు కులములు, వెనుకబడ్డ వర్గాల పైనాన్సు కార్పొరేషను ఎద్దులు కొనుగోలు చేయుటకు మంజూరు చేసిన ఋణాల పేరు తీసి కుంభకోణం జరిగిందని, చనిపోయిన వ్యక్తికి అప్పు ఇచ్చినట్లు తేలియ వచ్చింది.

ఈ రెండు గ్రామాలకు చెందిన పేద హరిజనులకు 1982 అగస్టు నెలలో యస్. సి. సి. పైనాన్సు కార్పొరేషను బాంకు (రక్షాలు) కొనుగోలు గ్రామం నందలి ఎద్దులు కొనుగోలు చేసు కొనుటకు ఒక్కొక్కరికి రు. 2 వేలు ప్రకారం 17 మంది హరిజనులకు ఋణాలు ఇప్పించి చేయుటలో అవకతవకలు జరిగినట్లు తెలిసింది. ఎద్దులు కొన్నట్టు, బాకీని ధృవపరచినట్టు తతంగం జరిగారు. వారివారి వాటా పోగా ఒక్కొక్కరికి రు. 600 మాత్రం లభించినట్లు తెలిసింది. ఎవరివో ఎద్దులు చూపించి కొన్నట్లు చూపడం జరిగింది,

ఈ విధంగా బాంకు ఋణం పొందిన వారిలో మృతిచెందిన వ్యక్తి ఉండడం విశేషం: అప్పు లభించినట్టు చనిపోయిన వ్యక్తి సంతకమో, వేలిముద్ర ఉండడం కూడా మరో విచిత్ర! అసలవ్యక్తి 1981 లో చనిపోయినట్టు తెలిసింది. ఋణాలు పంచింది 1982 లో. అధికారులు, బాంకును మోసగించి, ఫోర్జరీలు చేసి అనీతికి పాల్పడినవారిపై దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిసింది. (కం)

గుత్తి ఆర్. యస్.లో బాలల దినోత్సవం

గుత్తి, నవంబరు 23:

గుత్తి ఆర్. యస్. లోని రైల్వే అప్పర్ ప్రైమరీ స్కూలులో బాలల దినోత్సవం పందర్భంగా జరిగిన సభకు సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీర్ శ్రీ మనోహర్‌లాల్ గుప్తా అధ్యక్షత వహించారు. గుత్తి తాలూకా తహశీల్దారు శ్రీ టి. నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వెహ్రూ దేశానికి చేసిన సేవలను ఆయన వివరించారు. పిల్లలలో క్రమశిక్షణ, నాయకత్వ పెంపొందించాలని హితవు చెప్పారు. సీనియర్ ఉపాధ్యాయుడు శ్రీ పి. వెంకట రెడ్డి తొలుత అతిథులకు స్వాగతం చెప్పారు. పాఠశాల విద్యార్థులు నేత్రపర్వంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయిని శ్రీమతి మిచ్చెల్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించబడినవి. దక్షిణ మధ్య రైల్వే మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి మనోహరలాల గుప్త వివిధ పోటీలలో గెలుపొందిన బాలికలకు బహుమతి ప్రదానం గావించారు. శ్రీ బి. అనంతం వందన సమర్పణ గావించారు.

(కం)

ప్రధాని శ్రీమతి గాంధి జన్మదినోత్సవంనాడు ఆమెను అభినందిస్తున్న రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్.

భారతిలో ఏటా 20 లక్షల మానభంగాలు

న్యూఢిల్లీ, నవంబరు 23 : మానభంగం నేరానికి మరింత కటినమైన శిక్షలు విధించడానికి వీలుగా క్రిమినల్ చట్టాలను సవరిస్తూ ప్రవేశ పెట్టిన ఒక బిల్లును నిన్న లోక్‌సభలో అధ్యక్షుడు వారు సమర్థించారు.

శ్రీ అమల్‌దత్తా (మార్క్సిస్టు) ఈబిల్లుపై చర్చను ప్రారంభిస్తూ పోలీసు స్టేషన్‌లో మానభంగానికి గురి అయిన స్త్రీకి రక్షణ లేదని, ఆమె గాని, ఆమె బంధువులు గాని అటే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయలేనని అన్నారు. బిల్లులో ఇటువంటి వాటికి మార్గాంతరం చూపలేదని అన్నారు.

పోలీసు స్టేషన్‌లో మానభంగం నేరం జరిగితే, ఫిర్యాదులు స్వీకరించేందుకు మరో సంస్థకు జేనికైనా అధికార మివ్వాలని, శ్రీ దత్తా సూచించారు.

పత్రికలు స్త్రీని సెక్సు సాధనంగా వినియోగించడాన్ని నిరోధించడానికి ఒక శాసనం వుండాలన్నారు.

మానభంగం నేరాల విచారణకు కాల నిర్ణయం వుండాలని శ్రీ మూల్‌చంద్ దాగా (ఇం. కాం.) కోరారు. మానభంగం చేసిన వారికి ఉరిశిక్ష విధించాలని శ్రీ జస్‌పాల్‌సింగ్ (లోక్‌దల్) సూచించారు.

శ్రీమతి ప్రమిలా దండావతే (జనతా) మాట్లాడుతూ మధ్యదేశంలో ప్రతి రెండు గంటలకు ఒక మానభంగం జరుగుతున్నదని, పోలీసు పరిశోధన బ్యూరో వెల్లడించిందని, ఏటా అయిదు వేల మానభంగం కేసులు పోలీసుల వద్ద నమోదు అవుతున్నవని ప్రభుత్వం చెప్పినదని, కాని నిజానికి ఏటా 20 లక్షల మానభంగం కేసులు జరుగుతున్నవని మేజిస్ట్రేట్ సంస్థ వెల్లడించిందని ఈ పరిస్థితి, సిగ్గు చేటని అన్నారు.

మానభంగానికి గురి అయిన వారిని, పేరుమార్చి కూడా వెంటనే వైద్య పరీక్ష జరిపించాలన్నారు. ఈ నేరాలకు పాల్పడే పోలీసులను మరింత కటినంగా శిక్షించాలన్నారు.

పత్రికలలో స్త్రీని సెక్సు చిహ్నంగా వాడే పద్ధతిని ప్రభుత్వం గట్టిగా నిరోధించాలని ఆమె కోరారు.

మానభంగానికి గురి అయిన వారి పేర్లను పత్రికలలో ప్రకటించరాదని శ్రీమతి గీతా ముఖర్జీ (సి. పి. ఐ.) కోరారు.

స్త్రీ ఈ విధంగా బజారు పాలు కావడానికి దోహదం కాపాడవలసిన పోలీసులు, వ్యాపార దృక్పథంతో సెక్సును వాడుకుంటున్న పత్రికలు కారణమని శ్రీ ఆర్. ఎస్. యాదవ్ (ఇం. కాం.) నిశితంగా విమర్శించారు.

మానభంగం నేరం హత్య కన్నా ప్రమాదమైనదని శ్రీ ఎ. జి. పాటిల్ (ఇం. కాం.) అన్నారు.

చలన చిత్రాలు మానవ ధర్మాన్ని పెంపొందించాలి: ఎమ్. జి. ఆర్.

మద్రాసు, నవంబరు 23 : మానవత్వ సదాశయాలు విలువలు జాతీయ సమైక్యం సంఘటితత్వం శ్రామిక జీవనపు అవసరాన్ని గౌరవాలను సముచితమైన రీతిలో లక్ష్యపెట్టి విలువనిచ్చే చలనచిత్రాలకు తమ ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలను అందించగలదని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. ఆర్. మొన్న అభిభాషించారు. ఇటీవల మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ స్వీకరించిన సందర్భంలో చలనచిత్ర పరిశ్రమవారు ఏర్పాటు చేసిన అభినందన సభలో ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. ఆర్. మాట్లాడుతూ తాము పేర్కొన్న అటువంటి చిత్రాల ద్వారానే కళాకారులు, నిర్మాతలు ప్రజల స్థిరమైన అభిమానాన్ని చూరగొని, కీర్తి సంపాదించగల్గుతారని ఆయన అన్నారు.

సాతిన్ హిందీ చిత్రంపై దర్యాప్తు: మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 23 : అసభ్యకరమైన ఫిలిం పోస్టర్‌లు ప్రదర్శించడాన్ని అదుపు చేసేందుకు న్యాయచట్టం అమలు చేసే అధికారులకు తగిన ఉత్తర్వులు ఇవ్వవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వాలకు, తెలియచేయటం జరిగినదని, నిన్న రాజ్యసభలో సమాచార ప్రసారశాఖ మంత్రి శ్రీ హెచ్. కె. ఎల్. భగత్ శ్రీమతి రతన్‌కుమారికి వ్రాతమూలమైన సమాధానంలో తెలియచేశారు.

సెన్సార్‌షిప్ నిబంధనల ఉల్లంఘనను అదుపు చేసేందుకు కూడా, చట్ట నిబంధనలను గట్టిగా వినియోగించవలసిన ఆవశ్యకతను కూడా నొక్కి చెబుతూ, తాము ఆ ప్రభుత్వాలకు వ్రాశామని శ్రీ భగత్ తెలియచేశారు.

వ్రాతమూలకంగా అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ, "సాతన్" అనే హిందీ చలన చిత్రం సెన్సు. వారిని కించపరిచే సంభాషణలతో, మాటలతో కూడి వుందనే ఫిర్యాదులు అందటంతో, ఆ ఫిలింపై సినిమాటోగ్రాఫ్ చట్టంలోని 6వ సెక్షను క్రింద దర్యాప్తు ప్రారంభించబడిందని శ్రీ భగత్ తెలియచేశారు.

దారికాచి వ్యక్తి హత్య

కందుకూరు, నవంబరు 23: కందుకూరు తాలూకా పడమటి ఎర్రారెడ్డిపాలెంకి చెందిన పంచాయతీ సభ్యుడు శ్రీ ఉప్పుటూరి నరసింహం (60) ను కొందరు దారి కాచి హత్యచేసి జొన్న చేలో పడవేసినట్టు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. వి. ఎస్. ఎస్. మూర్తి వెలిచురులకి చెప్పారు.

13 వ తేదీన కందుకూరు, నాయుడుపాలెం వెళ్లి, 14 వ తేదీ సాయంకాలంబస్సు ఎక్కి స్వగ్రామం బయలు దేరారు. సుమారు 8 గంటల ప్రాంతంలో వెంగళాపురం బస్సు స్టాపులో బస్సు దిగి జొన్నచేల మధ్యనుంచి నడుస్తున్న నరసింహాను గొంతు నులిమి చంపి జొన్నచేలో పడవేసినట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. బస్సు స్టాండు నుండి ఇంటికి సుమారు మైలున్నర దూర ముంటుందని చెప్పారు. 15 వ తేదీ గొడ్ల కావరులు కొందరు ఆ దారినపోతూ నరసింహం మృతదేహాన్ని కనుగొన్నారు.

మృతదేహాన్ని కందుకూరు ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్ట్‌మార్టం జరిపారు. హంతకులు పరారీలో ఉన్నారు. ఒంగోలు అడిషనల్ ఎస్.పి. శ్రీ జి. యం. డి. యజరుద్దీన్ ఆధ్వర్యంలో కందుకూరు సి. ఐ. శ్రీ మూర్తి కేసు దర్యాప్తు చేస్తున్నారు. (క)

సోలాపూర్‌లో జరిగిన భారత మెడికల మైక్రో బయాలజిస్టుల సంఘం 8 వ సభలో 1984-85 సంవత్సరానికి సంఘాధ్యక్షురాలిగా ఎన్నికయిన డా. శ్రీమతి రాజ్యలక్ష్మి రాష్ట్ర ప్రివెంటివ్ మెడిసిన్ ఇనస్టిట్యూటుడైరెక్టరుగా వున్నారు.

రావల్పిండి ఆస్పత్రికి గఫార్‌ఖాన్ తరలింపు

ఇస్లామాబాదు, నవంబర్ 23

నిర్బంధంలో వున్న ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌ను పెషావర్‌నుంచి రావల్‌పిండిలోని మిలిటరీ ఆస్పత్రికి మార్చారు.

ఆయన మోకాళ్లలో విపరీతంగా నొప్పిగా ఉందని చెప్పగా ఆయనను పరిశీలించిన నిపుణుడు ఇచ్చిన సలహాపై చికిత్సకు మరింత సౌకర్యంగా వుంటుందని అధికారులు ఈవిధి చేశారని పత్రికావార్తలు తెలుపుతున్నాయి. సైనికపాలనకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పునరుద్ధరణోద్యమం ప్రారంభంకాగానే ఆయనను నిర్బంధించి పార్సు రెస్టుహౌస్‌లో వుంచారు. తరువాత పెషావర్‌లోని లేడీ రీడింగ్ ఆసుపత్రికి మార్చారు.

నక్సలైట్ల సమస్య: 4 రాష్ట్రాల ఎస్. పి.లు 25న చర్చ

కటక్, నవంబరు 23 : ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాలలో నక్సలైట్ల కార్యకలాపాలను గురించి పోలీసు సూపరింటెండెంట్లు నాగపూర్‌లో ఈనెల 25న జరిగే సమావేశంలో చర్చిస్తారు. నక్సలైట్ల పరిణామాలను సమష్టిగా తీసుకోవలసిన చర్యలను గురించి కూడా వారు చర్చిస్తారు.

ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలో నక్సలైట్ల కార్యకలాపాలు ఉధృతమయినట్లు రూఢి అయిందని, అదేవిధంగా ఒరిస్సాలో కూడా ఇలాంటి ఫిర్యాదులు అందినట్లు అధికారవర్గాలు ఇక్కడ తెలియచేశారు. కాని నక్సలైట్లు సూపరిగా నాలుగు రాష్ట్రాలలోను 100 కి.మీ. పరిధిలో వారి కార్యకలాపాలు కొనసాగిస్తారని, ఒరిస్సా అడవులలో దాక్కుంటారని ఈ వర్గాలు చెప్పాయి.

ఈనెల రెండవ వారంలో జరిగిన ఈ నాలుగు రాష్ట్రాల సీనియర్ పోలీసు అధికారుల సమావేశం దృష్ట్యా నాగపూర్ సమావేశం ఏర్పాటు చేయబడింది. నక్సలైట్ల కార్యకలాపాలను అణచి వేసేందుకు ఈ నాలుగు రాష్ట్రాలలో పోలీసుల సమన్వయ కార్యాచరణ కార్యక్రమం చేపట్టాలని ఈ సమావేశం తీర్మానించింది.

★ కలిసివున్న కవల శిశువులకు శస్త్ర చికిత్స

పిల్లలు, పెద్దలు ప్రేమతో పరస్పరం నాభిరాగ్ధ ఒడుళ్ళు రేదూ అంటుకని పుట్టిన కవలలను కదిపిన వారం అవధులలో డాక్టరులు 8 గంటల పాటు శస్త్ర చికిత్స చేసి వేరు గావించారు. ఈ కవల పిల్లలు ఇప్పుడు సుస్థంగా వున్నారని డాక్టర్లు ఇక్కడ ప్రకటించారు. ఈ కవల పిల్లలు సూపాసిత్ దేశపులోనైనిక్— ఆస్ట్రేలియన్ దంపతులకు జన్మించారు. కనీసం మరో వారం పాటు ఈ శిశువులు వెంటిలేటర్స్ ఆధారంగానే వుండవలసివుంటుందని, రాయల్ అలెగ్జాండ్రా శిశువుల ఆస్పత్రి ప్రతినిధి ఒకరు తెలిపారు. కలసి పుట్టిన ఈ కవలలు ఆడా, మగా అనే విషయం ప్రకటించబడలేదని, ఆయన అన్నారు.

ఈ కవలలను విడదీసే శస్త్ర చికిత్సలో, సర్జరు శస్త్ర వైద్యులు ఆర్థోపెడిక్ సర్జరు మత్తుమందు ఇంజెక్షన్‌లు ఇచ్చే అనీస్థెటిస్టన్, 10 మంది నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు. కవలలను ఈ రకంగా వేరు చేసే ఇటువంటి శస్త్ర చికిత్స జరగటం ప్రపంచంలో ఇదే ప్రథమం అంటున్నారు. కవలలో ఒక శిశువుకు ఒక మామూలు చిన్న ప్రేవు, రెండవ శిశువుకు ఒక మామూలు చిన్న ప్రేవు, మామూలు పెద్ద ప్రేవుకంటే ప్రాన్యంగా వున్న పెద్ద ప్రేవు వున్నట్లు వెల్లడి అయింది.

★ తలక్రిందవున్న లైంగిక లక్షణాలు

డెన్మార్క్, స్వీడన్ దేశాలలో పరిగణనీయ సందర్భాలలో శారీరికంగా పురుషుల లక్షణాలు స్త్రీలకు, స్త్రీల లక్షణాలు పురుషులకు అత్యాశ్చర్యకరంగా అబ్బినట్లున్నవి. ఈ విషయం భారతీయ సైకియాట్రిస్ట్ (మానసిక చికిత్సకులు) సంఘం దక్షిణ మండల సమావేశ మునకు అధ్యక్షత వహిస్తూ ప్రముఖ మానసిక వైద్య శాస్త్ర వేత్త డాక్టర్ ఎన్. ప్రభాకరన్, నవంబరు 12 శనివారం నాడు సికింద్రాబాద్‌లో తెలియజేశారు.

ఇట్లా స్త్రీ పురుషులలో, శారీరికంగా పూర్తి తలక్రిందు మార్పు సంభవించటం ఎంత మేరకున్నదీ చెప్పి అంటే పైన చెప్పిన స్కాండినేవియా దేశంలో కన్ని పోట్ల స్త్రీలు పెద్ద జబ్బు చేళ్లించే వ్యక్తిగా గృహాలను పురుషులు నిర్వహించటం జరుగుతున్నదని, ఆయన చెప్పారు. డాక్టర్ ప్రభాకరన్ ఇటీవల స్కాండినేవియా వెళ్లి వచ్చారు.

★ కాపలాకు నియమిస్తే దోపిడీకి యత్నం!

ఇంటికి కాపలా ఉంచబడిన వ్యక్తే ఇంటిని దోచుకోడానికి యత్నించిన సంఘటన నారాయణగూడాలో గురువారంరాత్రి జరిగింది.

దీపక్‌మహల్ చెనుక ఎన్నారెస్టెడ్ సెంట్రల్ ఎక్సైజ్ సూపరింటెండెంటు శ్రీ ఎస్. శివకుమార్ తన కుటుంబ సభ్యులతో వివాహానికి పోజర్యోందుకు తిరుపతి వెళ్తూ ఇంట్లో పని చేస్తున్న గొల్ల వెంకయ్యను ఇంటి కాపలాకు ఉంచారు.

ఇదే అదనుగా భావించిన వెంకయ్య ఆ రాత్రి ఇంట్లో ప్రవేశించి గునపంతో ఆరు అలమార్లు బగుల కొట్టాడు. కాని ఏమీ దొరకలేదు. వెంకయ్య స్వయంగా పోలీసులపద్దకు వెళ్లి ఇంట్లో దిపిడీదొంగలు ప్రవేశించారని ఫిర్యాదు ఇచ్చాడు.

చివరకు వెంకయ్యను పోలీసులు తరచి తరచి ప్రశ్నించగా ఆ నేరం తానే చేసినట్లు అంగీకరించడంతో పోలీసులు అతన్ని అరెస్టు చేశారు.

అలమార్లను బగుల కొట్టినందుకు, తప్పుడు సమాచారం ఇచ్చి పోలీసులను పెడత్రోవపట్టించడానికి ప్రయత్నించినందుకు వెంకయ్యపై పోలీసులు కేసు నమోదు చేశారు.

ఎలిజబెత్ రాణి హైదరాబాదులో బ్రిటిష్ లైబ్రరీని సందర్శించిన దృశ్యం

త్వరలో సంద్యాలలో వ్యవసాయ డిప్లమా కోర్సులు ప్రారంభం

సంద్యాల, నవంబర్ 23 :

సంద్యాలలో అతి త్వరలో డిప్లమా కోర్సులు రెండు సంవత్సరాలలో పూర్తి అయేట్టు నెలకొల్పటం జరగనుందని ఇటీవల మహానందిక్షేత్రంలో వ్యవసాయ కార్యక్రమాల పర్యవేక్షణ నిమిత్తం వచ్చిన వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ బి. ప్రతాపరెడ్డి విలేఖరులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా తెల్పారు. అగ్రికల్చరల్ కాలేజి స్థాపించేందుకు దాదాపు 3 కోట్ల రూపాయలు అవసరం భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడుతుందనీ, ప్రస్తుతం కొత్త వాటిని ప్రభుత్వం ప్రారంభించి దశలో లేదన్నారు.

గత వారం రోజులుగా సంద్యాల, అళ్ళగడ్డ తాలూకాలలోని తెలుగుగంగ కాల్వ వెళ్ళే దారిన గల 9 గ్రామాలను ఎంపిక చేసి, రమన్న తెలుగుగంగ కాల్వ ప్రారంభం అయ్యాక ఈ కాల్వ వెంట వున్న గ్రామాల్లోని భూముల్లో ఏ ఏ పంటలు పండుతాయి అనే విషయంపై హైదరాబాద్ రాజేంద్రనగర్ అగ్రికల్చరల్ కాలేజికి చెందిన విద్యార్థినీ విద్యార్థులు దాదాపు 141 మంది వ్యవసాయ విషయకంగా పరిశోధనలు జరిపి రైతులకు తగిన జాగ్రత్తలు తీసుకోవలసిందిగా సూచనలు యిస్తున్నారు. ఈ సందర్భం పురస్కరించుకొని ఈ కార్యక్రమం ముగింపు సభ ఈ 9 గ్రామాలకు కూడలిగా వున్న మహానందిక్షేత్రంలో కర్నూలు జిల్లా కలెక్టర్ శ్రీ పి. కె. అగర్వాల్ అధ్యక్షతన జరిగింది.

కర్నూలు జిల్లాకలెక్టర్ శ్రీ అగర్వాల్ మాట్లాడుతూ, రైతులు ఎంతోడబ్బు ఖర్చుపెట్టి అనేక రకాల పంటలు పండిస్తున్నారు. వ్యవసాయాధికారులు అనేక మెళకువలు రైతులకు అందిస్తున్నా పుడుగుల బారినుంచి తప్పించి రైతులు ఎందుకు అధిక దిగుబడులు సాధించలేక పోతున్నారో ఈ విద్యార్థులు తెలుసుకొని రైతులకు తగిన సూచనలు యివ్వాలని తెల్పారు.

ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ శ్రీ బి. ప్రతాపరెడ్డి మాట్లాడుతూ నేడు వ్యవసాయ కళాశాలలో విద్యార్థిగా చేరి శిక్షణ పూర్తిచేసుకొని వెళ్లే ప్రతి విద్యార్థికిగాను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు దాదాపు రూ 30 వేల రూపాయలవుతుందనీ, కనుక వారు కొద్దో గొప్పో రైతుల అభివృద్ధికి తోడ్పడేలా తమ గ్రామ ప్రాంతాలందు సూచనలిచ్చి రైతు అభివృద్ధికి దోహదం చేయాలనీ, అప్పుడే ఈ వ్యవసాయ శిక్షణకు న్యాయం చేకూర్చిన వారవుతారని అన్నాడు.

నూతనంగా నెలకొల్పు అగ్రికల్చరల్ డిప్లమా రెండు సంవత్సరాల కోర్సు అనంతరం బి. వి. యస్. సి. బి.యస్ సి. అగ్రికల్చర్, హోమ్‌సైన్స్, లేదా నర్స్ అసిస్టెంట్లుగా ఉద్యోగ కియామకం కావచ్చని, శ్రీ రెడ్డి తెల్పారు. శ్రీమతి అడ్డగుణ ప్రతాపరెడ్డి టీమ్‌లోని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

అంతకు ముందు వైస్ ఛాన్సలర్ శ్రీ ప్రతాపరెడ్డి కర్నూలునుంచి బయలుదేరి సంద్యాల మీదుగా అవలూరు, గోపవరం, గాజులపల్లి గ్రామసమీపాలు సందర్శించారు. ఈ వ్యవసాయ కాలేజీ విద్యార్థులనూ, అటూ ప్రాంతాల రైతులనూ కల్సుకోవలసి ఉండగా ఇక్కడకు రావలసిన అధికారులు ఎంతకూ రాకపోవటం విద్యార్థులకూ, రైతులకూ కొంత నిరుత్సాహం కల్గించింది. తర్వాత వచ్చిన అధికార్లు నేడుగా గాజులపల్లె వెళ్ళి అక్కడి లేడీస్ స్టూడెంట్ల ఉపకేంద్రాలను వైస్ ఛాన్సలర్ వెంట వున్న అధికార్లు సందర్శించటం వల్ల అడవూరు, గోపవరం ప్రాంతాలందు నిరీక్షిస్తున్న అగ్రికల్చరల్ కాలేజీ విద్యార్థులు తమ మహానందిలో జరుగబోవు ముగింపు సభకు బాయ్‌కాట్ చేస్తామనీ వీరంతా మహానంది క్షేత్రం చేరి పెద్దగొంగ మోదలెట్టారు. వైస్- ఛాన్సలర్ దాస్, దాస్ మహానంది నుంచి పల్లిభోజాలి అని వినాదాలు మిన్ను ముట్టేలా అరిచారు. తీరా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె.యం. అబాయ్, జిల్లా కలెక్టర్ శ్రీ అగర్వాల్ తడితర పెద్దలు తోడ్పాటు చేసుకోన్నా పసేమిరా వినని ఈ విద్యార్థులు వైస్ ఛాన్సలర్ శ్రీ రెడ్డి వచ్చి క్షమాపణ చెప్పుకొన్నాక విద్యార్థులు ముగింపు సభలో ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు.

సత్తుపల్లి బస్సుడిపోకు ఖమ్మంలోనా ప్రారంభోత్సవం?

సత్తుపల్లి, నవంబరు 22 : సత్తుపల్లి ఆర్. టి. సి. బస్సు డిపోకి 20న ప్రారంభోత్సవం జరిగింది. డిపో సత్తుపల్లి దైనా, ప్రారంభోత్సవం ఖమ్మంలో జరిగినట్లు తెలుస్తోంది. మొన్న శుక్రవారం వచ్చిన బస్సు బస్సీ బాగా పాతవే. మొత్తం 14 బస్సులు, వేశారని తెలిసింది. డిపోలో బస్సు రూట్లు, సమయం తెలిపే బోర్డులు కాని, సమాచారం తెలిపేందుకు మనిషి కాని, అసలు డిపోకి ఉండవలసి హంగూమా అంటూ ఏదీ ఈ డిపోలో కనపడటంలేదు. కనీసైనా ప్రారంభోత్సవం జరుగుతూ ఉంటే అన్ని ఏర్పాట్లు చేసి ప్రారంభిస్తారని, కాని సత్తుపల్లి డిపోలో అటువంటి వేమీ జరక్కుండానే ప్రారంభోత్సవం జరిగిందని ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. (క)

కళ్యాణి పెళ్ళి

ప్రకటనదారులకు మంచి అవకాశం

రోజు రోజుకు సాంఘిక వ్యవస్థ, వివాహ తీరు తెన్నులు మారుతున్నవి. మారుతున్న ధోరణులకు అనుగుణంగా వివాహ సంబంధాల కూర్చి తగు సమాచారము సేకరించుటలో క్లిష్టత, త్రిప్పట, వ్యయం అధికమవుచున్నవి. వధూవరుల సమాచారము పత్రిక ద్వారా అందజేసుకోవడం వల్ల కాంత ఈ సమస్యకు పరిష్కారము కాగలదు. ఈదృష్టితోనే ఆంధ్ర పత్రిక (దినపత్రిక) లో వధూవరులను కూర్చిన ఒక ప్రకటనల వేదికను ప్రచురిస్తున్నాము... మామూలుగా అయ్యేఖర్చులపై 50% రాయితీతో అంటే మామూలు సంగ్రహ ప్రకటనలకు లైనుకు రు 6/- ల ఖర్చుకి బదులు ఈ ప్రత్యేక కాలంలో లైనుకు రు 3-00 వంతున ఖర్చు అవుతుంది (లైనులోనుమారు 15-16 అక్షరములు ఇమడగలవు)

నాలుగు లైన్లకు తక్కువ లేకుండా ప్రకటన వుండాలి.

ఈ ప్రకటన విషయము + చిన్నీలను మనీ ఆర్డరు/డ్రాఫ్ట్ ద్వారా జతపరచి (బాక్స్ నంబరు కోరు వారు అదనంగా రు 5/- ల చెల్లించాలి).

ఆంధ్రపత్రిక

గాంధీనగరం, విజయవాడ-3

లేదా

బషీర్‌బాగ్, హైదరాబాద్-29కు పంపవచ్చును.

Murali

తెలంగాణా ప్రభుత్వ ఉద్యోగులకు తెలుగులో తరగతులు

హైదరాబాదు, నవంబరు 23 :

తెలంగాణా ఉద్యోగి సంఘాలు యూనియన్ సమాఖ్య ఉర్దూ అకాడమీ కలిసి ప్రభుత్వ ఉద్యోగులకు తెలుగులో అక్షరదస్పాండెన్స్ తరగతులను నడుపుతారు. ఈ నెల 27న సాయంకాలం 6 గంటలకు అలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉర్దూ అకాడమీ కార్యదర్శి శ్రీ చంద్రశ్రీ వాస్తవ ప్రారంభోత్సవం చేస్తారు

శ్రీ ఆర్. మౌలి అధ్యక్షత వహిస్తారు.



ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ రుధిరోద్గారినామ సం. కార్తీక బ. చవితి: గురువారం

1983వ సం. నవంబరు 24 గురువారం, బ. చవితి : వ. 11.49, పున : ర. 12.40, వర్జ్యం : వ. 1.20 మొదలు 2.51 వరకు.

1983వ సం. నవంబరు 25 శుక్రవారం, శుక్ర బ. పంచమి : వ. 7.44. పున్య : ర. 11.14, వర్జ్యం: వ. 8.12 మొదలు 9.42 వరకు.

ఒడలేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
[మహాభారతము]

శ్రీ రుధిరోద్గారినామ సం. కార్తీక బ. చవితి: గురువారం

ఊహాకల్పనలు

కీ. శే. లియోనిడ్ బ్రెజ్నేవ్ కుమారుడు శ్రీ యూరీ బ్రెజ్నేవ్ సోవియెట్ యూనియన్ ప్రభుత్వంలో ఒక ఉపమంత్రిగా ఉంటున్నారు. ఆయన ఇటీవలే ఎప్పుడో తమదేశం అధ్యక్షుడు, కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శీ, సేనాధిపతీఅయిన శ్రీ ఆండ్రొపోవ్‌ని తుపాకీతో కాల్చారని ఒక బ్రిటిషు పత్రికలోపడిన వార్త విపరించింది. కొంతకాలంగా శ్రీ ఆండ్రొపోవ్ విదేశీ పత్రికల విలేఖరులకు కనిపించటంలేదు. అంతేకాకుండా ఆయన తమ ప్రభుత్వానికి సంబంధించిన ముఖ్యమయిన సమావేశాలు లేదా ప్రదర్శనలలో సయితం కనిపించటంలేదు. అనారోగ్యమే ఈ గైర్‌హాజర్‌లకి కారణం అని కొందరూ ఊహాకల్పనలు చేశారు. వీరి ఊహలకి తోడుగా ఒకవదంతి వచ్చింది. ఇది నిజమో, కాదో చెప్పటం ఎలాగ? అమెరికాసంయుక్త రాష్ట్రాలలో కాని, భారతదేశంలో కాని, బ్రిటన్‌లోకాని ఒక పెద్ద పదవిలో ఉన్నవ్యక్తికి సంబంధించిన వార్త లన్నిటికీ కావలిసినంత ప్రాముఖ్యం ఉంటుంది. ఇక అటువంటివ్యక్తి బాగా జబ్బుపడినా, హత్యాప్రయత్నానికి గురిఅయినా ప్రచారానికి అసలే కొదువ ఉండదు. సోవియెట్ యూనియన్‌లో, చీనాలో పరిస్థితులు కొంచెం వేరుగా ఉంటాయి. అన్నిరకాల పరిణామాలని చాలావరకు బయటి వారు ఊహించి తెలుసుకోవటానికి ప్రయత్నించవలసినదే. కీ. శే. బ్రెజ్నేవ్ ఆరోగ్యం బాగా ఉండేదికాదని, ఎందరో అనుకునేవారు. ఆయన విదేశాలకి వెళ్ళినప్పుడు ఆ దేశాల ప్రభుత్వాలకి రష్యా ప్రభుత్వంవారు అడిగిన కోరికలని ఎలాగో తెలుసుకుని వార్తాపత్రికలో ఆయన ఆరోగ్యం బాగాలేదని వివరించేవారు. అయనని చూడటానికి ఒకసారి పశ్చిమ జర్మనీనుంచి ఒక దంతవైద్యుడు రహస్యంగా వెళ్లాడుట. ఆయన ఒక విదేశం వెళ్ళినప్పుడు ఆయనరాత్రి పూటల కూర్చోవటానికి ఒకరకం కుర్చీ కావాలని సోవియెట్ అధికారులు చెప్పారుట, ఇక రష్యాలోనే ఆయన మామూలు వైద్యులనే కాకుండా మానసిక శక్తులద్వారా చికిత్స చేసేవారినీ సంప్రదించారుట. ఈ రకం వార్తలని రష్యాలో అధికారులు ఖండించటం కాని, ధ్రువపరచటం కాని చెయ్యరు కనుక సందేహాలు సందేహాలుగానే మిగిలిపోతూ ఉంటాయి. ఇంతకీ శ్రీ యూరీ బ్రెజ్నేవ్ తుపాకీ పేల్చినది ఎక్కడ? క్రెమ్లిన్ లోపలే అని బ్రిటిషుపత్రిక అంటోంది. ఈ విధంగా క్రెమ్లిన్ లోపల తుపాకీ పేల్చిన ప్రముఖులు ఇంకెవరయినా ఉన్నారా? కీ.శే. నికిటాక్రుశ్చేవ్ తుపాకీతో అప్పటి రష్యా రహస్య రక్షణ (పోలీసు) శాఖ అధిపతి కీ. శే చెరియాని కాల్చి చంపివేశారని కొన్ని వార్తలు తెలిపాయి. ఈ వార్తల ఖండనలు వెలువడినట్లు తోచదు. ఒకప్పుడు సోవియెట్ యూనియన్‌లో అద్వితీయంగా ఆరాధించబడిన కీ. శే. జోసెఫ్ స్టాలిన్ పేరు కూడా ఆ దేశపు పత్రికలు మొదలయినవాటిలో కనపడదు. ఇటువంటి పరిస్థితులలో శ్రీ ఆండ్రోపోవ్‌ని ఆయన మంత్రివర్గానికే చెందిన ఒకరు క్రెమ్లిన్ లోపల తుపాకీతో నిజంగానే కాల్చారంటే దానితాలూకు వార్త అక్కడి సమాచార సాధనాలలో వెల్లడి కాగలదా ? అయితే, పాశ్చాత్యదేశాలలో లాగ అభిప్రాయప్రకటనకి స్వేచ్ఛలేని రాజ్యాలలో పెద్ద విశేషం ఏది జరిగినా కనీసం కొంతకాలంపాటు అది రహస్యంగానే ఉండిపోతుంది. శ్రీ ఆండ్రోపోవ్ క్షేమ సమాచారాన్ని గురించి తెలుసుకోవాలని ఆదుర్దాపడేవారికి ఇదంతా అసంతృప్తికరంగా ఉంటుంది.

అవినీతి నిలయమైన కొత్తపేట పోస్టాఫీసు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు నవంబరు 23 : కొత్తపేట లోని ప్రధాన తపాలా కార్యాలయం అవినీతి పరులకు నిలయంగా మారి పోయిందని పలు అవకతవకలు జరుగుతున్నట్లు నిజాలీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీకర్నూపు కోటయ్య ఒక ప్రకటనలో ఆరోపించారు. స్కూటర్లు కొనుగోలుకై డిపాజిట్ వెల్లించడానికి ప్రజలు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని మీనాలాల చెల్లించినవారని పలుసార్లు త్రిప్పుతున్నారని ఆయన విమర్శించారు.

పేపింగ్స్ సర్టిఫికేట్లను కాల పరిమితి దాటిన పిదప మారిన ఎడ్డీ రేటు ఇవ్వకుండా పాత ఎడ్డీనే యిస్తూ అదనపు సొమ్మును ఉద్యోగులు స్వాహాచేస్తున్నారనిలయం. పేర్కొనారు. డిపాజిట్ల కాలపరిమితి దాటినా డబ్బు చెల్లించడంలో జాప్యం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఏజంట్ల ద్వారా కొనబడినట్లు చెప్పబడుతున్న సర్టిఫికేట్లన్నీ వారిద్వారా కొనబడినవి కావని ఇందులో మోసం జరుగుతున్నదని శ్రీకోటయ్య అన్నారు. ఖాతాదారులు చనిపోతే వారి వారసులకు అమొత్తం ఇవ్వడంలో రీత్రి జాప్యానికి కారణం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తగిన విచారణ జరిపి అవినీతి పర ఉద్యోగులపై చర్యలు తీసికొని ప్రజలలో తపాలా శాఖపట్ల విశ్వాసం నన్నగిల్లకుండా చూడాలని శ్రీ కోటయ్య ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

సాంఘిక సేవకుల పేరుతో కొత్త దనిక వర్గం

1952 ఏప్రిల్ 17వ, తేదీన ఎన్నికయిన మన పార్లమెంటు ద్వారా పరిపాలన ప్రారంభమైంది. 30 సంవత్సరాలు గడిచిపోయాయి. మన రాజ్యాంగ వ్యవస్థలో 4 హంశంలో ప్రభుత్వం అనుసరించవలసిన సూత్రాలు వివరించబడ్డాయి. వాటిప్రకారం 17వ నిబంధనలో "యీ సూత్రాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలువిధిగా అనుసరించాలి" అని కూడా చెప్పబడింది. వీటినే డైరెక్టివ్ ప్రిన్స్‌పుల్స్ అన్నారు. (మార్గదర్శక సూత్రాలు) ఇవి 38 నుండి 49 హంశం వరకూ వివరించబడినాయి. వీటి ప్రకారం ప్రజల సాంఘిక సంక్షేమాన్ని, సంఘంలో మొత్తం జనాభాకు అందేట్లు ఆస్థులయాజమాన్యాన్ని దాని ఫలితాలను అజమాయిషీచేసి సమానంగా అందించను. అస్థి— ఉత్పత్తి సాధనాల కేంద్రీకరణను అరికట్టాలి. పనికిహక్కు. బ్రతకడానికి తగిన కూలీరేటు. అందరికీ తగినంతపని, పిల్లల సంక్షేమం. నిర్బంధ విద్య మొదలైనవి విధిగా చేపట్టాలి" అని రాజ్యాంగ చట్టంలో పొందుపరచారు. రాజ్యాంగచట్టం 42 వ హంశమును సవరించి 'సోషలిజం' ధ్యేయమనే మాటను కూడా ఇరికించారు. జమీన్‌దారీ విధానం రద్దయింది. భూసంస్కరణలు అమలుజరిగాయి. బ్యాంకులు, ఇన్‌స్యూరెన్సు కంపెనీలు ప్రభుత్వస్వాధీనమయినాయి. ఇంతకన్నా మీకు కావలసిందేముంది అని రాజకీయనాయకులు— పెద్దమనుషులు జీతం క్రింద సంపాదించే పైతరగతి ప్రభుత్వ ఉద్యోగి అంటాడు.

కాని వాస్తవం ఏమిటి ? ప్రపంచంలో నివసించే కోటివారిలో (చైనాను మినహాయించి) 50శాతం ఇండియాలో వున్నారు. పాలకు 66 అక్షరమంది దీనదారిద్రసంఖ్యకు చేరుతున్నారని ప్రభుత్వలెక్కలే చెల్లడిస్తాయి. అంటు రోగాలతో— బాలిబాలని తిండితో బ్రతికే ప్రపంచశ్రీలలో దాదాపు అర్ధభాగం ఇండియాలో వున్నారు. వీరికి పుష్టే సంతానం రానున్న కాలంలో మహా దారుణమైన మనుషులుగా వుంటారు. దీని అంతటితోపాటు విదేశాలకు మన దేశం ఇవ్వవలసిన అప్పు తలతిరిగేలా మొత్తం 16,000 కోట్ల రూపాయలకు దాటింది. యీ సంఖ్యతో పోటీపడ్డట్టు నీదరికరేఖకు దిగువనున్నవారిసంఖ్య 35కోట్లు అయింది. యీ చిత్రణ క్లుప్తీకరణ మాత్రమే. స్వాతంత్రం తర్వాత ఇంత అధ్వాన్నపరిస్థితికి 40 సంవత్సరాలలోనే దేశం చేరుతుందని మన రాజ్యాంగనిర్మాతలుహూహించి వుండరు

యీ పరిస్థితిని ఎందుకని మన పార్లమెంటు మార్చలేకపోతూంది ? అధికార పక్షంమధ్యన— ప్రతిపక్షాలమధ్యన పార్లమెంటు ఎందుకూ పనికిరాని సాదనగాతయారవుతూంది. రాజకీయ నీడలోనడిచే బ్రిటిష్ పార్లమెంటుసభ్యులు, తుదకు మంత్రులు అనైతిక ప్రవర్తనకు, అధికార దుర్వినియోగంతో ధనసంపాదనకు పాల్పడినందుకు క్షణాలలో అధికారాన్నికోల్పోయినారు. కాని ఇండియాలో ఎంతఅధికార దుర్వినియోగంతో ఎంత ధనార్జనచెయ్యగలిగో అంత గొప్ప నాయకుడవుతాడు. చట్టాన్నిధిక్కరించి ఎంతమందిని వివాహం చేసుకొన్నా, వుంచుకొన్నా అతడిని మగ వీరుడుగా గుర్తిస్తారు. మన పార్లమెంటు, అసంబ్లీలు యీనీతికి దిగజారాయి. నెత్తుల రిజం ప్రభుత్వ ఆదరణమాత్రమని పాలకులు ఇండస్ట్రలిస్టులకి అరుస్తారు. కాని మొక్కనిదేవుడు, ఎక్కనిగుడి, పొగడని మతం అంటూ మిగల్చరు.

అల్లిని పార్లమెంటరీవ్యవస్థశవ్వనికాడు నేటికి అనుభవంలో తేలిన మెరుగైన వ్యవస్థ పార్లమెంటరీవద్దతే. ఏ పద్ధతయినా మనుషులు నిర్వహించేదే. మనుషులు వికృతులయినప్పుడు వారి చేతుల్లోపడిన ఏ వ్యవస్థా ప్రజాక్షేమాన్ని కాపాడలేదు. రాజకీయపార్టీలు నైతిక, సిద్ధాంత, కార్యక్రమశక్తిఆధారమే పార్లమెంటుబలం. కాని ఇండియాలో రాజకీయ జీవితం— పార్టీలు తుదకు అధికారమే అంత్య ఆదర్శంగా పెట్టుకొనడంతో పార్టీలు ఆయారాం— గయరాం పార్టీలయి, ఎన్నికల్లో డబ్బు విపాదగామారి దాని ఫలితంగా మన పార్లమెంటుసంఘంలో కొద్దిమంది ప్రయోజన సాధనగా మారిపోతూంది. ప్రభుత్వం అవినీతిని అదుపుచెయ్యడం బయటపెట్టడం ప్రతిపక్షాలవిధి. దురదృష్టం భారతదేశ ప్రతిపక్షాలు లెక్కలేనన్నయినాయి. భావ సమైక్యత శూన్యం. యీ కారణంగా అధికారపార్టీ ఎన్నిపాపాలు చేసినా ప్రజలు పట్టించుకోక తుదకు అధికారదుర్వినియోగులైన నాయకుల వ్యక్తి ఆరాధనే రాజకీయం కావడం జరుగుతూంది. అమెరికాలోనిక్సన్ వుద్వాసన, జపాన్‌లో తనాకాను వదిలించుకొన్నారు ప్రజలు. కాని అంతకన్నా ఘోరమైన అధికారవేరాలు చేసినవారి సంగతి ఇండియాలో ఎట్లావుందో చెప్ప నక్కరలేదు.

యీ క్రమంలో పార్లమెంటు స్వరూపం కూడా మారిపోతూంది. ప్రదమ పార్లమెంటు ఎన్నికలనుండి అరవ ఎన్నికల వరకూ జరిగినమార్పు దీనిని సూచిస్తుంది. మొదటి పార్లమెంటు భూస్వామ్యవర్గాలు 22.4% శాతం. అరవఎన్నికలో ఇది 36.0%శాతం. మొదటి పార్లమెంటులో బాయర్లు ఇతర వేదాబివర్గాలు 35.6% శాతం. ఇప్పుడది 23.4%కాలానికి జారింది దీనికితోడు సాంఘిక సేవకులనేపేరుతో కొత్తధనికవర్గం రాజకీయంగా తలఎత్తింది. దీనిసంఖ్య 20 శాతం పార్లమెంటు, అసంబ్లీలలోవుంది. యీ వర్గమే మనకు విమానాల్లో, వినోదహోటళ్ళలో రాత్రి నగ్న శరీరాల నృత్యగుహల్లో. అరిదయిన బారుల్లో కనుపిస్తారు. వీరే నేటి రాజ్యాంగ వ్యవస్థను నడిపిస్తున్నట్లు కనుపిస్తుంది, యీ క్రమంలోనడిచిన పార్లమెంటు సమావేశాలుకూడా తుదించబడు తున్నాయి. 1973లో 1205గంటలు, 1974లో1198గంటలు పార్లమెంటునడిచింది. 1975కు అది 68 రోజులే కూర్చుంది. యీ పరిస్థితిమారి పార్లమెంటుప్రజలకు నిజమైన ప్రతినిధిగా పనిచెయ్యాలంటే, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ప్రజలు అర్థంచేసుకోవాలి. అది జరగాలంటే ముందు రాజకీయపార్టీలు మరమ్మత్తు కావాలి.

— జి. పి. కొండయ్య

దినఫలం

24-11-1983 గురువారం

శక సం. 1905 — మార్గశీర్ష-శి

* మేషం : మిత్రుల మూలాన లాభదాయక దినం. వస్తు సేకరణకు అనుకూల దినం. క్రయవిక్రయాలు కూలత గల దినం.
* వృషభం : మాటకు విలువ పెరగటం, సంఘంలో పేరు ప్రతిష్టలు అధికమయ్యే మార్గం ఏర్పడటం, చేసిన ఉద్యోగ యత్నంలో అనుకూల వార్త వినటంసంభవం.
* మిధునం : మీకో వ్యాపార రీత్యా పోటీపడే వారుంటారు. బండు విరోధానికి కూడా అవకాశమున్నది జాగ్రత్త! పది మందిలో మీకుమన్నన లభిస్తుంది.
* కర్కాటకం : గ్రామంలో పలుకుబడి అధికమవుతుంది. రాజకీయంగా మీకు మేలు చేకూరనున్నది. అవసరాలకు తగినంత ద్రవ్యం చేతికి అందే మార్గమున్నది.
* సింహం : చాల కాలంగా పరిష్కారం కాని ఒకానొక విషయం, ఈ దినం పరిష్కరింపబడగలదు. చేతికి అందని ధనం నిక్కచ్చిగా ఈ దినం అందుతుంది.
* కన్య : ప్రయాణానుకూలత గల దినం. అందు మీద ధనలబ్ధికి అవకాశం ఉంటుంది. అధికారుల వలన మీకు మేలు సంభవం.
* తుల : క్రయ విక్రయాలలో లాభదాయకం. ఉత్తముల స్నేహం లభిస్తుంది. శుభకార్య ప్రస్తావనలుంటాయి కూడ.
* వృశ్చికం : వస్తు వాహన సేకరణకు అవకాశం గల దినం. బాగా దెబ్బ తిన్న గృహాన్ని గాని,పొలాన్ని గాని బాగు చేసికోవాలని తాపత్రయం కనిపిస్తుంది.
* ధనుస్సు : పత్రికా ప్రకటనయందు గాని గ్రంథ విక్రయ సంబంధంగా గాని మీకు మేలు చేకూరనున్నది. సభా కార్యక్రమంలో మీ శ్రద్ధకు ఆదరణ లభిస్తుంది.
* మకరం : వ్యాపార రీత్యా ఉత్తమ ఫలదాయక దినం. ధనాదాయమున్నది. శుభ సంబంధ కార్యక్రమంలో చొరవ ఏర్పడుతుంది.
* కుంభం : వస్తు సేకరణకు, క్రయ విక్రయాలకు నిలిచిన డబ్బు వసూలు చేసికొనుటకు అనుకూల దినం. గ్రామ పెద్దరికం ఏర్పడి తద్వారా లాభదాయక దినం.
* మీనం : అన్ని విధాలా మేలైన దినం. ఆదాయం గల దినం. సాయం కాలానికి ఒకానొక విషయంలో అనుకూలత సాధింప గలరు. క్రయ విక్రయ లాభం చేకూరుతుంది గ్రహించండి.

విద్వాన్‌కోట సత్యరంగయ్యశాస్త్రి

తృతీయ ప్రపంచ హిందీ మహాసభలలో : సన్మానించబడ్డ-తెలుగువారు

అక్టోబరు 28 నుండి 30వ తేదీ వరకు ఢిల్లీలో జరిగిన తృతీయ ప్రపంచ హిందీ మహాసభల సందర్భంగా హిందీ భాషా సాహిత్యాల వ్యాప్తికి ఇతోధికమైన సేవచేసిన ఇరవై మూడు మంది దేశ విదేశ సాహిత్యకారులకు సన్మానం చేసారు. విదేశాంగమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షులుగా డా. విజయేంద్రస్నాతక్ కార్యదర్శిగా, శ్రీఉమాశంకరజోషి, డా. ప్రభాకరమాచవే, శ్రీ మధుకరరావు చౌదరి, శ్రీ సుధాకరపాండే, శ్రీ శ్రీకాంతవర్మ, శ్రీ గోపాలశర్మ ప్రభృతులు, సభ్యులుగా వున్న సంఘ మొకటి సన్మానించవలసిన సాహిత్యకారులను ఎంపిక చేసింది. హిందీ భాషా సాహిత్యాలు వ్యాప్తిలో అనితరమైన కృషి చేసి, సన్మానింపబడిన సాహిత్యకారులలో తెలుగువాడైన శ్రీ బాలశవురిరెడ్డి ఒకరు కావటం మనకందరకు గర్వకారణం.

తెలుగు సాహితీ సౌరభాలను హిందీ భాష ద్వారా ఆసేతు హిమాచలపర్యంతము వ్యాప్తి చేస్తున్న ఆంధ్రులలో అగ్రగణ్యులు శ్రీ బాలశవురిరెడ్డి. మాతృభాష తెలుగు నుండి హిందీలోనికి, హిందీ నుండి తెలుగుకు అసంఖ్యాకములైన రచనలను అనువదించుటయే కాక రెండు భాషలలోనూ మవులికమైన సాహిత్యాన్ని గత మూడున్నర దశాబ్దాలుగా సృజియిస్తున్న నిరంతర సాహితీ కృషీవలుడు శ్రీ బాలశవురిరెడ్డి.

కడప జిల్లాలోని గొల్లలగూడూరు గ్రామంలో 55 సంవత్సరాల క్రితం జన్మించారు శ్రీ రెడ్డి. వారణాసిలోనూ, ప్రయాగలోను విద్యాభ్యాసం చేసిన శ్రీ బాలశవురిరెడ్డి సాహిత్యరత్న, సాహిత్యాలంకార్ డిగ్రీలను పొందారు. తదువరి అనేక సంవత్సరముల పాటు దక్షిణ భారత హిందీ ప్రచారసభ మద్రాసులో పని చేసిన శ్రీ రెడ్డి ప్రస్తుతం మద్రాసు నుండి వెలువడుతున్న చందమామ (హిందీ) సంపాదకులుగా పని చేస్తున్నారు.

వుంఖాను వుంఖాలుగా వెలువడిన విమర్శనా గ్రంథాలు, నవలలు, నాటకాలు, కథలు అనువాదాలు శ్రీ రెడ్డి చేసిన సాహితీ కృషికి నజీవతార్కాణాలు. తెలుగుభాష, సంస్కృత సాహిత్యాలను మథించి పంచామృత్, ఆంధ్ర భారతి, తెలుగు సాహిత్య కా ఇతిహాస్, తెలుగు సాహిత్యకే నిర్మాత మున్నగు గ్రంథాలను వెలువరించారు. ఈ గ్రంథాల ద్వారా తెలుగు కవుల కవితా ప్రాభవాన్ని, తెలుగువారి సాంస్కృతిక గరిమను, ఆంధ్రప్రదేశ్ భవుగోళిక స్వరూప స్వభావాలను, తెలుగు వారి చరిత్రను రాజనైతిక, ధార్మిక క్షేత్రాలలో తెలుగు వారి శేముషి దురంధరతను అద్భుతంగా విశ్లేషించి, హిందీప్రాంతీయులకు అందించారు.

హిందీ నవలా క్షేత్రంలో హిందీ వారితో సమానమైన ప్రతిభను ప్రదర్శించిన తెలుగువాడు శ్రీ బాలశవురిరెడ్డి. ఆయన సుమారు 15 పైగా నవలలు వ్రాసారు. వీటిలో జిందగీ కే రాహో, భగ్నసేమాయే, స్వప్న అవుర్ సత్య, ధరత్ మేరీ మా, ప్రొఫెసర్ లకుమా, శబరీ మొదలగునవి యావద్భారత దేశంలో అంతులేని ఆదరణను పొందాయి.

తెలుగుకే శ్రేష్ఠ కవనియా, తెలుగు కే ఉత్కృష్ట కవనియా, తెలుగు కే బెస్ట్ కవనియా, అటుకే ఆం మూ అనే కథా సంకలనాలలో శ్రీ రెడ్డి హిందీలోనికి అనువదించిన ప్రసిద్ధ తెలుగు కథలు వంద దాకా వున్నాయి.

శ్రీ నార్ల వెంకటేశ్వరరావు గారి 'క్రొత్త గడ్డ' అను నాటికల సంకలనాన్ని 'సంఘర్ధరత్' అనే పేరుతోను, నోరి నరసింహశాస్త్రిగారి 'రుద్రమదేవి' ని హిందీలోకి అనువదించారు శ్రీ రెడ్డి. బాల సాహిత్యానికి సంబంధించి సైతం శ్రీ రెడ్డి గ్రంథాలను వెలువరించారు. ఆంధ్రకే మహోపురుష్, ఆంధ్రకే లోక కథ మే వీటిలో విశేష గౌరవాన్ని పొందాయి. శ్రీ రెడ్డి హిందీ నుండి తెలుగులోనికి సైతం ఎన్నో గ్రంథాలను అనువదించారు. వీటిలో కిశోర్ సాహూ రచించిన వర్దే కే పీచే (తెరవెనుక) అనే నవల డా. శాంతికుమార్ వానకీరావ్‌వ్యాస్ రచించిన 'రామాయణ కాల్ మే భారత్‌యి సంస్కృతి' ప్రముఖమైనవి. తెలుగులో సైతం ఆయన కొన్ని మవులికమైన రచనలను చేసారు. వాటిలో జీవన సూత్రము, 'ఆదర్శపుటంచులు' అనే నవలలు ప్రముఖమైనవి. వీరి తెలుగు రచనలు తమిళ, గుజరాతీ, మరాటీ భాషలలోనికి అనువదింపబడ్డాయి.

ఆకాశవాణి నుండి వివిధ విషయాలపై శ్రీ రెడ్డి చేసిన అసంఖ్యాకములైన ప్రసంగాలు ప్రసారితమయ్యాయి. తెలుగు భాషకు భావాత్మక సమైక్యతను శ్రీ రెడ్డి చేసిన సేవలను ప్రశంసించి పుష్పగిరి పీఠాధిపతులైన జగద్గురు శారదా మవులేశ్వర స్వాములవారు శ్రీ రెడ్డిని 'వాగ్మేయరత్నాకర' అను బిరుదుతో సత్కరించారు.

ఆయన చేసిన సాహిత్య సేవకు తార్కాణంగా ఆయన ఎన్నో బిరుదులను, సత్కారాలను పొందారు. భారత ప్రభుత్వంవారు, ఉత్తరప్రదేశ్, బీహార్ ప్రభుత్వాలు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారిచే శ్రీ రెడ్డి సత్కారాలను పొందారు. కేంద్ర ప్రభుత్వపు వివిధ మంత్రిత్వశాఖల హిందీ సలహా సంఘాలలో శ్రీ రెడ్డి సభ్యులుగావున్నారు. శ్రీ రెడ్డి సాహిత్యంపై బెంగుళూరు, ఉస్మానియా విశ్వవిద్యాలయాల హిందీ విభాగాలలోను, దక్షిణ భారత హిందీ ప్రచార సభ స్నాతకోత్తర విభాగంలోనూ పరిశోధనలు జరుగుతున్నాయి.

శ్రీ బాలశవురిరెడ్డి మరిన్ని గ్రంథాలను వెలువరించి విశ్వవ్యాప్తమైన కీర్తి వార్జించగలరని ఆశిద్దాం.

—యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

తేఖయ

జ్యోతిషశాస్త్రము—వాతావరణము

అయ్యా, ది.25-10-83వ తేదీ పత్రికలో విజయమారు (నెల్లూరు)నుండి ఎ. యల్. యన్. మూర్తిగారు జ్యోతిషశాస్త్ర వాతావరణ హెచ్చరిక అనే లేఖలో 24-10-83 నుండి 31-10-83 వరకు వాతావరణ మార్పులు గురించి ప్రకృతియందు విపరీతమైన మార్పులు కిలుగుటకు మిక్కుటముగా వున్నవనియు, 4-11-83న వాతావరణ క్యూరత్వము, ప్రకృతి వైపరీత్యములకు అత్యధిక అవకాశమున్నట్లు. దాని ప్రభావము మద్రాసు—కాకినాడ మధ్య ప్రాంతములపై అధికముగా వుండవచ్చునని వ్రాశారు. చాలా బాగుంది ఈ హెచ్చరిక, అయితే ఏమి జరిగింది అని ఆలోచిస్తే ఏమీ జరుగలేదు. పైగా వాతావరణం చాలా బాగుంది. వాతావరణ కేంద్రము వారు (విశాఖపట్నం లేక మద్రాసు) ఏమియ హెచ్చరిక చేయలేదు. కనీసం దీపావళికైన వర్షము (మునురు) ఏమాత్రం పడలేదు. ఆఖరుకు మబ్బు కూడా పేయలేదు. మరెందుకండీ జ్యోతిష శాస్త్ర హెచ్చరికలు. అయన గారి లేఖలో వ్రాసినట్లు జరిగుంటే దివి తాలూకాలో జరిగిన తుఫాను నష్టమును మించి వుండేది మద్రాసు—కాకినాడల మధ్య జరిగే అసలు నష్టము. దివితాలూకాలో సంభవించిన తుఫాను గురించి ముందుగా ఏ జ్యోతిష శాస్త్రజ్ఞుడు హెచ్చరించ లేకపోయాడు. కావున, అటువంటి హెచ్చరికలు, గ్రహాలు ఎటువంటి వైపరీత్యములు కలుగజేయవని ప్రజలు గ్రహింతురు గాక.

"అయినా మంత్రాలకు చింతకాయలు రాలుతాయటండీ!"

వి. వై. దాస్, డోర్ నెం. 48-4-16, జగన్నాయకపూర్, కాకినాడ-2.

"మిగిలింది"

అయ్యా, తుఫాన్ వరద బాధితులకు ఎస్టీ. ఆర్. విరాళం యివ్వడం లేదంటే తెలుగుదేశం ప్రజలు అలోచించవలసిందే. తన ఆస్తిని తెనుగు ప్రజలకు యిచ్చినట్టు నా దగ్గర ఏమి వున్నది బూడిద తప్ప అని పలుకుచున్నారు. ఆత్మత్యాగము చేసికొనిన తరువాత మిగిలింది బూడిద కదా!

ఇందిరాగాంధీ వంశమువారు కొంత మేరకు దేశానికి తమ ఆస్తి దానం చేశారు. కాని ఎన్టీఆర్ మాత్రం తన ఆస్తిని పూర్తిగా తన కుటుంబమునకు అప్పగించారు.

కొరగింబల వెంకటరావు, లక్ష్మీదేవి పేట, చోడవరం (విశాఖ).

అవశ్యకత

అయ్యా, "నవంబరు 1 నుండి సబ్సిడీ బియ్యం కోటా" తగ్గింపుచూచి పేద, మధ్య తరగతి కుటుంబీకులు సంకటస్థితిలో పడ్డారు. యీ పరిస్థితి వరదలు రాకముందే కోటా బియ్యం తగ్గించవచ్చునని ఊహాగానములు చెలరేగినవి. నవంబరు 14న ప్రారంభించిన మధ్యాహ్నభోజన పథకములు మూడు మాసములు గడవక ముందే అనేక మార్పులు వచ్చినవి. క్రమేపీ రొట్టె, పాలు వగైరాలు ఇచ్చే పథకములు కొద్ది నెలలు, ఆ తరువాత షెడ్యూల్డు కులముల వారికి ఏర్పాటు చేసి చివరకు నాస్తి అయినది. కిలో 2 రూపాయలు పథకము ఎంతవరకు అమలు చేయగల్గునది అడుగడుగునా అనుమానాస్పదమే.

అరుపచ్చ—పసుపురంగు కార్డులు రెండుగా విభజించి కోటా బియ్యం అకుపచ్చ కార్డుకు ఇచ్చుట, వగైరాల వలన మధ్యతరగతి వారు నానాఅవస్థలకు గురి అగుచున్నారు. ఇప్పటికైనా రెండు రకముల ధరలు నిర్ణయమును విరమించుకొని అందరికీ ఒకే ధర ప్రకారము వినిమయ దారులకు సహాయపడగలరని ఆశించుటలో తప్పులేదు. వరదల తాకిడికి మధ్యతరగతి వారు, పేదవారు అనే తారతమ్యమును గమనించక మధ్య తరగతి వారికి కూడ ప్రభుత్వము సహాయము చేయ పలసిన అవశ్యకత ఎంతైనా వున్నది.

రాయప్రోలు లక్ష్మణమూర్తి, సెక్రటరీ, శ్రీకోదండ రామభక్త సమాజం, రావిమెట్ల, వయా నిడదవోలు (పగోజి).

అభినందనలు

అయ్యా, ఆంధ్రప్రదేశ్ వరద బాధితుల సహాయ నిధికి సినీ పరిశ్రమలో తన మొదటి విరాళాన్ని ఒక లక్ష రూపాయలు ప్రకటించి మరల తమ పద్మాలయా స్టూడియో పేరున మరొక పాతిక వేలు రూపాయల విరాళాన్ని యిచ్చిన సూపర్ స్టార్ కృష్ణ గారికి, లక్ష ఐదు వేల రూపాయల విరాళాన్నిచ్చిన రెబల్ స్టార్ కృష్ణంరాజు గారికి, లక్ష రూపాయిలు విరాళాన్ని ప్రకటించిన రెడ్ స్టార్ మాదాల రంగారావు గార్లకు నా హృదయ పూర్వక అభినందనలు.

కర్రి సన్యాసిరావు, అకివీడు—534 235.

రవిశాస్త్రికి అభినందనలు

అయ్యా, బరోడాలో భారత — వెస్టిండీస్ జట్ల మధ్య జరిగిన ఒక రోజు అంతర్జాతీయ క్రికెట్‌మ్యాచ్‌లో మన జట్టు ఓడిపోయినప్పటికీ మన జట్టులోని స్పిన్నరు రవిశాస్త్రి ఆటను శ్రద్ధతో అద్భుతంగా అడి 65 పరుగులు చేయడం విశేషం. రవిశాస్త్రికి నా అభినందనలు.

జె. శ్రీగిరిజా మనోహర్, 11-5-16, నాళం వారి వీధి, బాపట్ల—522101.

ఆనందం

అయ్యా, శ్రీ శోభన్ బాబు 25,000 రూపాలు వరదబాధితులకు విరాళంఇచ్చినది చూసి నా మనసెంతో అనందమయమయినది.

జి. శేఖర్, గాంధీ రోడ్, తిరుపతి.

విచారకరము

అయ్యా, రాష్ట్రపతి పాలన అమలులో వున్న లూధియానా సివిల్ లైన్సు లోని దుర్గాదేవి ఆలయంలో బాంబు ప్రయోగము విచారకరము. భారతీయ జీవన స్రవంతిలో పవిత్రంగా భావించే దేవాలయాలలో యిటువంటి దుర్ఘటనలు జరుగకుండా ప్రభుత్వం గట్టి చర్య తీసుకోవాలి. ఏదో అంతులేని అంతు దొరకని కుట్రతోదేశంలో అదృశ్య శక్తులు పని చేస్తున్నాయని ప్రతి భారతీయుడు గుర్తించాలి.

నెల్లూరు కృష్ణారావు, బాపట్లా—522221.

యుద్ధకాండ

61 వ సర్గ

తతో రామో మహాతేజా
ధనురాదాయ వీర్యవాన్
కిరీటనం మహాకాయం
కుంభకర్ణం దదర్శ హ 1

సడగొండల్లాటి చండ శరీరులు వానర వీరులు పరుగు పరుగున వచ్చి శరణు అనే సరికి జీవలోక శరణ్యుడు రాముడు విల్లందుకుని ముందుకి చూశాడు. కిరీటధారి, మహాకాయుడు కుంభకర్ణుడు కనిపించాడు.

తం దృష్ట్వా రాక్షసశ్రేష్ఠం
పర్వతాకార దర్శనం
క్రమమాణ మివాకాశం
పురా నారాయణం ప్రభుమ్ 2

సతోయాంబుద సంకాశం
కాంచనాంగద భూషణం
దృష్ట్వా పునః ప్రదుద్రావ
వానరాణాం మహాచమూః 3

చూడడానికి ఒక పెద్ద కొండలాగా ఉంది ఆకారం, ఆనాడు ఆకాశాన్ని ఆక్రమించిన త్రివిక్రముడా అన్నట్టు అంతఎత్తు, నీటిమబ్బులాగా నీల దేహచ్ఛాయ, ఆ దేహం మీద మెరుపుల్లాగా పలు విధాలైన బంగారు నగలు— అలాటి విగ్రహాన్ని చూసి వానర సైన్యం బెదిరి చెదిరి పరుగెత్త సాగింది.

విద్యుతాం వాహినీం దృష్ట్వా
వర్ధమానం చ రాక్షసం
సవిస్మిత మిదం రామో
విభీషణముపాచహ 4

కండ బలముతో నిండ

భద్రాచలం పేపర్‌బోర్డ్స్ మిల్లు: ఏటా 50 వేల టన్నుల ఉత్పత్తి

భద్రాచలం, నవంబరు 23: ఇక్కడకు 3కి.మీ. దూరమున్న సారపాక గ్రామము వద్ద 1978 నం.న సుమారు 500 ఎకరముల విస్తీర్ణములో ప్రముఖ పారిశ్రామిక వేత్తల ఆధ్వరంలో సుమారు 100 కోట్ల వ్యయంతో భద్రాచలం పేపరు బోర్డు పేట కాగితం పరిశ్రమ వెలకొల్పి... భద్రాచలం పేపర్ బోర్డు వెలకొల్పే నాటికి భద్రాచలం పరిధిలో -- ఏజన్సీ పరిధిలో... భావింపబడేది. ప్రస్తుతం ప్రస్తుత పారిశ్రామిక పరిధిలో ప్రపంచ... ఉత్పత్తి పొందింది. ఈ కాగితం మిల్లు... ప్రాంతములో పుడుట వలన సారపాక పట్టు ప్రక్కల 10 గ్రామాల బలహీన వర్గాల వారికి, వ్యవసాయ కార్మికులకు నిత్యమూ ఏదో ఒక రకమైన పని ఫ్యాక్టరీలందు గాని మిల్లుకు వుండి సరుకు ఉత్పత్తి కొరకు అడవులందు కలప నరికి లాట్లు పెట్టి రవాణా చేయుటకు సులభతరమైన పనులు చేయుటకు విద్యార్హత లేకుండా స్త్రీ పురుషులకు పనులు చేయుటకు సులభతర పనులు కల్పించి లేబర్ యాక్టు ప్రకారం వేతనములు కాంట్రాక్టుపనుండి వారికి లభించుచున్నట్లు ఫాక్టరీ అధికారులు కృషి చేసినారు.

ఈ పేపర్ మిల్లునందు 6000 మంది వివిధ శాఖలకు చెందిన వేజెస్ మరియు కార్యాలయాల సిబ్బంది, కార్మికులు పని చేయుచున్నారు.

ప్రతి సంవత్సరము ఈ మిల్లు నుండి 50 వేల టన్నుల వివిధ రకాల పేపరు ఉత్పత్తి అగుచున్నదని ఫాక్టరీ చీఫ్ వేజర్ శ్రీ వి. రామచంద్రన్ ఇటీవల విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఇక్కడ తయారగు పేపరు డబ్లు.టి.సి. విస్కోస్, వార్నిష్, కరకాగి, మొదలగు సంస్థలు అవసరము ప్రకారం ఉత్పత్తి చేసి పంపుచున్నారు. నిత్యమూ ఫ్యాక్టరీ నుండి బయటికి వచ్చు పొల్యూషన్ గురించి ఈ ప్రజల ఆరోగ్యములు దెబ్బ తినకుండా వాతావరణ కాలుష్య నివారణ కొరకు అనేక బట్టబట్టబయ్యైన చర్యలు గైకొనుట తత్ఫలితంగా ఇటీవల వాతావరణకాలుష్య నివారణ సర్టిఫికేట్ పొందినట్లు శ్రీ రామచంద్రన్ తెలిపారు. నిత్యమూ ఫ్యాక్టరీ నుండి పేపర్ ఉత్పత్తి కొరకు ఉపయోగించే కెమికల్సు కలిపిన వేస్టు వాటర్లే ఫ్యాక్టరీ నుండి అండర్ గ్రౌండ్ నుండి పైప్ లైన్‌ద్వారా గోదావరిలోనికి కలిపారు. ఈ విధంగా వేస్టు కెమికల్సు వాటర్ వలన ఇటు ప్రజలకు, పశువులకు, మత్స్యాలకు ఎటువంటి నష్టము కలుగకుండా ఈ పేపర్ ఫ్యాక్టరీ తరుపున వేజింగ్ డైరెక్టరు శ్రీ చంగ్ అండుకొట్టట్లు శ్రీ పి.హెచ్. రావు (వేజెస్) తెలిపారు. ఫ్యాక్టరీ తరుపున ఈ ప్రాంత ప్రజలకు నీటిసౌకర్యం కొరకు సుమారు పది గ్రామాలకు తమ ఫాక్టరీ వాటర్ టాంక్ నుండి త్రాగు నీటిని స్వంత ఖర్చుతో ఉచితంగా పైపు లైన్ ద్వారా అందచేయుచున్నామని శ్రీ రావు తెలిపారు. ఫాక్టరీ తరుపున లాప్రోస్కోపిక్ కేంద్రములు పడిపోకుండా అంతే గాక భద్రాచలం ప్రభుత్వ హాస్పిటల్‌కు ఒక అంబులెన్సు తమ సిబ్బంది కొరకు ఒక అంబులెన్సును కమ్యూనిటీ సేవ వినియోగించు చున్నారు. ఫ్యాక్టరీ ఆవరణంలో తమ సిబ్బంది, వేజెస్‌కు అన్ని వసతులతో కూడిన క్వార్టర్సు స్వల్ప అద్దెలో ఇచ్చుచున్నారు. నిత్యమూ ఫ్యాక్టరికి, సిబ్బంది అవసరం కొరకు 5 కి. మీ. దూరంలో గల ఇర్వండి వద్ద పెద్ద వాటర్ టాంకును నిర్మించి గోదావరినుండి నీరు గైకొంటున్నారు. ఇటీవల గోదావరి వరదల వలన సంభవించిన గ్రామాలకు ఫ్యాక్టరీ యాజమాన్యంకు చెందిన స్త్రీ సంక్షేమ శాఖ వారు కొన్ని గ్రామాల వారికి ఉచితంగా బట్టలు, బియ్యం, తదితర నిత్యావసర సరుకులు అందజేశారు. తుఫాన్ ప్రభావం వలన నష్ట పడిన రాష్ట్ర ప్రజలకు భద్రాచలం పేపర్ బోర్డ్స్ యాజమాన్యంవారు ముఖ్యమంత్రి నిధికి రెండు లక్షల రూపాయలు ఇచ్చినట్లు తరువాత ఫ్యాక్టరీ సిబ్బంది ఒక రోజు జీతము రు. 20,000 కూడా ముఖ్యమంత్రి నిధికి పంపినట్లు శ్రీ పి.హెచ్. రావు పత్రికలవారికి చెప్పారు.

ప్రముఖ పుణ్య క్షేత్రమైన భద్రాద్రి గతంలో ఏజన్సీ ఏరియాలో ఉన్నట్లు పేరు గాంచి, ప్రస్తుతం ప్రముఖ పారిశ్రామిక ప్రాంతములో వెలసినట్లుగా ప్రజలలో గుర్తింపు ఎర్పి లోజాలోజు భద్రాద్రి అభివృద్ధి చెందుచున్నది. 1970లో భద్రాచలం జనాభా 10 వేల మంది 1975 లో 15 వేల మంది. 1978లో 25 వేల మంది. అది గాక ప్లాటింగ్‌పై అత్యధికంగా కనబడును. శ్రీరామ నవమి, ముక్కోటి సమయములందు లక్షల సంఖ్యలో వుండును. ఇటీ తరుణంలో యాత్రికుల సౌకర్యార్థం ముఖ్య సెంటరు నందు షెడ్డు మీద చలివేంద్రములు పడిపి అన్నం పొట్లాలు పంచి ఇచ్చేవారు. ముఖ్యముగా శ్రీ పేపర్ బోర్డు ఇక్కడ నిర్మాణం అగుట వలన ప్రాంత ప్రజలకు అన్ని వర్గాల వారికి ఎంతో ఉపయోగపడినట్లు చెప్పుటలో అతిశయోక్తి లేదు. భద్రాచలం 1978కి ముందు పోల్చిచూస్తే ప్రస్తుతం గతంలో వ్యత్యాసం కనిపిస్తుంది. పట్టణంలో అనేక రకములైన దుకాణములు వెలసినవి. మొదట్లో సిబ్బంది, వేజేరు కంట్రాక్టర్లు వుండుటకు క్రొత్త క్రొత్త ఇండ్లు నిర్మించవలసి వచ్చెను. స్వంతగా ఇండ్లు వున్న వారు జనాభా ఒత్తిడికి అద్దెలు విపరీతంగా పెంచి అర్జించిన కొందరు వ్రముఖుల వున్నప్పటికిని సముద్రంలాగా ఫాక్టరీ యాజమాన్యం జన్వీ భరించి కార్మికులకు, వేజేజ్లకు ఇటు ప్రజలను నొప్పించకుండా తమ ఉత్పత్తిని ప్రారంభదశనుండి ఎంతో సహకారంతో ప్రగతిపథంలో కొనసాగుచున్నది అయినప్పటికిని ఫాక్టరీ యాజమాన్యం ఎంప్లాయిమెంట్ వెలఫేర్ విషయంలో ప్రజలనుండి అనేక విమర్శలకు గురిఅగుచూ ఇటు ప్రభుత్వ పరంగా కొన్ని ఇబ్బందులకు గురి అగుచున్నట్లు తెలుస్తుంది.

తమ ఫాక్టరీనందు తమకు చుట్టు ప్రక్కల ప్రజల సౌకర్యార్థం, ఒక పోస్టు ఆఫీసు, ఒక బ్యాంకును నెలకొల్పుటకు వారికి భవన సౌకర్యములు కల్పించారు. పిల్లలకు విద్య, వైద్య సౌకర్యార్థం ఒక పాఠశాల, ఒక అనుపత్రి, లైబ్రరీ, స్పోర్ట్స్ గ్రౌండ్ ఏర్పరచినారు. గృహోపకరణములకు మార్కెట్ స్టోర్ మిల్ ఏర్పరచినారు. పెద్దలకు క్లబ్ కూడా కట్టించినారు.

నిత్యమూ ఫ్యాక్టరీ పడుగుటకు, తమ విద్యుత్ భాగం కొరకు వి.ఎం.కె. ఎ.ఎస్. నుండి ప్రత్యేక లైను ద్వారా గైకొంటున్నారు.

ముఖ్యంగా ఈ ప్రాంత ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని అనుభవజ్ఞులైన ఇంజనీర్ల సహకారంతో అధునాతన యంత్రములతో సారపాక నందు కాగితం పరిశ్రమ నెలకొల్పినట్లు ముందుముందుకూడా అనేక ప్రజాహితకరమైన కార్యక్రమములను తక్షణ కర్తవ్యంగా భావించి ఎల్లప్పుడూ పంపిణ్ణముగా వున్నదని ఎంతో అనక్తి కరంగా ఇటీవల విడుదలైన పత్రికా గోష్ఠిలో పాల్గొన్న బి.సి.ఎల్. అధికారులు శ్రీ పి. రామచంద్రన్, శ్రీ పి.హెచ్. రావు శ్రీ వేజర్ రావు, శ్రీ మోహన్‌బాబు వెల్లడించారు.

శీలం జనార్దనరెడ్డి.

జ్యోతిశ్శాస్త్ర సలహాలు!

- ఎన్. వి. ఎల్. నరసింహరావు - గుంటూరు.
  1984 లో ఉద్యోగం, వివాహ ప్రాప్తి సంభవం.
- జె. వి. ఎస్. ఆర్. హైదరాబాదు.
  పుట్టిన తేదీ వివరాలు వ్రాయలేదు. ఇంతవరకు రాకపోతే వృషభరాశినమనుసరించి 1984 లోపుగా ఉద్యోగంలో పై పదవి వస్తుంది.
- సి. వి. ఆర్. - హాలహర్వి.
  రాశిలో లగ్నం వేయలేదు. గ్రహస్థితి ననుసరించి సాంకేతిక విద్య చదవవచ్చును.
- ఎస్. ప్రసాద్ - సిద్దిపేట.
  దశాశేషం వ్రాయలేదు. సింహరాశి ననుసరించి 1984 లో ఉన్నతి రాగలదు.
- హెచ్. ఎస్. చంద్రణ్ణ - హిందూపురం.
  దశాశేషం వ్రాయలేదు. బుధుడు కుజ చంద్రులుదోషులు. తగిన జపం చేయిస్తే బుద్ధి చాంచల్యం పోతుంది.
- సి. ఎస్. నాగరమేష్-పామిడి
  జనన తేదీదశాశేషం వివరాలు వ్రాయలేదు. తులారాశి ననుసరించి 1986 తరువాత వివాహం కోరవచ్చు.
- వి. వి. డి. సావర్కార్ - అమలాపురం.
  ఉద్యోగం వచ్చినా 1988వచ్చే వరకు నిలవదు. తరువాత ఏదన్నా ఏజన్సీ తీసికొని వ్యాపారం చేయవచ్చు.
- వి. శ్రీఅనసూయా దేవి - అమలాపురం.
  కుజ-శనులకు రాహు-కేతువులకు శాంతి చేయిస్తే 1984 ఏప్రియల్— 1986 డిశంబరు మధ్య వివాహం కావచ్చు.
- ఏరువ సోమిరెడ్డి - చినగొల్లపాలెం.
  1983 జూలై 1986 జూన్ మధ్యకాలదశారాహ్యంతరంలో స్థాన చలనం సంభవం.
- ముత్తవరపు వెంకటేశ్వరరావు— నరసరావుపేట.
  1984 మే 6 వరకు చంద్రదశా గుర్వంతరం ఉన్నది. ఈలోగా ప్రయత్నిస్తే ఉద్యోగం రావచ్చు.
- ఎస్. భాస్కరరావు— అనంతపురం.
  దశాశేషం వ్రాయలేదు. ఏదో ఒక ఉద్యోగం చేయడమే మంచిది.
- ఎస్. ఆనంద్ — అనంతపురం.
  దశాశేషం వ్రాయలేదు. ఏదైనా వ్యాపారంలో కృషిచేయటం మంచిది.
- జి. విజయభాస్కర గుప్త — రెక్కలవారిపల్లె.
  మీరు చాలా కష్టపడితే పట్టభద్రులవుతారు. కాని గ్రహాలు సరిగా వేయించాలి.
- భైరవ సుబ్రహ్మణ్యం — నంద్యాల.
- 1985 ఆగస్టు నుండి వచ్చు గురు మహాదశా రవ్యంతరంలో వివాహ ప్రాప్తి.
- పి. ఎస్. రావు — పిఠాపురం.
  1984 అక్టోబరులోవచ్చుగురు మహా దశా గుర్వంతరంలో ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

—తాయ్యోటి భానుమూర్తి

గమనిక: తమకు తెలిసిన చక్రాలు పేరే కాగితంపై వేసి గ్రహాలు దశాశేషం జననకాల వివరాలు వ్రాసి పత్రిక రూపమ జత చేసి పంపాలి. సమాధానాలు వరుస క్రమంలో ప్రచురింపబడతాయి.

బంగ్లా పెంకులు కావాలా? జగ్గంపేట పోదాం రండి!

బంగాళా పెంకులు అనగానే మనకు జగ్గంపేట పేరు వెంటనే స్ఫురణకు వస్తుంది. రాష్ట్రంలోనే బంగాళా పెంకుల ఉత్పత్తిలో ప్రథమ స్థానం ఆక్రమించిన జగ్గంపేట రాజమండ్రికి సమీపములో ఉన్నది. పెద్దాపురం నుండి జగ్గంపేటకు బస్సు మీద వస్తుంటే ఆకాశాన్ని తాకుతున్నట్లుగా ఉండే సుమారు 30 పొగగొట్టాలు మనకు అగుపడుతుంటాయి. నేత్రపర్వమైన ఆ దృశ్యం చూపరులకు తాము పారిశ్రామిక కేంద్రంలోనికి అడుగెడుతున్నామనే భావన కలుగక మానదు.

జగ్గంపేటలో ఈ పరిశ్రమ కేంద్రీకృతము కావడానికి ముఖ్యకారణాలుగా కావలసిన బంకమన్ను అందుబాటు, సకాలంలో పనివారు దొరకడం, జాతీయ రహదారిని ఆనుకొని ఉండటముగా స్థానిక బంగాళా పెంకుల యజమానుల పూర్వాధ్యక్షులు శ్రీ మీసాల తాతారావుగారు తెలియజేసారు.

చెరువుల నుండి రాళ్ళు, ఇసుకలేని మట్టిని లారీల ద్వారా ఫ్యాక్టరీలకు చేరవేస్తారు. పెంకుల తయారీకి రెండు గంపల మట్టికి ఒక గంప బూడిదను పాళ్ళుగా కలుపుతారు. ఈ బూడిదను బాయిల్డ్ రైస్ మిల్లుల నుండి దిగుమతి చేసుకొంటారు. ఈ విధంగా బూడిద, మట్టిని కలిపిన తర్వాత "క్లేమిక్సర్"లో పూర్తి మట్టి కింద వస్తుంది. పగ మిల్లులో ఇది పూర్తిగా పిండిగా తయారయి పైన్ రోలర్‌లో నలుగుతుంది. దేరింగ్‌లో మట్టిలోని గాలి తీసివేయబడటం వలన తగిన రీతిలో పలకలుగా వస్తుంది. పలకగా వచ్చిన ఇది రివాల్వర్‌లో ప్రెస్సు అయిన తరువాత పెంకు డ్రై అవుతుంది. రాక్ షీట్సులో వీటిని ఆరబెడతారు. పది రోజులు ఆరబెట్టిన తరువాత కళ్ళములో ఆరబెడతారు. తర్వాత బట్టీలో కాల్చడానికి వేస్తారు. 20 గంటలు కాల్చిన తరువాత 4 రోజులలో చల్లార్చి, 5వ రోజున బయటికి తీస్తారు. తరువాత క్వాలిటీ ప్రకారం పెంకులను విభజించి అమ్మకానికి సిద్ధంచేస్తారు.

జగ్గంపేట రోజు రోజుకు పట్టణముగా పెరగడానికి ఈ పరిశ్రమల పెరుగుదలే ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ఇక్కడ ఉన్న సుమారు ముపై ఫ్యాక్టరీలలో లక్ష పెంకుల వరకు తయారవుతుంది. పెద్ద ఫ్యాక్టరీలలో రోజుకు 6 వేలు, చిన్న ఫ్యాక్టరీలలో రోజుకు 4 వేలు పెంకు తయారవుతుంది. ఫ్యాక్టరీ ప్రారంభించాలంటే సుమారు 15 లక్షలు అవుతుంది. దీనికి కావలసిన మిషనరీ కేరళ నుండి దిగుమతి చేసుకొంటారు. 3 ఎకరముల నుండి 5 ఎకరముల విస్తీర్ణము గల స్థలం ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి అనుకూలంగా ఉంటుంది. సుమారు ఐదువేల మందికి జీవనోపాధి కల్పిస్తున్న ఈ పరిశ్రమల కార్మికులు అత్యధికులు కాంట్రాక్టు పద్ధతిపై పని చేస్తారు. డైయింగ్, మట్టి దిమ్మలు, లోడింగ్, అన్ లోడింగ్‌లలో కాంట్రాక్టు కుదుర్చుకుంటారు. వీరు 15 రూపాయల నుండి 20 రూపాయల వరకు సంపాదిస్తారు. బంగాళా పెంకు అత్యధికంగా తెలంగాణా ప్రాంతములకు ఎగుమతి చేస్తారు. ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీస్ బాయిలర్ శాఖ అధికారులు ప్రతి 6 నెలలకు వీటి తయారీని పరీక్షిస్తారు.

కేవలం తమ పరిశ్రమకే పరిమితము కాక బంగాళా పెంకుల యజమానుల సంఘంవారు అనే ప్రజాసేవా కార్యక్రమాలు కూడా చేపడుతుంటారు.

—అరదాడి లోవరాజు



బంగ్లా పెంకులు తయారై వెలుపలికి "దూకు"తున్నాయి

కరీంనగర్‌లో వరదబాధితులకు రు. 9 కోట్లు రుణసహాయం

కరీంనగర్, నవంబరు 23:

కరీంనగర్ జిల్లాలో ప్రత్యేక వరదపథకం క్రింద బ్యాంకులు వరదబాధితులకు 8.96 కోట్ల రూపాయలు ఋణాలుగా అందజేయనున్నాయి.

జిల్లాలో ఆగస్టు, అక్టోబరు మాసాలలో కురిసిన భారీ వర్షాలు వరదల మూలంగా నష్టపోయిన వారికి దుక్కిటెద్దులు, పాడి పశువులు కొనుగోలుకుగాను 45 లక్షలు, మేకలు, గొర్రెలు, కోళ్ల యూనిట్లను నెలకొల్పేందుకుగాను 60 లక్షలు రూపాయలు కేటాయించారు.

ఇళ్లు కూలిపోయిన వారికి నూతనంగా ఇళ్లు కట్టుకునేందుకుగాను ఇంటి కొకంటికి మూడు వేల రూపాయల చొప్పున 50 లక్షలు, వంట భూములలో పేరుకుపోయిన ఇసుక మేటను తొలగించేందుకు రైతులకు ఎకరానికి రెండు వేల రూపాయల చొప్పున 600 లక్షలు, పంపు సెట్లు ఖరీదు చేసుకునేందుకు 50 లక్షలు ఋణాలుగా అందజేయ నున్నాయి.

బావుల నుండి పూడిక తీసే నిమిత్తం 75 లక్షలు, చేనేత మగ్గాల కొనుగోలుకుగాను 11 లక్షల రూపాయలు కేటాయించారు.

జిల్లా పంచాయతీల సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, వరదలమూలంగా నష్టపోయిన వారందరిని ఆదుకునేందుకు వాణిజ్య బ్యాంకులు ముందుకు రావలసిందిగా కోరారు.

వరద బాధితులకు సహాయపడేందుకుగాను తగు పథకాలను రూపొందించవలసిందిగా బ్యాంకులకు ఆయన సూచించారు.

ఈ సమావేశంలో స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదు రీజినల్ మేనేజరు శ్రీ వి. సత్యనారాయణ, జాయింట్ కలెక్టర్ శ్రీ ఎం. కోటయ్య, జిల్లా లీడ్ బ్యాంకు అధికారి శ్రీ యస్. గోవిందరాజన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని 15 బ్యాంకులకు చెందిన 133 శాఖల ప్రతినిధులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఉచిత నేత్ర చికిత్సా శిబిరం

కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఈ నెల 25 నుండి వచ్చేనెల రెండవ తేదీవరకు ఉచిత నేత్ర చికిత్సాశిబిరాన్ని కరీంనగర్ లయన్స్ క్లబ్‌వారు నిర్వహించనున్నారు.

వరంగల్ మహాత్మా గాంధి మెమోరియల్ ఆసుపత్రికి చెందిన డాక్టర్లు ఈ శిబిరంలో పాల్గొనే నాల్గువేల మందిని పరీక్షచేసి 350 మందికి కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు ఒక పత్రికా ప్రకటనలో నిర్వహకులు తెలియజేశారు.

ఈ శిబిరంలో పాల్గొనే వారికి ఉచిత భోజన సౌకర్యాలతోపాటు ఆపరేషన్ చేయించుకున్న వారికి ఉచితంగా కంటి అద్దాలు అందజేయనున్నట్లు వారు తెలిపారు.

రెండవ పంటకునీరు

కరీంనగర్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, చిన్న నీటి వనరుల క్రింద21963 ఎకరాల భూమిలో రెండవ పంట వేసుకునేందుకు నీటిని విడుదల చేయనున్నట్లు జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. చంద్రశేఖర్‌చెప్పారు.

జిల్లా నీటిపారుదల అభివృద్ధిబోర్డు, రైతుబంది సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

హుస్నాబాదు తాలూకా తమిగరంప్రాజెక్టు క్రింద 2900 ఎకరాలు, సిరిసిల్ల తాలూకా మానేరు ప్రాజెక్టు క్రింద 4500 ఎకరాల భూమికి నీటిని విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు.

సిరిసిల్ల తాలూకా సింగ సముద్రంక్రింద 1200 ఎకరాల భూమికి కూడా నీటిని విడుదల చేయనున్నారు.

ఓటర్లకు కృతజ్ఞతలు

పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్(ఐ) అభ్యర్థి శ్రీ గీట్ల ముకుంద రెడ్డిని ఎన్నుకున్నందుకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ (ఐ) ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. లక్ష్మీనారాయణ వోటర్లకు కృతజ్ఞతలు చెప్పారు.

ఈ నియోజక వర్గంలో అభ్యర్థి గెలుపుకు అహర్నిశలు శ్రమించిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వం పట్ల ఇందిరా కాంగ్రెస్ విధానాలు, కార్యక్రమాల పట్ల ప్రజలు తమ విశ్వాసాన్ని పునరుద్ఘాటించారని ఆయన అన్నారు. (కం)

వరద బాధితులకు మండడం ఉపాధ్యాయుల విరాళాలు

మండడం, నవంబరు 23— వరదబాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి తాడికొండ సమితి, మండడం సెంటరులోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు 837 రూపాయల చెక్కును అనుపత్రికి చెందిన డాక్టర్లు అందజేశారు.

శ్రీ పురిపండా వర్ధంతి

విశాఖపట్నం, నవంబరు 23 [illegible] రికి భాషావాది, ప్రముఖ కవి, సాహిత్య విమర్శకుడు శ్రీ పురి[illegible] స్వామి ప్రథమ వర్ధంతి [illegible] రచయితల సంఘం ఆధ్వర్యం[illegible] గింది. సభకి ప్రముఖ రచయిత [illegible] సూర్యారావు అధ్యక్షత వహించారు.

శ్రీ సూర్యారావు ప్రసంగిస్తూ, శ్రీ పురిపండా సమగ్ర జీవిత చరిత్రను తాను రచియిస్తున్నట్లు చాలా మంచుకు ఈ రచన పూర్తి అయినట్లూ వెల్లడించారు. శ్రీ పురిపండా జీవిత చరిత్ర అంటే విశాఖపట్నం చరిత్రే అవుతుంది. ఆయన సాహిత్య సేవే కాకుండా కొంత కాలం పురపాలక సంఘ సభ్యులుగా కూడా వుండి పట్టణాభివృద్ధికి కృషి చేశారు. సుమారు అర్ధశతాబ్దంనిటు విశాఖ చరిత్రలో అనుభవం పెంచుకున్న వ్యక్తి పురిపండా, అని శ్రీ సూర్యారావు అన్నారు

సాహిత్య విమర్శకులు శ్రీ అనంతం ప్రసంగిస్తూ శ్రీ పురిపండా అముద్రిత గ్రంథాలు ప్రచురణ నిమిత్తం తాను సంకలనం చేస్తున్నట్లు వెల్లడించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో వాడుకభాష పూర్తిగా ప్రవేశపెట్టే వరకూ శ్రీ పురిపండా ఆత్మశాంతి రాదని కూడా, శ్రీ అనంతం అన్నారు. శ్రీ పురిపండా శిలా విగ్రహాన్ని పట్టణంలో ఆవిష్కరించవలసినదిగా పురపాలక సంఘానికి శ్రీ అనంతం విజ్ఞప్తి చేశారు. ఆంధ్ర విద్యాలయానికి చెందిన డా. ఇస్మాయిల్, డా. ఆదేశ్వరావు, శ్రీ జమ్ము కోటేశ్వరావు, శ్రీమతి ఎర్రా కళ్యాణి, శ్రీ పెమ్మరాజు గోపాలకృష్ణ, వాణి శ్యామసుందర్, కళ్యాణం నీరాస్వామి, అప్పారావు, మొదలగువారుకూడా ప్రసంగించారు.

వెంకటగిరిలో నాటుసారా పట్టివేత

వెంకటగిరి, నవంబరు 21: ఈ నెల 18 వ తేదీ నెల్లూరు జిల్లా వెంకటగిరివార్లలో నాటుసారా తయారు, అమ్మకాలను అరికట్టుటకు ఎక్సైజు సర్కిల్ ఇన్స్పెక్టరు శ్రీ శాస్త్రి సబ్ ఇన్స్పెక్టరు శ్రీ టి. వరయ్య సిబ్బంది దాడిచేయు సందర్భములోను ప్లాస్టిక్ టిన్ను, రబ్బరు టేపు, టిఫిన్‌క్యారియర్‌లో వుంచబడిన 9 లీటర్ల నాటుసారాయిని పట్టుకొని శ్రీ అరవ బాలశౌరి, శ్రీమతి ఎన్నాసి ముత్తు, ఆలోగమ్మ,అరవ లీలమ్మను అరెస్టుచేసి రిమాండుకు పంపారు. దర్యాప్తు జరుగు చున్నది. ఈ మధ్య నల్లమణిగివున్న నాటుసారా తయారు, అమ్మకాలు పునరావృద్ధిమైనట్లు తెలియు వచ్చింది. (ప)

గోదావరి సైకతస్థలిపై 'పద్మవ్యూహం'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 22:

శ్రీ లక్ష్మీ ప్రసన్నపిక్చర్స్ బ్యానర్ క్రింద మోహన్‌బాబు నిర్మిస్తున్న చిత్రం 'పద్మవ్యూహం' రెండవ షెడ్యూలు ఈనెల 25వ తేదీన ప్రారంభమైంది. 25వ తేదీ వరకు జరుగుతుంది.

మొదటి షెడ్యూలు తిరుపతి, కాకినాడ ప్రాంతంలో సెప్టెంబరు 28వ ప్రారంభమై అక్టోబరు 14 న పూర్తి అయింది. రెండవ షెడ్యూలు రాజమండ్రిలోను, పరిసరాలలోని నందివాడ, దోసకాయలపల్లి, కొవ్వూరు పట్టిసీమ, కొరుకొండ, ధవళేశ్వరం మొదలైన చోట్ల 35 లొకేషన్లలో నిర్వహించారు. 20వ తేదీన రాజమండ్రి వద్ద గోదావరి నది మధ్యగల విశాలమైన ఇసుక తిన్నెలపై ఒకపాట చిత్రీకరణ జరిగింది. సుమారు ఆరువేల సోడా సీసాలను పన్నెండు లారీలుగాను, పనోహరంగాను అమర్చి స్పెషల్ ఎఫెక్ట్స్‌లో ఈ పాటను హీరో మోహన్‌బాబుపై చిత్రీకరించారు.

మూటింగ్ లొకేషన్ వద్ద ఈ చిత్ర దర్శకుడు జి. సి. శేఖర్ పత్రికల వారితో మాట్లాడుతూ ఈ చిత్రంలో పలురకాల సన్నివేశాలలో కొత్తదనం తీసుకురావడానికి తాను కృషి చేస్తున్నానని, సాహిత్యానికి, సంగీతానికి కూడా తాను ఎంతో ప్రాధాన్యత నిస్తానని చెప్పారు. హీరో ద్విపాత్రాభినయం గల చిత్రమనారు.

ఈ పాట చిత్రీకరణ అనంతరం ఈచిత్ర నిర్మాత హీరో మోహన్‌బాబు మాట్లాడుతూ ఎంతో వ్యయప్రయాసల కోర్చి నిర్మిస్తున్న ఈచిత్రానికి ప్రజాదరణ లభించగలదని నమ్ముతున్నానన్నారు. మొత్తం ఆరు పాటలు వున్నాయి. ఆత్రేయ కలం పదును ఈ పాటలలో కనిపించింది. స్వయం వ్యాకల్పన కూడా అద్భుతంగా వుంది.

వీణ పలె, వాణి పలె,
రాణి పలె, జాణ పలె
రావె పిల్ల, రావె పిల్ల
వాదనివె—

అనే పాటను హీరో, హీరోయిన్‌లపై చిత్రీకరించారని దీనికై ఖర్చులు 250 వేలని మోహన్‌బాబు చెప్పారు.

ఎదురు నీవాసు,మదురు పెదవారు అన్న పాట తత్త్వినిలతను కలది. ఈ పాట ఎంతో శ్రావ్యంగాను, హృదయాన్ని కదలించేదిగాను వుంది. దీనిలో పాటు మరో రెండు హిట్ సాంగ్స్‌కూడా ఈ చిత్రంలో వున్నాయి.

కొత్త పోస్టుమనుగా శేఖర్‌బాబుకు అవకాశ మివ్వాలున్నారు నిర్మాత.

మీనల మిందైన పాటలు, నృత్యాలు, ఫైట్స్‌తో పాటు చక్కని ఇతివృత్తం గల ఈ చిత్రంలో పాటు, కుక్క ముఖ్యమైన పాత్రలు నటిస్తాయని నిర్మాత చెప్పారు. బాలనటిగా మోహన్‌బాబు కుమార్తె లక్ష్మీ ప్రసన్న నటించింది. మోహన్‌బాబు, చంద్రమోహన్, ప్రభాకరరెడ్డి, గిరిబాబు, పొట్టి రంగారావు, గొల్లపూడి మారుతీరావు, మాదా, చలపతిరావు, ఈశ్వరరావు, కాంతారావు, శ్రీ పల్లవి, ప్రభ, నుమ్మల్ల అరుణ, పుష్పలత,జయమాలిని—వీరు నటిస్తున్నారు.

సాంకేతిక నిపుణులు: కథ, స్క్రీన్‌ప్లే: ఎం. డి. సుందర్. మాటలు: సత్యానంద్, కెమెరా: పుష్పల గోపీకృష్ణ, ఎడిటింగ్: వేమూరి రవి శ్రీ కాలుకృష్ణ, శ్రీ సాయి కంబైన్ వారు విడుదల చేస్తున్న ఈచిత్రం సంక్రాంతి నాటికి వెండి తెరపై దర్శనమిస్తుంది.

ఈ షూటింగ్ కార్యక్రమాన్ని తిలకించేందుకు, విజయవాడనుంచి పత్రికా విలేకరుల బృందాన్ని శ్రీ ప్రసాద్ (ఎల్.ఎ. పబ్లిసిటీస్) తీసుకు వెళ్లారు.

రాజలబండ కుడి కాల్వ పథకాన్ని కేంద్రం చేపట్టాలి

ఆదోని, నవంబరు 23: గత 35 సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేయబడిన పశ్చిమ రాయలసీమ తాలూకాలకు వరప్రసాదమయిన రాజలబండ కుడి కాలువ పథకాన్ని కేంద్రం చేపట్టాలని రాజలబండ ప్రాజెక్టు రైతు మహాసభ అధ్యక్షుడు శ్రీ మాదాని భీమరావు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలోని ఇంజనీర్లకు పక్షపాత వైఖరి ఉందని, తెలంగాణేతర ప్రభుత్వం అమలుచేయగలిగినా ఇంజనీర్లు ఉత్సాహంతో ఈ స్కీమును అమలు చేయలేని గాజాలదిన్నె ప్రాజెక్టు పరి ఈ ప్రాజెక్టుకూడా అదే గతి పడుతుందని శ్రీ భీమరావు అన్నారు. రాయలసీమలోని నీటిని వృధా చేసి, నీటిని గుంటూరు, కృష్ణా జిల్లాలకు తరలించి ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయటం జరుగుతుందని ఆయన అన్నారు. 15.90 టి.ఎం.సి. నీరు రాజలబండ స్కీముకు కేటాయించిన 60,000 ఎకరాలు అభివృద్ధి చెందడానికి ఇంజనీర్లు వాదు అని, 1,65,000 ఎకరాలకు రిజర్వాయరు నీరు 60,000 ఎకరాలకు సరిపోదని వారు వాదించడం విచిత్రంగా ఉందని శ్రీ భీమరావు అన్నారు. అలంపూరు రైతులు తమ భూములకు నీటి సరఫరా సక్రమంగా లేదని ఇప్పటికీ అంటున్నారు. బహుశా పి. డబ్ల్యు. డి. స్కీములో ఒక టి. ఎం. సి. నీరు 10 వేల ఎకరాలకు నీటిపారుదల కల్పిస్తుందన్న విషయం ఇంజనీర్లు మరచిపోయినట్లు ఉన్నది. చేదు నిజం చెబితే ఇంజనీర్లకు సరిపోదు. 15 90 టి. ఎం. సి. నీరు ఎడమ వైపు గల 80 వేల ఎకరాలకు సరిపోవని ప్రజలను పెడత్రోవ పట్టించడం జరుగుతోంది అని ఆయన అన్నారు.

రాయలసీమకు జరుగుతున్న ఈ తీరని అన్యాయాన్ని ఎవరూ ఆటంకపరచ లేదు. పక్షపాత

కొత్త ఆర్థిక వ్యవస్థ: థాచర్ వైముఖ్యం

న్యూఢిల్లీ, నవంబరు 23:

ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఎదురైన సమస్యల పరిష్కారానికి కొత్త అంతర్జాతీయ సంస్థలు సృష్టించాలనే ప్రతిపాదనను బ్రిటన్ ప్రధాని శ్రీమతి మార్గరెట్ థాచర్ కామన్‌వెల్త్ దేశాధినేతల సమావేశంలో చేసిన ప్రసంగంలో తిరస్కరించారు.

ప్రస్తుతం వున్న ఐ. యం. ఎఫ్ ప్రపంచ బాంకు, గాట్ సంస్థల్లో మార్పులు చేసి వెస్ట్రిటన్‌వుడ్స్ భావాలకు అనుగుణంగా చేర్చిదిద్ద వచ్చని ఆమె అన్నారు.

శ్రీమతి గాంధీ తమ ప్రసంగంలో శ్రీమతి థాచర్ తన ప్రసంగంలో గ్రెనాడా సంఘటనను ప్రస్తావించకపోవడం గాని చిన్న దేశాల భద్రత గురించి అందోళన వెలిబుచ్చారు. స్వతంత్రంగా వుండదలచిన రాజ్యాలకు ఏ విధంగా సహాయ చేయగలమో కామన్‌వెల్త్ ఆలోచించాలని ఆమె అన్నారు.

సైనిక కూటముల సంఖ్య పెరగాలని బ్రిటన్ కోరుకోవడం లేదని, అయితే సమీపంత భద్రతకోసం ప్రాంతీయస్థాయిలో పరస్పర సహకారం అవసరమని శ్రీమతి థాచర్ చెప్పారు.

కదిరి సమీపంలో 2 బస్‌ల దోపిడి

కదిరి, నవంబర్ 23:

నిన్నరాత్రి 7-30 ప్రాంతంలో కడప నుంచి అనంతపురం వెళుతున్న ఆర్. టి. సి బస్‌ను కదిరికి 15 కి. మీ. దూరంలోని బ్రహ్మపల్లి చెరువువద్ద అదే బస్సులో ప్రయాణం చేస్తున్న దోపిడీదారులు అడ్డగించి ప్రయాణికులను తుపాకి చూపి బస్‌ను ఆపించి, బస్‌లోని ప్రయాణీకులనుంచి విలువైన ఆభరణాలను, డబ్బును, గడియారాలను లూటీ చేశారు, అదే సమయంలో కదిరినుంచి పులివెందల వెళుతున్న బస్‌నుకూడా అదే చెరువువద్ద అదే దోపిడీముఠా అపుచేసి, లూటీ చేశారు. మొత్తం ముగ్గురు దు. 48 వేలు విలువగల ఆస్తిని దోచుకున్నట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందిన వెంటనే జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సత్యనారాయణ, అడిషనల్ సూపరింటెండెంట్ శ్రీ నారాయణమూర్తి, పెనుగొండ ఎ ఎస్. పి. శ్రీ దుర్గాప్రసాద్ దోపిడులు జరిగిన స్థలానికి వెళ్ళారు. కదిరి సి. ఐ. శ్రీ పుల్లయ్య, ఎస్. ఐ. శ్రీ కె.వి. రమణ, తలుపుల ఎస్.ఐ. శ్రీ సంకురప్ప దోపిడీ దారులను పట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. దోపిడీదారుల వయస్సు 30-35 మధ్య ఉంటుంది. వారు లుంగీలు, చొక్కాలు ధరించారు.

కదిరి తాలూకాలో బస్ దోపిడీ జరగడం యిదే ప్రథమం. (కం)

ప్రధానికి ప్రజాస్వామ్యంలో నమ్మకం లేకపోతే తె. దే. వచ్చేదా? జమున ప్రశ్న

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 23:

చిత్తశుద్ధితో కాంగ్రెస్ (ఐ) పార్టీ సేవచేయడమే తమ లక్ష్యమని, అంతే రాజకీయాలు తమకు వనికిరావని, ప్రముఖ సినినటి, ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి జమునరమణారావు పేర్కొన్నారు.

రాజకీయాల్లో ప్రవేశించిన అనంతరం తొలిసారిగా శ్రీమతి జమున బుధవారం ఉదయం ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. ఆర్. పై కోపంతో తాను కాంగ్రెస్‌లో చేరాలనడం సరికాదని, తాను మొదటి నుండి కాంగ్రెసీ వాదినని చెప్పారు.

కళాకారుడుగా శ్రీ రామారావు పట్ల తమకు ఎంతో గౌరవం వుందని, ఆయన ఇంతవరకు పాదాభివందనం చేసిన దాఖలాలు ఆయన ఒక్కరేనని శ్రీమతి జమున అన్నారు

30 ఏళ్ల సినీజీవితంలో నిర్మొహమాటంగా మాట్లాడడం తమ అలవాటని ఎన్నడూ ఆత్మాభిమానం చంపుకోలేదని ఆమె అన్నారు

కాంగ్రెస్ (ఐ) లోగడ పొరపాట్లు చేయడంవల్లనే ప్రజలు బుద్ధి చెప్పారని కొంతమంది చేసిన పొరపాట్లను ఇతర పార్టీలు చక్కగా వినియోగించుకున్నాయని ఈ విషయాన్ని శ్రీమతి ఇందిరాగాంధీ వరకు వెళ్లలేదని, అదే తమదాధ అని శ్రీమతి జమున చెప్పారు, కాంగ్రెస్‌కు పట్టిన దుర్గతి తమను కలచి వేసిందని అందువల్లనే ప్రయోగం రాజకీయాల్లో ప్రవేశించామని ఆమె అన్నారు.

కాంగ్రెస్ (ఐ)లో అన్ని నామినేషన్ పద్ధతి అయినపుడు ప్రజాస్వామ్యం ఎక్కడ వుందని, శ్రీమతి గాంధి ప్రజాస్వామ్యాన్ని గౌరవించరని ఒక విలేఖరి శ్రీమతి జమున దృష్టికి తేగా "శ్రీమతి గాంధికి ప్రజాస్వామ్యం పట్ల గౌరవం లేకపోతే ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేదా? వారు తీసిన తీర్పును సహించేవారా? అని ఎదురు ప్రశ్న వేశారు. ప్రజాస్వామ్య పద్ధతికి శ్రీమతి ఇందిరా గాంధీ గౌరవం యివ్వడం వల్లనే ఆంధ్రప్రదేశ్‌లో తె. దే. అధికారంలోకి వచ్చిందని ఆమె పేర్కొన్నారు.

జనవరి నుండి రాష్ట్రంలో విస్తృతంగా పర్యటించి, మహిళా లోకాన్ని మేల్కొలుపుతానని, మహిళల్లో శ్రీమతి గాంధి పట్ల ఇంకా అభిమానం వుందని శ్రీమతి జమున అన్నారు,

ఇక నుండి నెలలో వారం పాటు పార్టీ సేవ చేస్తానని మిగిలిన సమయంలో హిందీ చిత్రాలలో నటిస్తానని వారు.

టీచర్ పోస్టులకు వ్రాతపరీక్ష వాయిదా

సంగారెడ్డి, నవంబరు 23:

టీచర్ల, భాషా పండితుల రిక్రూట్‌మెంట్‌కు గాను ఈ నెల 27న జరగాల్సిన వ్రాత పరీక్ష వాయిదా పడింది. జిల్లా కాబాదికారి ఈ విషయాన్ని ఒక ప్రకటనలో తెలియచేశారు.

హాల్‌టిక్కట్లు, ఇంటిమేషన్లు అందిన అభ్యర్థులు సంగారెడ్డికి 26న జేరిక పరీక్ష రాయడానికి రానక్కరలేదనీ, మళ్ళీ పరీక్ష ఎప్పుడు జరిగేదీ త్వరలో తెలియచేస్తామని అయన అన్నారు.

గుజరాత్ మంత్రి రాజీనామా

గాంధినగర్, నవంబరు 23:

గుజరాత్ వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ విజయదాస్ మహంత్ మంత్రి పదవికి రాజీనామా యిచ్చారు. పి.సి.సి (ఐ) అధ్యక్ష పదవికి పంపుకున్నారు.

ఏ. ఐ. సి. సి. ఆదేశానుసారం అయన ఈ పని చేశారు, పార్టీ నిబంధన ప్రకారం రెండు పదవులు నిర్వహించరాదు.

నిరంకారిపై హత్యా ప్రయత్నం

అమృతసర్ నవంబర్ 23:

ఇక్కడ స్వర్ణదేవాలయం దగ్గర శ్రీ శరణ్ జిత్‌సింగ్ అరోరా నిరంకారి దుకాణదారుని గుర్తు తెలియని వ్యక్తి కుంపాకిలో కాల్చి పెద్దగా గాయపరచాడు. ప్రమాద స్థలంలో ఉన్న అరోరాను ఆస్పత్రిలో చేర్చారు.

వెబ్బాల దుకాణానికి ఆ గుర్తు తెలియని వ్యక్తి వచ్చి అరోరాను పిల్చుకావాలని అడగ్గా అతను పిల్చుకోవడం వెడుతుండగా లోగా నేరస్థుడు తుపాకి ప్రేల్చి అరోరా తొడను విరిచేశాడు. అరోరా పరిస్థితి ఆందోళనగా యున్నదని, నేరస్థుడు పరారీలో ఉన్నాడు. సీనియర్ పోలీసు అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. గాయపడిన అరోరా ప్రముఖ నిరంకారి నాయకుడైన శ్రీ లోగింద్ర సింగ్ అరోరా తమ్ముడు. లోగింద్రసింగ్ నిరంకారి, సిక్కుల మధ్య కొట్లాటలో నేరస్థుడు. తరవాత నిర్దోషిగా విడుదలయ్యాడు. అప్పటి నుండి ఉగ్రవాదుల బెదిరింపులు తమ దేశం కృషి చేయగలదని ఆమె వాగ్దానం చేశారు.

కామన్‌వెల్త్ సభ విశేషాలు

శ్రీమతి గాంధి 18 ని. నేపు ప్రసంగించారు హోమరయిన ప్రసంగాలు పెక్కుసార్లు హర్షధ్వానాలు గావించారు. శ్రీమతి గాంధి సదామందిరంలో ప్రవేశిస్తుండగా లేచి నిలబడి హర్షధ్వానాలు చేశారు.

ప్రారంభంలో శ్రీమతి గాంధి న్యూఢిల్లీ చారక్‌లో ఎన్నో సైనికాల కలయిక స్థలమని, మన ప్రాచీన కలువలకు, పర్తమాన ఆశయాలకు ప్రతీకఅని వర్ణించారు.

సభకు హాజరు కాని మన సహచరుడు సైప్రస్ అధ్యక్షులు అయిన శ్రీ కైప్రియానుకు తన సహచారుడు సందేశం పంపిస్తూ, మనం అయనకు సైప్రస్‌కు మద్దతుగా వున్నామని హామీనివ్వాలని సూచించగా సభికులు కరతాళధ్వనులు గావించారు.

ముగింపులో శ్రీమతి గాంధి "ఇది ప్రాచీన నగరము అధునికమయినదికూడా. మీ అందరకు సుస్వాగతం" అనగానే మళ్ళీ హర్షధ్వానాలు వినిపించాయి.

ఓడ తలక్రింగులై 100 మంది గల్లంతు

మనిలా, నవంబర్ 23

ఇక్కడికి 7[illegible] కిలోమీటర్ల దూరంలో మిందనావో దీవికి ఈశాన్యంగా నిండ్రంలి ప్రయోజకుల ఓడ తలక్రిందులై 20[illegible] మంది నీట మునిగిపోయారు. ఇద్దరి శవాలు దొరికాయి. మరో [illegible] మందిని రక్షించారు.

సోమవారం ఓడకు ఫాములో చిక్కుకున్నప్పుడు ఈ ప్రమాదం సంభవించింది.

నవంబరు 26 ఐచ్ఛిక సెలవుగా ప్రకటన

హైదరాబాద్ నవంబర్ 23

అర్బయిన్ (చెహల్లుమ్) పండుగ పండ్రువుగా నవంబర్ 26వ తేదీకి బదులుగా 28న ఐచ్ఛిక సెలవుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

ఎఫ్. ఏ. ఓ. అధ్యక్షుడుగా తిరిగి స్వామినాథన్ ఎన్నిక

రోమ్, నవంబరు 23:

డా. ఎం. ఎస్. స్వామినాథన్ సమితి ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్. ఏ. ఓ) అధ్యక్షుడుగా తిరిగి ఎన్నికయినారు. అయన ఇలా ఎన్నికకావడం ఇది రెండవ సారి. ఆ పదవిలో అయన రెండేండ్ల పాటు ఉంటారని ఎఫ్. ఏ. ఓ. తెలియచేసింది.

49 దేశాలకు సభ్యత్వంగల ఎఫ్. ఏ. ఓ. కౌన్సిల్‌కు ఈ ఎన్నిక మంగళవారం జరిగింది.

క్రూయిస్‌మిసలీ పరీక్ష విఫలం

వాషింగ్టన్, నవంబర్ 23:

పరీక్షార్థం ప్రయోగించిన క్రూయిస్ మిసలీ ఉటాలో కూలిపోయింది అమెరికా రక్షణశాఖ ఈ సంగతి తెలియచేసింది. మూడు రోజుల క్రితం ఈ ప్రయోగం జరిగిందని వారన్నారు.

బ్రిటన్‌లో పచేనెలారంభంలోను, ఇటలీలో వచ్చే ఏడాది మొదట్లోను వీటిని నెలకొల్పే కార్యక్రమానికి ఇందువల్ల ఎలాంటి భంగం ఉండదని పెంటగన్ తెలియచేసింది.

నేల మీది నుండి, సముద్రం మీది నుండి ప్రయోగించేందుకు వీలయిన ఈ మిసలీని 11సార్లు ప్రయోగించి చూడగా 4 సార్లు ఆ ప్రయోగాలు విజయవంతమైనాయని, క్రూయిస్ మిసలీ పరీక్ష విఫలంకావడం ఇది రెండవసారి అని, ఇది మూనవలోపంవల్లనేనని వారన్నారు.

త్రీవ్రతతో పెట్రోవారి శవ్వడి 5 గం. వ్యత్యా

పూనా నవంబరు 23:

గతరాత్రి [illegible] పెట్రోవారి జీప్ ఒక ప్రమాదం గురయింది. ఫలితంగా పెట్రోవారి తుడుమండి పోలీసులు పూర్తయి గాయపడ్డారు.

నకిలీ రు. 100 నోట్లు: పిలిం ప్రముఖుల అరెస్టు

బొంబాయి, నవంబర్ 23:

నకిలీ వంద రూపాయల నోట్ల కేసు సందర్భంగా ఐదుగురు పిలిం ప్రముఖులను ఒక స్మగ్లరు వారిని మేజిస్ట్రేటు ఉత్తర్వుపై పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. ఈ పిలిం ప్రముఖులు నిర్మాత, సహాయ దర్శకుడు, ముఖ్య సహాయ దర్శకుడు, కళాదర్శకుడు, సహాయ కళా దర్శకుడు.

సహార్ వార్గా వద్ద వున్న స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా శాఖ క్యాషియరు చేసిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ముందు అసిస్టెంట్ అర్టు డైరెక్టరును అరెస్టు చేశారు. అయనను ప్రశ్నించగా పిలిం నిర్మాత తమకు రు. 100 నోట్ల కట్ట ఇచ్చినట్లు తెలిపారు. దాని మీదట నిర్మాతను, ఎక్స్ట్రా వేషం వేసే కుర్రవాడిని 19న- తేదీన సి. బి. ఐ. అరెస్టు చేశారు.

మెదక్ జిల్లాలో 47 వేల ఎకరాలకు సింగూరు డామ్ నుంచి నీరు

సంగారెడ్డి, నవంబరు 23:

దాదాపు పూర్తి కావస్తున్న సింగూర్ డామ్ నుంచి మెదక్ జిల్లాలో 47 వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలు కేటాయించిందని అందోల్ తాలూకా చీఫ్ మాల్‌లో జరిగిన రాజీవ్ శాంతి ప్రారంభోత్సవం చేస్తూ పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ కె. రామచంద్రరావు సోమవారంనాడు తెలియచేశారు.

రూ. 2.42 లక్షల ఖర్చుతో నిర్మించనున్న బలహీన వర్గాల కాలనీకి అయన శంకుస్థాపన చేశారు. రు. [illegible] లక్షల ఖర్చుతో ఏర్పాటయిన ఉక్షిత మంచినీటి పథకానికి ప్రారంభోత్సవం చేశారు.

జిల్లాలో ఘోరమైన జలాలు ఎక్కువ లోతునే లభ్యం కావలన్న నిపుణుల అభిప్రాయాన్ని పురస్కరించుకొని దాన్ని ఉపయోగంలోకి తెచ్చి మరింత ఘోరమైన పరిస్థితి నివారించడానికి కల్పించాలని ప్రభుత్వము నిశ్చయించిందని శ్రీ రామచంద్రరావు అన్నారు. మెదక్‌లో వర్కింగ్ కర్మాగారం ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతించిందని చెప్పారు.

రవాణా శాఖ మంత్రి శ్రీ సత్యనారాయణ ప్రసంగిస్తూ, తెలుగుదేశం ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన ఎన్నికల దాగ్దానాలు నిలబెట్టుకోడానికి యత్నిస్తోందని అన్నారు. సామాన్యుని జీవితం మెరుగు పరచడానికి అంకితమైందని చెప్పారు.

ఈ జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో 600 బస్సులు మాత్రమే తిరుగుతూ ఉండేవనీ, ప్రస్తుత ప్రభుత్వం రూ. 34 కోట్ల ఖర్చులో వాటిని రెట్టింపు (1200) చేసిందనీ, త్వరలోనే వాటి సంఖ్య 2000 కు పెంచుతుందని ఆయన వివరించారు. మారుమూల గ్రామం ప్రజలకు కూడా బస్సు సౌకర్యం కల్పిస్తుందన్నారు.

రోడ్లు మరమ్మతులు, మెయింటెనెన్సుకు విపరీతంగా ఖర్చు అవుతోందని, రోడు సరిగా తీర్చ ఆర్. టి. సి. కి ఖర్చు పెడుగుతోందని, లక్ష రూపాయలతో నిర్మించే బస్సు స్టాండులకు శంకుస్థాపన చేసి ప్రసంగిస్తూ మంత్రి చెప్పారు.

జిల్లా కలెక్టరు శ్రీ హృదయ రంజన్, శాసన సభ్యులు శ్రీ వెంకటరెడ్డి (నారాయణ్ ఖేడ్) కూడా మాట్లాడారు గ్రామ సర్పంచ్ తొలుత స్వాగతం పలికారు. శ్రీ పైదుల్లా వందన సమర్పణ చేశారు.

కదిలీ రు. 100 నోట్లు: పిలిం ప్రముఖుల అరెస్టు

క్రీడల పోటీలకు 25న ఫైనల్ టీము సెలెక్షన్

నల్గొండ, నవంబర్ 23:

రాష్ట్రస్థాయిలో జరిగే క్రీడల పోటీలలో పాల్గొనేందుకు నల్గొండజిల్లా క్రీడామండలి కోకో, కబడ్డీ అటలకు నవంబరు 25 ఉదయం 11 గం. లకు నాగార్జున డిగ్రీ కళాశాల గ్రౌండులో బాల బాలికల ఫైనల్ టీము సెలెక్షన్ ఉంటుందని నల్గొండజిల్లా క్రీడామండలి కార్యదర్శి శ్రీ పణికుమార్ తెలిపారు.

డిసెంబరు 10న అదే కళాశాల గ్రౌండులో బాలురకు ఫుట్‌బాల్, బాలబాలికలకు వాలీబాల్‌లో ఫైనల్ సెలెక్షన్లు ఉంటాయని ఆర్. డి. వో. తెలిపారు.

కోకో, కబడ్డీ టీములకు నిజామాబాదులో నవంబర్ 28 నుండి 30వ తేదీ వరకు, వాలీబాల్, ఫుట్‌బాల్ టీములకు విజయవాడలో డిసెంబర్ 16 నుండి 18 వరకు రాష్ట్రస్థాయి క్రీడల పోటీలుంటాయని శ్రీ పణికుమార్ తెలిపారు.

జిల్లాలోని బాల బాలికల టీములు 25 నవంబర్‌న డిగ్రీ కళాశాల ఆవరణకు రావలసిందిగా కోరారు. (కం)

త్వరలో ప్రధాని అస్సాం సందర్శన

న్యూఢిల్లీ, నవంబరు 23:

త్వరలోనే అస్సాం సందర్శించగలమని ఆశిస్తున్నామని ప్రధాని శ్రీమతి గాంధి అన్నారు.

అస్సాంలో యిప్పుడు పరిస్థితి ప్రశాంతంగా వుందని అక్కడి సమస్య రాజకీయమైనదేనని అమె అన్నారు.

పంజాబ్‌లో తీవ్రవాదుల కార్యకలాపాలు సమస్యగా తయారయ్యాయని వారి సంగతి తేల్చిన తరువాతే రాజకీయ నాయకులతో జరిపే చర్చలు అర్థవంతంగా వుంటాయని ప్రధాని అన్నారు.

ఆర్థిక పరిస్థితిపై అధునాతన సాంకేతిక విజ్ఞాన ప్రభావం పరిశీలన

న్యూఢిల్లీ, నవంబరు 23:

కామన్‌వెల్త్ దేశాల ఆర్థిక పరిస్థితిపై అధునాతన సాంకేతిక విజ్ఞాన వినియోగ ప్రభావం గురించి అందరకు ఒకరొకరు తెలియచేసే విషయం కామన్‌వెల్త్ దేశాధినేతల సమావేశం పరిశీలించవచ్చు.

1982-83 సంవత్సరాల్లో జినీవాలో కామన్‌వెల్త్ దేశాల కార్మిక, ఉపాధి మంత్రుల సమావేశాలు రెండేరకు సిఫారసు చేశాయి. ఇందులు సంబంధించిన పత్రాన్ని బుధవారం నుంచి జరుగుతున్న కామన్‌వెల్త్ అధినాయక సమావేశం ప్రతినిధులకు అందజేశారు.

బస్, లారీ ఢీ: ఇద్దరి మృతి

తూర్పుగోదావరి, నవంబర్ 23:

ఈ ఉదయం హైదరాబాదునుంచి నిజామాబాదు వెడుతున్న ఆర్. టి. సి. సూపర్ డీలక్స్ బస్‌ను తూర్పుగోదావరి ఒక కి.మీ. దూరంలో లారీ ఢీకొనగా ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. మరో 20 మంది గాయపడ్డారు.

వీరిలో లారీ, బస్ డ్రయివర్లు సహా నలుగురి పరిస్థితి తీవ్రంగా వుంది. గాయపడినవారిలో నికింద్రాబాదులోని గాంధి ఆసుపత్రిలో చేర్చడానికి తీసుకువెళ్లారు.

హనుమంతరావు దీక్ష విరమణ

హైదరాబాదు నవంబర్ 23:

ఇక్కడ గోల్‌నాక్ నుండి రామంతపూర్ రోడ్డు వెడల్పు చేసే పని ఫిబ్రవరి 1వ తేదీలోగా చేపడతామని మునిసిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి శ్రీ వినాయక్ హోమీ యిచ్చినందున, మాజీ మంత్రి పి. సి. సి. (ఐ) సంయుక్త కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావు నిరాహార దీక్ష విరమించారు

రోడ్డు వెడల్పు చేసినప్పుడు పాడుల స్థలానికి పరిహారం చెల్లించడానికి దుకాణాలు పోయిన వారికి అంబర్‌పేట మునిసిపల్ మార్కెట్లో దుకాణాలు కేటాయించడానికి అధికారులు అంగీకరించారని శ్రీ హనుమంతరావు తెలియజేశారు.

రోడ్డు మరమ్మతుపని వెంటనే ప్రారంభమవుతోందని అయన అన్నారు. ఇది ప్రజా సమస్య అని వి. జె. పి. నాయకుడు శ్రీ నరేంద్ర అన్నట్లు రాజకీయ స్టంటు కాదని శ్రీ హనుమంతరావు దీక్ష విరమణ సందర్భంగా జరిగిన సభలో కాంగ్రెస్ (ఐ) ప్రదేశ్ నాయకుడు శ్రీ కె. రోశయ్య ప్రభృతులు ప్రసంగించారు.

ఎన్. టి. ఆర్. ఇంటి వద్ద ప్రదర్శన

హైదరాబాదు, నవంబరు 23:

పార్టీ ఫిరాయింపులను తెలుగుదేశం పార్టీ ప్రోత్సహించడంపట్ల నిరసన తెలిపేందుకు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఇంటిముందు ప్రదర్శన జరిపాలని రాష్ట్రీయ సంజయ్‌మంచ్ రాష్ట్ర విభాగం నిశ్చయించింది. మంచ్ నుంచి పార్టీ ఫిరాయించి తెలుగుదేశంలో చేరిన పార్టీ గంగయ్య తమ శాసన సభ్యత్వానికి రాజీనామా ఇవ్వాలని ఒత్తిడి చేయనలచింది.

ఈ పార్టీ రాష్ట్ర విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీ రవీంద్ర ముదిరాజ్ పార్టీ అభిప్రాయంలో ఏకీభవించారని అయన గుర్తు చేశారు. అలాంటి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఈ పని ఎలా చేశారని ప్రశ్నించారు.

తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఉపేంద్ర శ్రీ గంగయ్యను కలిసి పార్టీ సార్లు తమ పార్టీలో చేరమని కోరారని, నిజామాబాద్‌జిల్లా పార్టీ అధ్యక్షుణ్ణి చేస్తామని, ఆయన పార్టీ మరది శ్రీ వి. లక్ష్మీపతికి కామారెడ్డి మార్కెట్ కమిటీ అధ్యక్షుణ్ణి చేస్తామని ఆశచూపారని కూడా శ్రీ ముదిరాజ్ ఆరోపించారు.

పోలీసుల కళ్లలో కారం కొట్టిన తల్లీ కూతుళ్ల అరెస్టు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, నవంబరు 23:

కర్నూలు జిల్లా, కోవెలకుంట్లలో మంగళవారం సాయంత్రం పోలీసుల కళ్లలో కారంపొడి చల్లిన మొనమ్మను, ఆమె కూతురు రామలక్ష్మమ్మను పోలీసులు అరెస్టు చేశారు.

ఎరికల బుడ్డన్న ఇంటిపై పోలీసులు దాడి చేశారు. పోలీసులను చూడగానే బుడ్డన్న, అయన కుమారుడు రెండు జడ్ బ్యాగులతో ఇంటి నుండి పారిపోయారు. పోతూ పోతూ పోలీసులను బెదిరించడానికి రెండు నాటు బాంబులను విసరివేసి ప్రేల్చారు. అయితే ఎవరూ గాయపడలేదు.

వారివద్దవున్న బ్యాగులలో నాటు బాంబులున్నాయని పోలీసులు అనుమానించారు.

ఈ దాడి సందర్భంగానే పోలీసుల కళ్లలో తల్లీ కూతుళ్లు కారంపొడి చల్లారు.

కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

బాంబులతో దాడి: ఒకరి మృతి

ప్రకాశంజిల్లా గలిజేరుగుళ్ళ గ్రామంలో సోమవారం రాత్రి ఇద్దరు విరోధులు నాటుబాంబులతో గుంటక చిన నరసయ్యపై దాడి జరిపారు. ఫలితంగా అయన అక్కడికక్కడే మరణించారు. మరో ముగ్గురు గాయపడ్డారు.

చిన్న నరసయ్య మరోముగ్గురు "చిన్న సరిగేసు" సందర్భంగా వీధి గుండెందగ్గర నిల్చొనివుండగా విరోధులు వెనకనుంచి బాంబులు విసిరారు.

ఈ హత్యకు కారణము ఎంచాయతీ ఎన్నికలేనని తెలుస్తోంది.

ఆ గ్రామంలో పోలీసు బృందాలను వుంచారు.

బస్సు - ట్రాక్టరు ఢీ: ఇద్దరి మృతి

తూర్పుగోదావరిజిల్లారాజానగరం సమీపంలోని ఎదురుమెరకవద్ద టూరిస్ట్‌బస్ ఎదురుగా వచ్చే ట్రాక్టర్‌ను గత అదివారం ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు మరణించారు.

టూరిస్ట్‌బస్ నల్గొండజిల్లా కోదాడ నుండిఅన్నవరంకు యాత్రికులతో బయలుదేరింది. ఎదురుమెరకవద్ద ట్రాక్టర్‌ను ఢీకొనడంలో 11 మంది గాయపడ్డారు. ట్రాక్టర్ డ్రైవర్‌తో అయిదుగురుకూలీలు ఉన్నారు.

గాయపడిన వారిని రాజమండ్రిప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చగా నందవాడ గ్రామానికి చెందిన ఇద్దరు కూలీలు సోమవారం నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు ఎల క్ట్రిషియన్లుగా చెప్పుకొని వచ్చి ఒంటరిగా ఉన్న శ్రీమతి వనజాతమ్మ శరీరంపైగల బంగారు నగలను బలవంతంగా ఎత్తుకొని పారిపోయినట్లు తెలుస్తోంది.

నగలు ఇవ్వడానికి అమె నిరాకరించడంతో 5-30 ఏళ్ళ మధ్య వయస్కులైన అదుండంగులు అమెను గుద్దినట్లు తెలిసింది. దొంగలు వెళ్ళిపోయాక అమెపెట్టిన కేకలకు ఇరుగుపొరుగువారు వచ్చి అమెను చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో చెర్చాక రాత్రి 8.45 గంటలకు అమె చనిపోయింది.

చీరాల టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

ఏలూరు మున్సిపల్ కమీషనర్ ఇల్లపై ఎ.సి.బి.వారి దాడులు

ఏలూరు మున్సిపల్ కమీషనరు శ్రీ ఇ. రామచంద్రారెడ్డి ఇళ్ళపైన, ఆయన ఆఫీసుపైన, నెల్లూరులోని ఆయన కుమారుని ఇంటిపైన ఏకకాలంలో ఎ. సి. బి. అధికారులు దాడులు జరిపారు. ఇళ్లు ఇళ్ళ స్థలం, బంగారు నగలు, చెండి సామగ్రి, బాంకు బాలెన్సులు, నగదు, ఇంటి సామగ్రి మొత్తం కొన్ని లక్షలు విలువ చేసే ఆస్తిపాస్తులు ఆయనకు మించి శ్రీ ఇ. రామచంద్రారెడ్డికి వున్నట్లు ఎ. సి. బి. వారు కనుగొన్నారు. ఇంకా పర్యావేక్షణ జరుగుతోంది.

మున్సిపల్ కమీషనర్‌ను సస్పెన్షన్‌లో వుంచవలసిందిగా ప్రభుత్వాన్ని ఎ. సి. బి. డైరెక్టర్ కోరారు.

చీరాలలో దోపిడి: వృద్ధురాలి హత్య

చీరాల పట్టణంలోని పేడివారి వీధిలో మంగళవారం రాత్రి నలుగురు దుండగులు ఒక వృద్ధురాలి ఇంట్లో ప్రవేశించి అమె రొంటి మీదగల రూ. 25 వేలు విలువ గల బంగారు ఆభరణాలను ఎత్తుకుపోయారు.

తన వొంటిపై వస్తువులను తీసుకొంటున్నప్పుడు ఆ వృద్ధురాలు ప్రతిఘటించగా, ఆ దొంగలు అమె గొంతు నులిమి చంపివేశారు.

ఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం ప్రకారం మంగళవారం రాత్రి 7 గంటల ప్రాంతంలో పేడివారి వీధిలోని శ్రీమతి గంగపట్నం వనజాతమ్మ(81) ఇంట్లోకి నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు ఎలక్ట్రిషియన్లుగా చెప్పుకొని వచ్చి ఒంటరిగా ఉన్న శ్రీమతి వనజాతమ్మ శరీరంపైగల బంగారు నగలను బలవంతంగా ఎత్తుకొని పారిపోయినట్లు తెలుస్తోంది.

నగలు ఇవ్వడానికి అమె నిరాకరించడంతో 5-30 ఏళ్ళ మధ్య వయస్కులైన అదుండంగులు అమెను గుద్దినట్లు తెలిసింది. దొంగలు వెళ్ళిపోయాక అమెపెట్టిన కేకలకు ఇరుగుపొరుగువారు వచ్చి అమెను చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో చెర్చాక రాత్రి 8.45 గంటలకు అమె చనిపోయింది.

చీరాల టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

సర్జలైట్ అరెస్టు

సి. పి. ఐ (ఎం. ఎల్) అజ్ఞాత దళం నాయకుడు తాళారి సత్యనారాయణను మంగళవారం ఉదయం పరకాల్ సమీపంలో సర్కిల్ ఇన్‌స్పెక్టరు అరెస్టుచేసి, అయన వద్ద నుండి ఒక నాటు రివాల్వర్‌ను, 2 బాంబులను స్వాధీనం చేసుకున్నారు.

వరంగల్, అదిలాబాద్, కరీంనగర్ జిల్లాలలో జరిగిన హత్య, దోపిడీ కేసులలో సత్యనారాయణకు ప్రమేయముంది. ఆయనపై జైలు నుండి విడుదలై ఈ ఏడాది జూన్ 25 నుండి అజ్ఞాతంలోకి వెళ్లాడు.

ఈ ఏడాది అగస్టులో అదిలాబాద్‌జిల్లా, దేవాయిగూడెంలో దోపిడీకి ప్రయత్నించాడని, గ్రామస్థులు తమ ప్రయత్నాన్ని వమ్ముచేశారని సత్యనారాయణ అంగీకరించారు.

అగ్ని ప్రమాదం

విజయనగరంలోని కొనిసీ వీధిలో మంగళవారం జరిగిన అగ్నిప్రమాదంలో రు. 1,30,000 లు అస్తి నష్టం జరిగింది.

ఈ అగ్నిప్రమాదంలో 98 కాపాడు ఇళ్ళు, ఒక పశువుల కొట్టం, రెండు కిళ్ళీ దుకాణాలు, ఒక వర్క్‌షాప్ దగ్ధమైనట్లు ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి వర్తమానం అందింది. ప్రాణ నష్టం, పశునష్టం జరగలేదు.

టి. వి. లో ప్రెస్ పిలిస్తో ఇంటర్వ్యూ

న్యూఢిల్లీ, నవంబరు 23:

24 వ తేదీ ఉదయం 8.30 కి ఢిల్లీ దూర్‌దర్శన్ కేంద్రం ద్వారా అడ్వకేట్ ప్రెస్ పిలిస్‌తో ఇంటర్వ్యూను ప్రసారం చేస్తుంది.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాద్, నవంబరు 23:

హైదరాబాద్ మార్కెట్‌లో ధరలు కిందివిధంగా వున్నాయి:

బియ్యం:		
మసూరి	పాతది	రు. 330.00
హంస		రు. 260.00
సాంబార్		రు. 340.00
జొన్నలు తెల్లని		రు. 225.00
పచ్చని		రు. 150.00
మొక్కజొన్న లోకల్		రు. 150.00
రాగులు		రు. 140.00
వడ్లు		రు. 145.00
గోధుమ		
బచ్చి		రు. 140.00
పర్వతి		రు. 170.00
శనగలు		రు. 350.00
అపరిపక్వ		రు. 685.00
నువ్వులు		రు. 730.00
మర్చి పిల

తిమ్మాపురం ప్రాథమిక పాఠశాల దుస్థితి

అలూరు, నవంబర్ 23:

సుమారు 21 సంవత్సరాల నుండి అలూరు తాలూకా తిమ్మాపురము గ్రామములో ఉన్న ప్రాథమిక పాఠశాల ఎలాంటి రిపేరికి నోచుకోలేదు. ఆ గ్రామములో దాదాపు 70 యిండ్లు గిలవు. సమితి పాఠశాల అయినందువల్ల పాఠశాలకు తలుపులు లేవు, కిటికీలు లేవు. ఇవి లేక దాదాపు 10 సంవత్సరాలు కావస్తున్నది. వర్షా కాలంలో పాఠశాల మరీ ఆధ్వాన్నంగా తయారు అవుతుంది. పైకప్పు పరిగ్గాలేక వర్షం నీరు అంతా బడిలో ప్రవహిస్తుంది.

ఉపాధ్యాయునికి కనీసం కుర్చీ అయిన లేదు. మేజా కూడా లేవు విద్యార్థులకు వ్రాసి చూపించాలన్నా నల్లబల అయినా లేవు. పిల్లలు నేలపై కూర్చోవలసిందే, ఇన్ని అవస్థలు పాలు అవుతున్న గ్రామ ప్రజాప్రతినిధులకు మాత్రం చీమ కుట్టి నట్లు అయినా అనిపించదు.

ఆ గ్రామం వెళాలన్నా కనీసం రోడ్డు సౌకర్యం లేదు. గ్రామ యువ నాయకుడు శ్రీ బి. శ్రీనివాసులు ఇది వరలో ఎన్ని సార్లు అధికారుల దృష్టికి తెచ్చినా ప్రయోజనం లేక పోయింది. ఆ గ్రామంలో ఎందరో ఇతర చోట్ల తమకు వుపకుని విద్యా వంతులైన నిరుద్యోగులు చాల మంది. కలరు. వారు ఉద్యోగపేటలో తిరిగి దొరక్క రైతు పనిచే పరమావధిగా నమ్మి వ్యవసాయం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారు పరిశ్రమల కేంద్రం ద్వారా ఉపాధి కల్పిస్తారని ఎవరూ తమకు తెలిపలేదని, మారు మూల గ్రామం అయినందున అధికారుల దృష్టికి మేము కనబడలేదని అయన అన్నారు. (కం)

అలూరు తాలూకాలో పరిశీలక బృందం పర్యటన

రాష్ట్ర పరిశీలక బృందానికి చెందిన ఇరవై మంది సభ్యులు ఈ నెల 18న అలూరు తాలూకాలోని హెబ్బటం హోళగుంద, ఎల్లార్తి గ్రామాలను సందర్శించారు.

ఈ సందర్భంగా హెబ్బటం గ్రామ సర్పంచ్ శ్రీ హెచ్. సీతారామిరెడ్డి, వారికి ఒక విన్నపం అందిస్తూ, 8 వందల మీటర్లు కరోసిన్, నూనే సరిపరాకా వలసియుండగా 2 వందల లీటర్లమా త్రమే తమ గ్రామానికి సరిపరా అవుతున్నదని వెంటనే 8 వందల లీటర్లనూ తాము సంపిణీ చేయడానికి ఉత్తరువు ఇవ్వాలని వారిని కోరారు. ఆర్. డి. వో శ్రీ పి. కృష్ణయ్య కరోసిన్ నూనే ఇట్టాడారు, తగు చర్యలు తీసుకొంటామని అయనకు తెలిపారు.

15 రోజుల నుండి మధ్యాహ్న భోజనం అందడం లేదని శ్రీ సీతారామిరెడ్డి వారికి చెప్పారు. పరిశీలక బృందం మార్లమడి గ్రామ సమీపాన ప్రవహించే తుంగభద్ర ఉపనది అయిన హగరినదిని సందర్శించారు. హగరినదికి వంతెన నిర్మాణం వెంటనే చేపట్టాలని ఆ గ్రామ ప్రజలు బృందానికి విజ్ఞప్తి చేశారు, వంతెన నిర్మాణానికి అర్చు ఏమేరకు జరగవచ్చునని, బృందం వారు యింజనీర్లను అడిగా "3వందల మీటర్ల పొడవు వంతెనకు 14 లక్షల రూపాయలు అర్చు కాగలదని ఇంజనీర్లు తెలిపారు.

సరిహద్దుగా అంటున్నందు వల్ల గ్రామం వంతెన కర్ణాటకకు చెందుతుంది. మీరా సగం రాష్ట్రానికి చెందుతుందని అందువల్ల చొరవగా వంతెన నిర్మాణం పనిని చేపట్టాలని ఇంజనీర్ల బృందానికి తెలిపారు. హోళగుంద గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలోని దాదాపు 6 నెలల నుండి ఒక గదిలో వృదాగా పడి పోయిన 16 క్వింటాళ్ల బియ్యం 160 కేజీల కంది పేరలు, 4 డబ్బాల నూనే చేడిపోయి పుడుగులు పట్ట పడు తలను పరిశీలక బృందానికి చెందిన ఇద్దరు ఎం. ఎల్. సి. లు, అదొని శాసన సభ్యుడు శ్రీ ప్రకాశ్ జైన్ వారిని పరిశీలించి కొంత పరుకును కాగితంలో పొట్లం కట్టుకొని వెళ్లారు. ఈ సందర్భంగా బృందం వారు మున్సిం మత స్థల యాత్రాస్థలమైన ఎల్లార్తి గ్రామాన్ని సందర్శించారు. తగిన వసతి సౌకర్యాలు లేక యిబ్బందిని యాత్రికులు ఎదుర్కొంటున్నారని యాత్ర స్థలాభివృద్ధికి తగిన చర్యలు చేపటాలని ఆ గ్రామ ప్రజలు పరిశీలక బృందాల వారికి విజ్ఞప్తి చేశారు.

(కం)

కదిరి, ధర్మవరంలో టి. టి. డి. కల్యాణ మంటపాలు

అనంతపురం, నవంబర్ 23:

కదిరి, ధర్మవరంలో తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మంటపాలు నిర్మిస్తుంది. ఒక్కొక్క కల్యాణ మంటపానికి రు. 17 లక్షలు ఖర్చవుతుంది. శాసన సభ్యుడు శ్రీ జి. నాగిరెడ్డి ఈ విషయం తెలిపారు.

ప్రస్తుతం అనంతపురం పట్టణంలో మాత్రమే టి. టి. డి. కల్యాణ మండపం నిర్మిస్తున్నది.

హరిజన బాలిక మానభంగం

అనంతపురం, నవంబర్ 23

ద్రోణాపలం అలూరా యూపరేన్నె గ్రామ మునసబు బి. చిన్నారెడ్డి నెల 11 రేపిన 16 ఏండ్ల హరిజన బాలిక తిప్పమ్మను బొలంలో పని వుందని తీసుకెళ్ళి అక్కడ అత్యాచారం జరిపాడని పైగా గ్రామ పెద్దలచే పంచాయితీ జరిపించినందుకు హరిజన వాడిపై మరు నాడు దాడి చేసి 9 మందిని గాయపరచాడని రామకృష్ణ తెలిపాడు. సబ్ కలెక్టరు 14న వచ్చి గ్రామాన్ని సందర్శించారని నిందితునిపై చర్య గైకొనలేదని స్థానిక ఎం. ఎల్. ఎ. మద్దతుతో కేసు మాఫీకి కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. (పి)

వరద బాధితులకు ఎం. ఎల్. ఏ వసూలు 91 వేలు

హిందూపురం, నవంబర్ 23:

వరద బాధితుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి సమర్పించడానికి హిందూపురం యం. యల్. ఎ. శ్రీ రంగనాయకులు యింతి వరకు 91 వేలు వసూలు చేశారు. ఇందులో ఒక్క నూపర్ స్పిన్నింగ్ మిల్సు వర్కరు వగైరాలు కలిసి 40 వేలుపైచిలుకు ఇచ్చారు.

అగాదంలోకి త్రోసిన గ్రామోదయ

నిరుద్యోగ నిర్మూలనకు, గ్రామోదయ పథకం క్రింద ఏలాంటి హామీలు లేకుండా 25 వేల వరకు డబ్బు యిచ్చి పరిశ్రమలు పెట్టిస్తామని పెద్ద అర్భాటంగా ప్రచారం జరగడంతో విద్యావంతులు నిరుద్యోగులు చాల మంది తహసీల్దారు ద్వారా డి. డి. ఓ. ద్వారా సౌత్ సెంటర్ ద్వారా అప్లికేషన్స్ యిచ్చారు.

వందపై చిలుకు పథకాలు చూపారు. అందరు ఉత్సాహంతో తహసీల్ కార్యాలయం వద్దకు 13, 14 తేదీలలో వెళ్ళి గంటల కొద్ది పడిగావులు పడి విరక్తుల్ అయ్యారు. వెళ్ళడం విషయం ఏమిటని విచారిస్తే ప్రతి వల్లకు ఒక్కటి, ఎట్టణానికి 4 అవకాశాలు వున్నాయని తిప్పింది. అందుచేత చాల మందితో ఉత్సాహం పెల్లుబికి, ఆశలు రేకెత్తింది అహుదంలోని శ్రీనివాస గ్రామోదయ పథకం కేవలం ఎన్నికల స్టంటు లాంటిదని పలువురు నోళ్ళలో ప్రతిధ్వనించింది.

17 మంది ఎం. పి. ల అరెస్టు

న్యూఢిల్లీ, నవంబర్ 23:

శ్రీలంకలో "తమిళుల మూకుమ్మడి హత్య"లకు నిరసనగా అధ్యక్షుడు జయవర్ధనే ఎదుట సల్లజంధాల ప్రదర్శనకు యత్నించిన 17 మంది డి. ఎం. కె. కు చెందిన పార్లమెంటు సభ్యులు బుధవారం అరిస్టయినారు.

2000 మంది ప్రదర్శకులను కావు వెల్లు శిఖరాగ్ర సమావేశం జరిగే విజ్ఞాన భవన్‌కు మూడు కిలోమీటర్ల దూరంలో వార్తు అవెన్యూవద్ద పోలీసులు చుట్టుముట్టి నిలిపివేశారు.

జలంధర్‌లో బాంకు దోపిడి

జలంధర్, నవంబరు 23:

సాయుధులైన ఇద్దరు సిక్కు యువకులు నేటి మధ్యాహ్నం యిక్కడి లక్ష్మి కమర్షియల్ బాంకు గొరయా బ్రాంచిలో ప్రవేశించి పిస్టల్ చూపి బెదిరించి రూ. 1,50 లక్షలు దోచుకున్నారు.

దోపిడీ అనంతరం మోటారు సైకిల్‌పై పారిపోయారు.

సంత్ ఎన్నికపై దావా కొట్టివేత

న్యూఢిల్లీ, నవంబరు 23:

1978 మార్చిలో రాజ్యసభకు శ్రీ కె. సి. పంత్ ఎన్నికను సవాల్ చేస్తూ యు.పి. శాసన సభ్యురాలు కుమారి శారదా దేవి వేసిన దావాను సుప్రీంకోర్టు నేడు కొట్టివేసింది.

అనంతపురం జిల్లా చెన్నమనాయని కోట గ్రామంలో జాతీయ గ్రామీణాభివృద్ధి వారి రుణాలను గిరిజన మహిళకు అందజేస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ జె. సి మొహంతి, సభాధ్యక్షులు శ్రీ. జకారియా, సహకార సెంట్రల్ బాంకు అధ్యక్షుడు శ్రీ నరసింహారెడ్డి.

హెపటైటిస్ వ్యాధికి కొత్త రకం వందు

హైదరాబాదు, నవంబర్ 23:

మనుషులలో కానవచ్చే "హెపటైటిస్"ను ఎదుర్కొనేందుకు శక్తి వంతము, సురక్షితము అయిన వాక్సిన్ తయారు కావస్తోందని ఎడింబరో కళ్ళకి విద్యాలయ అధ్యాపకులు శ్రీ కెనెత్ ముర్రే వెల్లడించారు.

జెనిటిక్ ఇంజనీరింగు శాస్త్రంలో ప్రవీణుడుగా భావింప బడుతున్న శ్రీ ముర్రే ఈ కొత్త వాక్సిన్ ధర త్వరగా వుండగల దిన్నాడు. లక్షలాది ప్రజలకు ముఖ్యంగా వర్ధమాన దేశాలలో ఇదివర ప్రసాదం వంటిదని చెప్పారు. హెపటైటిస్ వ్యాధివలన కాలేయం తీవ్రంగా దెబ్బతింటుంది.

లివర్ క్యాన్సరుకు ఇది విరుగుడుగా కూడా పని చేయవచ్చని ఆశింప బడుతున్నది. ప్రయోగశాలలో లివర్ క్యాన్సర్‌తో ఈ హెపటైటిస్-బి వ్యాధికి దగ్గర సంబంధం వున్నది. తీవ్రమయిన కామెర్ల వ్యాధి మూడు లక్షణాలలో ఈ వ్యాధి కూడా ఒకటి. జ్వరం, వణుకుడు, నరాల బలహీనత ఈ కాండిన్ లక్షణాలు. సైగా తరచు ఉదరకోశంలో ఏర్పడుకుంటి. అకాల మరణం కూడా సంభవం.

శ్రీ ముర్రే తమ ప్రసంగంలో 1978 సెప్టెంబరులో ప్రారంభమయినదని హోలెండులో తనతో పాటు ఒక బృందం ఈ కృషిలో నిమగ్నమయిందని. ఈ వాక్సిన్ చింపాంజీలను ఈ హెపటైటిస్ వ్యాధి నుంచి కాపాడవచ్చని తేలిందని వివరించారు, మనుషులకు గొరిల్లాలకు కొన్నిరకాల జంతువులకు యీ వ్యాధి సంక్రమిస్తున్నదని నిర్ధారణ అయిందన్నారు. వాక్సిన్‌పై అధ్యయనాలు తుది దశలో వున్నవని ప్రాథమిక టాక్సికలజికల్ పరీక్షలలో సాగుతున్నవని చెప్పారు. మనుషులపై కూడా యీ వాక్సిన్ ఉపయోగించి చూడవచ్చని ఆశిస్తున్నామన్నారు.

చింపాంజీలకు ఇది వాడి చూడగా యాంటిబాడీస్ సృష్టి అయినట్లు తేలిందని. కిరల్ బ్రూటోన్‌తో కలిపి ఇవ్వగా వ్యాధి లక్షణాలు కనుపించలేదని వివరించారు.

ప్రపంచంలో 20 కోట్ల మంది ఈ వ్యాధిని వ్యాపింప జేస్తున్నారు. వారిలో ఏటా 250 వేల మంది వర్ధమాన దేశాల వారే వున్నారు ప్రస్తుతం ఒక అమెరికన్ కంపెనీ ఈ మందును తయారు చేస్తున్నది. మూడుసార్లు వాడికానికి 100 డాలర్లు ఖర్చు అవుతుంది. కనుక ధనిక సమాజాలు మాత్రమే భరించగలవని శ్రీ ముర్రే చెప్పారు ఈ వాక్సిన్ తయారీకి 60 వారాలు పట్టవచ్చు.

దొంగను కొట్టి చంపిన గ్రామస్తులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 23:

శ్రీ కాకుళం జిల్లా పాత్రునివలస గ్రామస్తులు ఇద్దరు దొంగలను తరిమి అందులో ఒకరిని కర్రలతో కొట్టి చంపిన ఉదంతం తెలియవచ్చింది.

పాత్రునివలస గ్రామంలో గత శుక్రవారం రాత్రి ఇద్దరు దొంగలు రెండు ఇళ్ళలో తొరబడి రు. 900 లు అస్తిని ఎట్టుకుపోయినట్లు ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి సమాచారం అందింది.

శ్రీ పల్లి ఎర్రయ్య ఈ దొంగలను తడుముకుంటూ పోయి వేరుశనగ పొలంలో దొంగలను పట్టుకోబోగా వారు శ్రీ ఎర్రయ్య మర్మావయవాన్ని నొక్కి చంపడానికి ప్రయత్నించగా అతని కేకలు విని ఏడుగురు గ్రామస్తులు కర్రలతో వచ్చి దొంగలలో ఒకరిని కొట్టగా అతను చనిపోయినట్లు పోలీసు సమాచారం వల్ల తెలిసింది. మరో దొంగ పారిపోయాడు.

ఈ కేసును పోలీసులు పరిశోధిస్తున్నారు.

ఇతర భాషలకు తరలిస్తున్న సంస్కృత నిధులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, నవంబరు 22: రాష్ట్రంలో సంస్కృత భాషాభివృద్ధికై కోరియంటల్ కళాశాలకు దాతలు సమర్పించిన కోట్లాది రూపాయల నిధులను ఇతర భాషలకు తరలించడం పట్ల ప్రాచ్య భాషా పట్టభద్రులు తీవ్ర ఆందోళన వెలిబుచ్చారు. నిన్న ఇక్కడ జరిగిన రాష్ట్ర ప్రాచ్య భాషా పట్టభద్రుల తృతీయ వార్షికోత్సవ సభలో సంస్కృత భాషాభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో సంస్కృత భాష పట్ల ప్రోత్సాహం నానాటికి సన్నగిల్లుతున్నదని వాగర్థువ విశ్వవిద్యాలయ ప్రాచ్య భాషల కె. వి. కె. సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఏలూరిపాటి అనంతరామయ్య అధ్యక్షత వహిస్తూ విమర్శించారు. తమ కళాశాలలో అధ్యాపకులకు ఆరు నెలలుగా జీతాలు లేవని, విద్యార్థులకు గతంలో వలె ఉపకార వేతనాలు ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వెలిబుచ్చారు.

ఈ సందర్భంగా ప్రదర్శించిన ప్రత్యేక సంచికను ప్రముఖ పండితులు శ్రీ జమ్మల మడక మాధవరామశర్మ ఆవిష్కరించారు. సంస్కృత భాషాభివృద్ధికై ప్రారంభించిన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోనేడాయలేని కనబడటం లేదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో ఉన్న 60 సంస్కృత కళాశాలను అభివృద్ధి చేయ తలపెట్టిన తెలుగు విశ్వవిద్యాలయంలో సంస్కృతానికి ప్రాధాన్యత ఉండగలదని ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు ప్రభుత్వ కల్పనలని రాష్ట్ర వ్యవస్థాపక, కార్యదర్శి శ్రీ ఎస్. వి. ఎస్. చలపతిరావు విమర్శించారు.

గుంటూరులో తెలుగు పండిత శిక్షణా కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని, అందుకై భవనం సిద్ధంగా ఉందని నడుపు ఒక తీర్మానంలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ప్రతి అప్పర్ ప్రైమరి పాఠశాలలో ఒక తెలుగు పండితుని నియమించాలని, ప్రాచ్య భాష పట్టభద్రులకు సెకండరీ పోస్టులకు అర్హత కల్పించాలని గూడా కోరారు.

శ్రీ ఎ. వి. సుబ్రహ్మణ్యం అధ్యక్షులుగా, శ్రీ ఎస్. వి. ఎస్. చలపతిరావు ప్రధాన కార్యదర్శిగా, శ్రీ ఎస్. శివరాంప్రసాద్ ఉపాధ్యక్షులుగా శ్రీ కె. రాధాకృష్ణమూర్తి, శ్రీ డి. లక్ష్మీనారాయణ, శ్రీ డి. వి. నరసింహులు కార్యదర్శులుగా, శ్రీ ఎ. వి. ఆర్. ఆంజనేయులు కోశాధికారిగా నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

కోయిలకుంట్ల వద్ద అక్రమ ధాన్యం లారీలు పట్టివేత

కర్నూలు, నవంబర్ 23:

కర్నూలు రాయలసీమ ఫీడ్ ఫ్యాక్టరీ వారు 6 లారీలలో అక్రమంగా రవాణా అవుతున్న 830 బస్తాల ధాన్యాన్ని స్వాధీనం చేసుకొని, ప్రియవర్షిణి, ధాన్యం అసోసియేషన్ మొత్తం 15 మందిని అరెస్టు చేశారు. సివిల్ సరఫరాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. పి. యస్ ఆంధ్రపత్రిక విలేకరితో మాట్లాడుతూ ఎమ్మిగనూరు, నందికొట్కూరు తాలూకాల నుండి కడప జిల్లా ప్రొద్దుటూరుకు పర్మిట్లు లేకుండా ధాన్యం రవాణా చేస్తున్న 6 లారీలను కోయిలకుంట్ల వద్ద పట్టుకున్నట్లు చెప్పారు. సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పై. ఎస్. గౌడ, అయన సిబ్బంది సహకారంతో ఈ దాడి జరిగింది. కర్నూలు జిల్లాలో ఇంతపెద్ద మొత్తం ధాన్యం పట్టుకోవడం ఇదే ప్రథమం. ధాన్యం విలువ పదిలక్షల రూపాయలు వరకు వుంటుందని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చెప్పారు.

వరద బాధితులకు విరాళాలు

కర్నూలు జిల్లా అబ్కారీశాఖ సిబ్బంది వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి నిధికి రూ 409 సంపినట్లు ఎక్సయిజ్ సూపరింటెండెంట్ శ్రీ రత్నమాబాయ్ చెప్పారు.

కర్నూలులోని మాంటెస్సోరి పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి కళ్యాణి, వారి సిబ్బంది వరద బాధితుల సహాయార్థం శాసన సభ్యుడు శ్రీ రాంబాబ్ చౌదరి ద్వారా ముఖ్యమంత్రి నిధికి వెయ్యి రూపాయలు పంపారు.

ఖైదీల ఔదార్యం

కర్నూలు సబ్‌జైలు సిబ్బంది మూడు వందల రూపాయలు, ఖైదీలు 16 మంది ఒకపూట భోజనం మానివేసి రూ 466 వరద బాధితుల సహాయ నిధికి పంపారని సబ్‌జైల్ అధికారి శ్రీ బి. వి. రామన్ చెప్పారు. (పి)

రెండు ట్రక్కులుఢీ: 8 మంది మృతి

కలకత్తా, నవంబరు 23:

జల్పాయిగురి జిల్లాలోని బలాంగ్ హైరోడ్డుమీద రెండు ట్రక్కులు ఢీకొనగా అదివారంనాడు 8 మంది మరణించారు. 11 మంది గాయపడ్డారు. వారిలో కొందరికి తీవ్రమైన గాయాలు తగిలాయి. పోలీసు డైరెక్టరు జనరల్ శ్రీ రామన్ భటాచార్య ఈ సంగతి తెలియచేశారు.

ఆ రెండు ట్రక్కులు జనాన్ని తీసుకుని ఎదురెదురుగా వస్తూ ఢీకొనగా వాటిలో ఒకటి తలక్రిందులుగా, మరోటి రోడ్డు ప్రక్కగోతిలో పడిపోయింది. ఆ ట్రక్కుల డ్రయివర్లను అరెస్టు చేశారు. తొలి వార్తలు 35 నుంచి మరణించినట్లు తెలియ చేశాయి

అగ్నిప్రమాదం: రు. 3లక్షల ఆస్తినష్టం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 23:

ప్రకాశంజిల్లా కట్టావారి పాలెంలో గత గురువారం రెండు పక్కవుల కొట్టాలు అగ్నికి ఆహారంకాగా 2 లక్షల 96 వేల రూపాయల ఆస్తి నష్టం జరిగింది.

కట్టావారి పాలెంకు చెందిన శ్రీ మనికొండ వెంకటేశ్వర్లు పక్కవుల షెడ్ అగ్ని ప్రమాదానికి గురికావడంతో అయనతో బాటు ఇతర రైతులు ఆ షెడ్‌లో విల్చి ఉంచుకొన్న 379 క్వింటాళ్ళ గైదెడ్ పొగాకు తగలబడి పోయింది.

ఈ ప్రమాదంలో ఆ షెడ్‌కు ప్రక్కనే ఉన్న శ్రీ అరికట కోటయ్య పక్కవుల షెడ్ కూడా తగులబడి పోయిందని ఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన వర్తమానంవల్ల తెలిసింది.

సంగారెడ్డిలో గ్రంథాలయ వారోత్సవం

సంగారెడ్డి, నవంబర్ 23:

జిల్లా పుస్తక పఠన వ్యాసంగం పెంపొందాలని మెదక్ జిల్లా కలెక్టర్ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమైన సందర్భంగా ప్రసంగిస్తూ ప్రజలు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని అయన కోరారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ శ్రీ ఎం. వేణుగోపాల్ సభకు అధ్యక్షత వహించారు.

విరాళం

సంగారెడ్డి నవంబర్ 21:

మెదక్ జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం సిబ్బంది ముఖ్యమంత్రి సహాయనిధికి ఒకరోజు వేతనం విరాళంగా ఇచ్చారు

పాండిచేరి ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ, పాండిచేరి/కారైకల్

టెండరు ప్రకటన

ఈ దిగువ తెలియపర్చిన పనులకు అర్హతగల కాంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లను భారత రాష్ట్రపతి తరపున ఈ దిగువ సంతకపుదారునికే కోరబడుచున్నవి.

వ. నెం.	పని పేరు	పని సుమారు విలువ	ధరావతు మొత్తం
1.	యానాంప్రాంతంలో వివిధచోట్ల 16 నెంబర్లు పబ్లిక్ టాప్స్ నిర్మాణం చేయుట.	రూ. 28,849	రూ. 721

టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం. I, ప్రజాపనులశాఖ, పాండిచేరి/కారైకల్ వారికే 15—12—83 సా. 3.30 గం. వరకు స్వీకరించబడి అదేరోజు సా. 4.00 గంటలకు తెరువబడును. టెండరు ఫారములు, కాంట్రాక్టు నిబంధనలను 8—12—83 సా. 5.00 గం॥ కరకు అసిస్టెంటు ఇంజనీర్, పి. డబ్ల్యు. డి., యానాం వారి ఆఫీసునుండి మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్—I, ప్రజాపనులశాఖ, పాండిచేరి / కారైకల్‌నుండి రు. 25 (ఇరువది ఐదురూపాయలు మాత్రం) మరియు సేల్సుటాక్సును చెల్లించి పొందవలెను.

నిర్ణీత పద్ధతిలో ధరావతు చెల్లించని కాంట్రాక్టర్ల యొక్క టెండర్లు నిరాకరించబడును.

(సం) ఎం. పేక్ మొహిద్దీన్, బి.ఇ.,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ I,
డివిజన్ నెం. I, పి. డబ్ల్యు. డి., కారైకల్.

Info/9547/SE(T)Advt/83/18-11-83

జంట నగరాలలో సినిమాలు

తెలుగు:

రుద్రకాళి - సంగం, తిరుమల 70, మీరా డీలక్స్, శోభన, అరుంధతి, సత్యం 70 కోనార్క్ 70, రాజ్యలక్ష్మి, శ్రీదేవి, రాధిక
ధర్మాత్ముడు - అమర్
బహదూరపు బాటసారి - ప్రకాష్
లవకుశ - గోకుల్ 70
కృష్ణార్జునులు - జనతా
భక్తుడు - రామ్ థియేటర్
మగమహారాజు - శ్రీకృష్ణచిత్రమందిర్
లంకె బిందెలు - దీపక్, రాజేశ్వర్,
తండ్రిరాణి - సుదర్శన్ 35 మనోహర్
మహారాణి - శేషమహల్,
త్రివేణి సంగమం - సంధ్య 35, పారడైజ్.
వర్దాల్ పాపారాయుడు - సంధ్య70, నవరంగ్.
మంత్రిగారి వియ్యంకుడు - సుభాష్ అంజలి,
శుభముహూర్తం - దేవి
బయిదీ - శాంతి, ప్రశాంత్
నేటి భారతం - వెంకటేశ, చిత్రాలి
ప్రజారాజ్యం - సత్తికి
శ్రీరంగనీతులు - సుదర్శన్ 70
పోగ్గాడు - జగత్ టాకీస్
మల్లమ్మ కథ - శ్రీలక్ష్మి టాకీస్
శక్తి - మైనక
లాయర్ విశ్వనాథ్ - మీనా

హిందీ:

జ్యోతిబనే జ్వాలా - కల్పన, పుకార్ - పర్‌హీన్ 70, రాయల్ విమల్, మంజు, శ్రీరమణ70, అల్కా, రామ్, స్కైలైన్, రమల్, అంబ 70, సమ, యశోధర, రాజా డీలక్స్
హిమ్మత్‌వాలా - దిలీషాద్
డాన్ - జమ్మద్
జే-వరమ్ - ప్లాజా
రోమాన్స్ - పరమేశ్వరి
కల్కి - ప్రభాత్ 35,
గున్‌హోంకా దేవతా - అశోక్
మా బాళి - విక్రాంతి, ఆనంద్, సుధా డీలక్స్
మజ్‌దూర్ - సంతోష్, లండా,
మండి - పద్మ, నటరాజ్
జె-అబ్రూ - రామకృష్ణ 35
రజియా-సుల్తాన్ - వెంకటరమణ70
బెతాబ్ - మహేశ్వరి
కయామత్ - రామకృష్ణ 70
ఎక్‌దిన్ హై హమ్ - వహీద్, పర్వరిష్ - తారకరామా
జస్టిస్ చౌదరి - సత్య

ఇంగ్లీషు:

కిడ్నాప్పింగ్ అవ్ ది ప్రెసిడెంట్ - అమరావతి
పాస్‌వర్ ఫ్రెండ్ - స్టెర్లింగ్
డైయల్ "యం" ఫర్ మర్డర్ - టివోలి
దిసి లాస్ ఇట్విన్ - శ్రీనివాస
యు వాన్లీ లివీ ట్వయిస్ - పద్మావతి
ది మాన్ విత్ ది డెడ్లీలైన్స్ - ప్రభాత్ 70
డీమన్ సీడ్ - లిబర్టీ
ది బిగ్ బాస్ - కిశోర్
బ్రూలైన్ ఎడ్వెంచర్స్ - సంగీత్
ది అదర్ సైడ్
అఫ్ ది మిడ్‌నైట్ - సంగీత్

[రాత్రి 9-30]

ఉదయం సినిమాలు

తెలుగు:

జయసింహ - దీపక్
గాయత్రి - బాలాజీ
పల్లెటూరి సిడుగు - తిరుమల
అంతులేని కథ - శ్రీదేవి
భార్యా భర్తల సవాల్ - మదన్,
కులగోత్రాలు - శాంతి
పల్నాటి యుద్ధం - సత్యం 70
రంగూన్ రాజా - అంజలి
మంచి మిత్రులు - మీనా
చదువుకున్న అమ్మాయిలు - శ్రీనివాస
మహాశక్తి మహిమలు - సుధ,
అడుగుజాడలు - సుదర్శన్-35
చింతామణి - సంధ్య 35
ఇల్లంతా సందడి - శ్రీరమణ.
రుద్రకాళి - వెంకటరమణ 70
సొమ్మొకడిది పోకొకడిది - పద్మావతి
గురుశిష్యులు - గోకుల్
సంపూర్ణ రామాయణం - మనోహర్
ఉసంతా సంక్రాంతి - శ్రీలక్ష్మీటాకీస్
ప్రేమ్‌నగర్ - నవరంగ్
రాముడు-భీముడు - వెంకటేశ
చట్టం - రాజేశ్వర్, సంధ్య-70
చుండీరాణి - చిత్రాలి, జనత్,
మహారాణి - సుదర్శన్ 70
శుభముహూర్తం - ప్రశాంత్
బయిదీ - విక్రాంతి, పారడైజ్
మూడుముళ్ల - సంగం,
నేటి భారతం - అమరావతి 70
సాగర సంగమం - దేవి, మంజు.
మంత్రిగారి వియ్యంకుడు - లత

హిందీ:

ఎక్‌అవుర్‌ఎక్ గ్యారా - ప్రభాత్ 70
అప్నా దోదిల్ కా - లిబర్టీ
దో అంజానే - అనంద్
అతిథి - మిరాడీలక్స్
అర్జ్ - రాజాడీలక్స్
మండి - సూరజ్
డి-ఎ-నాదాన్ - ప్రభాత్-35
కల్కి - సంగీత్ 70
హంతోరి - జమ్మద్
రోమాన్స్ - నటరాజ్
డిస్కో డాన్సర్ - పరమేశ్వరి
సన్‌మేరి లైలా - దిల్‌షాద్
బె-తాబ్ - లండా 70
హంసే హై జమానా - సంతోష్ 70

ఇంగ్లీషు:

ది గాడ్ ఫాదర్ - సంగీత్ (1-45)
ది ఒమెన్ - ప్రభాత్ 70 (1-45)
గాంధి - మహేశ్వరి

మలయాళం:

యక్షిగానం - కిశోర్

ఆట - పాట - మాట
లలితకళాధర్మిని

కూచిపూడి వార్షికోత్సవం

కీ॥ శే॥ భాగవతుల రామకోటయ్య జతుర్థ వర్ధంతి, వారు స్థాపించిన "కూచిపూడి నృత్య నిలయం" 22-వ వార్షికోత్సవం జరుపుకున్న సందర్భమున 20 మంది విద్యార్థినులు కూచిపూడి నృత్య అంశాలను ప్రదర్శించారు.

అధ్యాత్మ రామాయణ కీర్తన "ఓం నమశివాయా"ను కుమారి కె. సునీత, మరో ముగ్గురు నాట్యమాడారు.

అన్నమయ్య కీర్తన "ఏమోకో", ఒక నృత్య నాటికగా, మాస్టరు శివచంద్ర పద్మావతిగా, కుమార్ వేంకటేశ్వరుడుగా, సుధర్శిత చెలికత్తెగా నటించారు.

"అదిగో అల్లదిగో" కీర్తనను కుమారి ఉమాసద్మజ, భామా కలాపంలో మొదటి భాగాన్ని మాస్టరు శివచంద్ర నృత్య అభినయంతో ప్రదర్శించారు.

నృత్య నిలయం డైరెక్టరు భాగవతుల సేతురాం నట్టువాంగం, కుమారి పి. కాదర్ శ్రీమతి లక్ష్మీసుబ్రహ్మణ్యం గాత్ర సహకారము, మూర్తి(మృదంగం) శేషగిరావు (వయలిన్) శాస్త్రి (క్లారియనట్) సహకరించారు.

డా॥ పి.ఎస్ ఆర్. అప్పారావు అధ్యక్షత వహించారు. శ్రీ వి. నారాయణ రావు మెమొంటోలను వంచి పెట్టారు.

మారిషస్ ఆంధ్ర మహాసభ కార్యదర్శి శ్రీ బాల అచ్చన్న ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.

రెండు నాటికలు

శ్రీ రాఘవేంద్రస్వామి కల్చరల్ అసోసియేషన్ రెండు నాటికలను శ్రీ త్యాగరాయ సదనంలో కన్నడ భాషలో ప్రదర్శించారు.

గిరీశ కర్నాడ్ అలెగ్జాండర్, పురు చక్రవర్తి రాజుల యుద్ధమును ఓడిండిన చరిత్రాత్మక నేపథ్యమున "భారత వీర కేసరి" నాటిక జి. కిషన్ రావు రచించారు. డబ్ దాష్ శోని నాటికను కన్నడంలోకి శ్రీ ప్రేమ కరంతు అనువదించిన "కుసియా కత్తె" (అత్త మాడే గాడిదపిల్ల) హాస్యపూరితము.

నాదస్వర కచేరి

శ్రీ త్యాగరాజ గానసభ ఆధ్వర్యాన సద్గురు పేక్ ఓన్న మోలాన నాద స్వర కచేరి జరిగింది. ఆతని మనుమడు శ్రీ సైదుడు కాసీం సోహెలు సహకార నాదస్వరం

సినీమా కబుర్లు

"మక్సద్" ముహూర్తం రోజున తీసిన ఛాయాచిత్రం. అర్టు డైరెక్టరు సుధేంద్రరాయ్, దర్శకుడు బాపయ్య, డి. మధుసూదనరావు, వహీదారహిమాన్ తదితరులున్నారు.

హైదరాబాదులోనే చిత్ర నిర్మాణం: 'మక్సద్' ముహూర్తంలో రామానాయుడు ప్రకటన

హైదరాబాదు లోనే తమ చిత్రాలన్ని నిర్మించాలని నిశ్చయించినట్లు సురేష్ ప్రొడక్షన్స్ అధినేత శ్రీ డి. రామానాయుడు ప్రకటించారు. అన్నపూర్ణ స్టూడియోస్‌లో నవంబరు 16న జరిగిన "మక్సద్" హిందీచిత్ర ముహూర్తం సందర్భంగా ఈ విషయం తెలుపుతూ తాము ఇందుకోసం గ్రీన్‌లాండ్స్ సమీపాన ఒక ఫ్లాట్ కొనుగోలు చేశామని చెప్పారు.

శ్రీ సురేష్ బాబు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. శ్రీ అక్కినేని నాగార్జున క్లాప్ కొట్టారు. ముహూర్త సన్నివేశం జితేంద్రతో చిత్రీకరించారు. ఆ విధమ అరుల్యాలు షాట్ చేశారు. జితేంద్ర వహీదా రహిమాన్, మాస్టర్ షకీల్ పాల్గొన్నారు.

చిత్రంలో ఇతర నటులు: రాజేష్ ఖన్నా, శత్రుఘ్నసిన్‌హా ఖాదర్ ఖాన్, అంజద్‌ఖాన్, శక్తికపూర్, రంజీత్, ప్రేంచోప్రా, అస్రాని, ఓం శివపురి, శ్రీరాంలాగూ, బీర్బల్ వికాస్ ఆనంద్, శ్రీదేవి, జయప్రద, పద్మా చాయల్.

తెలుగులో 260 రోజులు పైగా నడచిన "ముందడుగు" చిత్రమే హిందీలో "మక్సద్".

మొత్తం ఆరు పాటల లోను మూడు రికార్డు అయినవని, తొలి షెడ్యూలు ఈ నెలాఖరు వరకు జరుగుతుందని శ్రీ రామానాయుడు తెలిపారు. ఐదు షెడ్యూళ్ళలో చిత్ర నిర్మాణం ముగియ గలదన్నారు. ఊటీలో ఔట్‌డోర్ చిత్రీకరణ జరుగుతుందని చెప్పారు

రాజధానిలో స్టూడియో నిర్మాణానికి 8 ఎకరాల స్థలానికై చాలా కాలం క్రితమే దరఖాస్తు చేశామని, ప్రభుత్వం అనుమతించగానే పనులు ప్రారంభిస్తామని అన్నారు.

'వీరభద్రుడు'గా మాదాల

జయకృష్ణ నిర్మిస్తున్న తాజా చిత్రం "వీరభద్రుడు"లో హైటెక్ రోల్‌ని మాదాల రంగారావు పోషిస్తున్నారు. 'యువతరం కదిలింది' నుంచి "స్వరాజ్యం" చిత్రం వరకు మాదాల పోషించిన పాత్రలకు "వీరభద్రుడు" పాత్రకు ఎక్కడా పొంతన వుండదు. ఈ చిత్రంలో మాదాల రంగారావు కనిపించడు. మీసాల రంగారావు

"వీరభద్రుడు"లో మాదాల రంగారావు

కనిపిస్తాడు. ఈ చిత్రం ప్రస్తుత వ్యవస్థపై జరిగే తిరుగుబాటు కాదు; చక్కని ప్రేమ కథా చిత్రం. ఇద్దరు అబ్బాయిలు ఒక అమ్మాయి మధ్య నడిచే అందమైన ప్రేమకథ. ఈ ఇద్దరు అబ్బాయిలు ఉత్తర దక్షిణ ధ్రువాలనదగినవారు. ఒకరి పేరు భద్రుడు, రెండవ వారి పేరు రవి. ఈ ఇద్దరి మధ్య నలిగిన ఆ మగువ పేరు లక్ష్మి భద్రుడు అక్క కూతురే ఈ లక్ష్మి.

రంగ బలం, గుండె బలం గల భద్రుడి మనస్తత్వం విలక్షణ మయింది, విశిష్ట మయింది, చేసే ప్రతి పనికి తగిన పారితోషికం ముట్టనిదే రెక్కలుముక్కలు చేసుకుని ఎవరికో తన కష్టార్జితం ధార పోయడ మెందుకని పనిచేయడు. చేయదానికి పని లేదు గనుక ఆ ఊళ్ళో వున్న పనులన్నీ తన నెత్తిన వేసుకుంటాడు. ఏ పనీ లేనప్పుడు మిత్రబృందంతో పేకాడుతూ, సిగరెట్లు కాలుస్తూ కాలక్షేపం చేస్తుంటాడు. కండ బలం, గుండె బలం గల భద్రుడికి అక్క కూతురు లక్ష్మి అంటే పంచప్రాణాలు. పులిలాంటి భద్రుడు లక్ష్మి దగ్గర కొచ్చే సరికి గంగిగోవులా మారిపోతాడు. లక్ష్మి అంట్లు తోముతున్నా మరేం చేస్తున్నా భరించలేడు, కూలినాలి చేయడానికి ఇష్టపడని భద్రుడు మేనకోడలి కోసం ఆమె చేసే ప్రతి పని అంట్లు తోమడం వగైరా కూడా చేస్తుంటాడు.

అటువంటి "వీరభద్రుడి" పాత్రను ఈ చిత్రంలో మాదాల పోషిస్తున్నారు. బుర్ర మీసంతో ఊరి చెరువు గట్టున చెట్ల క్రింద పేకాడుతూ కనిపించే ఈ పాత్ర ఏ పల్లెటూరు వెళ్లినా మనకు నాజూకుత్కరిస్తుంది. మంచికి ప్రాణమిచ్చే, చెడుని ఖండించే భద్రుడు తన మేనకోడల్ని ప్రేమించాడు కూడా!

చిత్రానికి దర్శకుడు రవిరాజ్.

విముక్తి కోసం

విజయ నగరం మారుమూల గ్రామాలలో అత్యంత సహజమైన వాతావరణంలో ప్రజలే పాత్ర ధారులుగా అతి తక్కువ కాలంలో "విముక్తి కోసం" చిత్రాన్ని రూపొందించారు.

ఇప్పటికి కొన్నిప్రాంతాలలో గ్రామీణ రైతు కూలీలు భూస్వాముల దురంతాలకు గురవుతున్న ఉదంతాన్ని ఇతివృత్తంగా తీసికొని మలచిన సజీవ నెల్లూరాయుడ్ కావ్యం "విముక్తి కోసం". ఈ చిత్రానికి "ఎ" సర్టిఫికెట్ ఇచ్చారు.

వంగపండు ప్రసాదరావు రాసిన ఐదు పాటలు చిత్రానికే ఒక హైలైట్. నటీనటులు కాక పాత్రలు మాత్రమే ఈ చిత్రంలో మనకు కనిపిస్తాయి.

ఆంధ్ర నైజాం ప్రాంతాలలో మయూరి ఫిలిం సంస్థ ద్వారా డిసెంబరులో విడుదలవుతున్న ఈ చిత్రములో సైనిక నాయకుడుగా నారాయణరావు, తిక్కిన ముఖ్య పాత్రలలో సాయిచంద్, కాకరాల, గరగ, చలపతి రావు, ప్రతాప్, మిఠాయి చిట్టి, జయమాల, పద్మ, వజీ పోషించారు.

కథ మాటలు భూషణం, స్క్రీన్‌ప్లే హరి. కెమేరా యం. వి. రము సంగీతం బి. గోపాలం, కూర్పు రవి, నిర్మాణత మన్మథ రెడ్డి, నిర్మాతలు పి. సురేందర్ యస్. లక్ష్మణరావు, దర్శకత్వం ఉదయకుమార్.

సంగీత దర్శకుల సంఘం సమోదు

రాజధానిలో ఫిలిం పరిశ్రమ అభివృద్ధి చెందుకున్న దృష్ట్యా సంగీత దర్శకులు రికార్డింగు. రీరికార్డింగు అవసరాలకు చాలినంత మంది తేరని, కనుక సంగీత దర్శకులు రాష్ట్రవ్యాప్తి సంఘాన్ని బలపరచుకుని రిజిష్టరు చేయించుకోవాలని ప్రయత్నాలు ఎస్ వసాల, అగిడ్ షా, షమీం అరా నెల్లూరి సుధాన్, పి. రాజగోపాల్ ఒక ప్రకటనలో కోరారు. ముందుగా కంఠ ధ్వని పరీక్ష, ఎ.బి.సి. వర్గీకరణ జరుగుతుందని తెలిపారు. వివరాలకు కార్యదర్శి పేర కింగ్ కోఠి రోడ్డులో వున్న కార్యాలయానికి వ్రాయాలి.

257 సినిమాలకు "ఎ" సర్టిఫికెట్

న్యూఢిల్లీ, నవంబర్ 23:

నెట్స్ టైటిల్స్‌తో ఇటీవల ఢిల్లీ పత్రికలలో ప్రకటించబడిన కొన్ని దక్షిణాది చలన చిత్రాలు విడుదలపై తగు చర్య కైకొన బడిందని రేడియో సమాచార మంత్రి శ్రీ భగత్ లోక్‌సభలో శ్రీ దౌలతరాం జవాబు కిచ్చిన సమాధానంలో తెలిపారు. చిత్రాలలో మితిమీరిన నెత్తురు అడువు చేసేందుకు అనుసరించే విధానం పేరు అంగ చిత్రం "ఏ ఎంటిటీ" ప్రదర్శనపై నిషేధము విధించ బడిందని చెప్పారు.

"చిత్రాలు ప్రయివేటు రంగంలో నిర్మిస్తున్నారు. ప్రభుత్వానికి సెన్సారు సర్టిఫికేట్ సాధనం ద్వారా తప్ప వేరే అదుపు లేదు. ఇందుకు కూడా మార్గదర్శక సూత్రాలున్నాయి. 1982 లో 163 చిత్రాలకు 27 చిత్రాలకు "ఎ" సర్టిఫికేట్ ఇవ్వబడింది. 2976 మీ కడివి కిరి కత్తరించి వేయబడింది. దీనిని బట్టి చూస్తే సెన్సారు బోర్డు ఎంత అప్రమత్తంగా వున్నదీ విశద మవుతున్నది." అని శ్రీ భగత్ వివరించారు.

ప్రభుత్వ వివరణ చెప్పని సత్యాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 23:

ఎలిజబెత్‌రాణి పర్యటనలో బ్రిటిష్ పత్రికల వారికి పెద్ద పీటవేసి, భారతీయ విలేఖరులను చిన్నచూపు చూసినట్లు వచ్చిన వార్తలు నిజంకాదంటూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన వివరణలో అనేక ప్రశ్నలకు సమాధానంలేదు. పైగా ఆత్మీయతాభావాన్ని సమాదారశాఖ ప్రదర్శించినట్లు ఆపాదించుకొని అవసరంలేని వివరణలు ఇచ్చారు.

గోల్కొండ సమాధులవద్ద రాణికి చాలా దూరంనుంచి ఫోటో తీయటం కలకత్తా నుంచి వెల్వడే "సన్‌డే" పత్రిక ఫోటోగ్రాఫర్ నుంచి జరగ్గానే అతి ఉత్సాహంతో కెమెరాను పోలీసులు లాక్కొని, నేలకేసి కొట్టిన విషయం ఆ వివరణ ఇచ్చిన ప్రభుత్వ ప్రతినిధికి పట్టనట్లులేదు. ఆ ఫోటోగ్రాఫర్‌ను కెమెరా పోయిందంకన్నా తాను ఇంతదూరం అంత భద్రతతో వచ్చి, ఫోటోలు తీయలేకపోయాననే బాధ క్రుంగదిస్తుంటే, దాన్ని పట్టించుకోకుండా విలేఖరులకు అందరికి ఒకే విధంగా ఐస్సులు ఏర్పాటు చేశామని ప్రభుత్వం వాదిస్తున్నది. ఐస్సులు ఏర్పాటు చేయలేదని ఏ పత్రిక రాసినట్లు ప్రభుత్వ ప్రతినిధి ఊహించుకున్నారో అయినకే తెలుసు కాని, అవే సమాదులవద్ద "తెల్లతోలు" ఫోటోగ్రాఫర్లు రాణి సమీపంలోకి కూడా చొచ్చుకువచ్చినా అదేపోలీసులు ఏమీ అనకపోవడం విచిత్రం అవునో కాదో ఆ వివరణ సమాధానం చెప్పలేదు.

టిజ్జ్ హోటల్‌లో బ్రిటిష్ విలేఖరులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందంటూ ఏ పత్రికా రాయలేదు. అయినా దానికి పెద్ద వివరణ ఇచ్చారు. అక్కడి "మీడియా సెంటర్"లో స్టేట్స్‌మన్ విలేఖరి (శ్రీరాజన్న) ముందిచ్చిన వార్తను కాదని శ్వేతజాతి విలేఖరి ఇచ్చిన వార్తను పెరికమ్యూనికేషన్ అధికారులు మొదట కొట్టారనే వార్తం నిజం కాదని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

కాని బ్రిటిష్ విలేఖరి ఇచ్చిన వార్తను పెరెక్స్‌లో ముందు పంపడోగా, స్టేట్స్‌మన్ విలేఖరి తీవ్ర అభ్యంతరం చెప్పి అధికారులకు "గడ్డి" పెట్టిన తర్వాతే స్టేట్స్‌మన్‌కు వెంటనే అతని వార్త పంపాయి. ఈ విషయం ఆ వివరణలో లేదు. అయినా ఒక విలేఖరికి అలా జరిగిందని పత్రికలు రాయగా. అలా నిజంగా జరిగి వుండకపోతే అది స్టేట్స్‌మన్ విలేఖరి అనేవిషయం మరి ప్రభుత్వానికి ఎలా తెలిసిందో? స్టేట్స్‌మన్, సండేలాంటి పత్రికల వారినే ఇలా అవమానిస్తే స్థానిక తెలుగు పత్రికల వారు అధికారుల కంటికి ఆనుతారా అనే ప్రశ్నకు సమాధానం లేదు.

అనేక చోట్లకు విలేఖరులను రానీయలేదనే విషయం ప్రభుత్వం ఈ వివరణలో అస్సలు వదేశగా ఒప్పుకున్నది. విలేఖరులు వెళ్ళని చోట రాణి ఏం చేసిందనే విషయం విలేఖరులకు ఎప్పటి కప్పుడు వివరించే ఏర్పాటు చేశారనడం లోనే విలేఖరులను కొప్పిచోట్లకు రానీయలేదని ప్రభుత్వం అంగీకరించింది. కాని అట్టి చోట్లకు బ్రిటిష్ విలేఖరులను మటుకు స్వేచ్ఛగా అనుమతించారు. బి. హెచ్. ఇ. ఎల్. లో రిసెప్షన్ వద్దకు బ్రిటిష్ వారిని అనుమతించారు. కాని భారత విలేఖరులను దూరంగా ఎక్కడో కూర్చోబెట్టారు.

రాణి వచ్చిన రోజు విమానాశ్రయంలో స్థానిక విలేఖరులను సమాచార శాఖ అధికారులు కదలనీయలేదు. అయినా ఎలాగో వద్దకు పోదామని విలేఖరులు సహించారు. కాని దేవరయాంజాలలో చూపిన "విచక్షణ"తో అంతవరకు 99 డిగ్రీలున్న విలేఖరులకోపం నీరు మరిగే వండడిగ్రీలకు చేరింది. దానితో ఆ గ్రామానికి వెళ్లిన విలేఖరులు సమాచార మంత్రి ఇచ్చిన విందును బహిష్కరించారు. యుంతాలలో విలేఖరులకు జరిగిన అవమానం తెలియని విలేఖరులు మటుకు కొందరు విందుకు హాజరయారు.

భారతీయ విలేఖరులు స్వదేశంలోనే వివక్షకు గురికావడంలో సమాచార శాఖ కేవలం నిమిత్తమాత్రమని, ఇతర శాఖల బాధ్యతనమన్న విత్వంకూడా కారణమని గ్రహించక, అంతా తనకే ఆపాదించుకొని సమాచారశాఖ జరిపిన ఏర్పాటు గురించి మాత్రమే వివరణ ఇవ్వడంలో వివక్షను కప్పిపుచ్చడంలో ప్రభుత్వం విఫలమయింది.

మిడ్‌లెన్డ్ లీజింగ్ ఈక్విటీ వాటాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబర్ 23:

మిడ్-ఈస్ట్ లీజింగ్ లిమిటెడ్ దేశ విదేశాలలోని భారతీయులకు రూ 10 వంతున 24 లక్షల సమాన వాటాలను జారీ చేయాలని నిర్ణయించింది.

భారతదేశ ప్రజలకు డిసెంబర్ 1వ తేదీన 8 లక్షల సమాన వాటాలు, విదేశాలలోని భారతీయులకు నవంబర్ 1వ తేదీన 16 లక్షల సమాన వాటాలు ఇవ్వబడతాయని ఆ కంపెనీ తెలిపింది.

టీవీలో ఈరోజు

ఉదయం 9 పాఠశాల, 9-55 భారత్-వెస్టిండీస్‌ల మధ్య బొంబాయిలో జరిగే 4 వ క్రికెట్ టెస్టుమాచ్ మొదటిరోజు ఆట. సా. 7 సోహరాణంలో పిడకలవేట నాటకం. 7-16 కోయ నృత్యం, 7 26 మంత్రికుడి వీరం తొలిబొమ్మలాట. 7-55 కవితా పఠనం డా. బోయి భీమన్న, డా. సి నారాయణరెడ్డి, ముదిగొండ శివప్రసాద్, అరిశిరాల ఏకాంగ, 8.30 చిత్రలహరి, 10-30 క్రికెట్ టెస్టు మాచ్‌పై ప్రత్యేక కార్యక్రమం.





పై చిత్రం ప్రదర్శనకు సంబంధించిన వీడియో ప్రదర్శన హక్కులు నిర్మాతలకు, మాకు చెందియున్నవి. మా అనుమతి లేకుండా ఈ చిత్రమును వీడియోలో ప్రదర్శించిన యెడల ప్రదర్శకులు మేము తీసుకొను సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు. ఇట్లు, లక్ష్మీ చిత్ర, గాంధీనగరం, విజయవాడ-3.



ఆంధ్ర చిత్ర వారపత్రిక

2-12-1983 సంచిక

అమితాబ్ బచ్చన్

★ కథలు: నవ్వే కళ్లలో....?
న్యాయం అందరికీ ఒకటే
ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి
మార్పు కావాలా?

★ సీరియల్స్: యక్షగానం
అనురాగతరంగాలు
జీవన మురళి

వ్యాసాలు, శీర్షికలు: రాజకీయాల్లో లౌకికవాదం, నాగమాల ప్రశ్నావళి, ఇదేమన పద్యాలు, ధర్మపథం, న్యూఢిల్లీ లేఖ, మొ॥

త్వరలో ప్రారంభం:
వైవిద్యం కల కొత్త సీరియల్
గోరంతదీపం
రచన: శ్రీమతి వింధ్యవాసిని

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radha Krishna. Phones: 36992, 35867